వారం
గత వారం రోజుల్లోని విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

నిజామాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-12-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 328, పేజీలు : 10+4 వెల : 6.50



సెస్ ఛైర్మన్‌గా చిక్కాల రామారావు 2లో

18 మంది ఆదివాసి సర్పంచ్‌లు రాజీనామా 3లో



హైదరాబాద్‌లో మంగళవారం కేశవ్ మెమోరియల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

## మూలాలు మరవొద్దు

### ఏ రంగంలోనైనా ఆత్మసంతృప్తి చాలా ముఖ్యం

### పిల్లలకు విలువలతో కూడిన విద్య అందించాలి

### కేశవ్ మెమోరియల్ విద్యార్థుల ముఖాముఖిలో రాష్ట్రపతి ముర్ము

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్27:** మనిషి ఎంతగొప్పస్థాయికి ఎదిగినా.. తన మూలాలు, సంస్కృతిని మరవొద్దని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. గ్రామమైనా,ఏజెన్సీ ప్రాంతమైనా సొంత సంస్కృతిని చూసి గర్వపడాలని అభిప్రాయపడ్డారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె మంగళవారం నగరంలోని నారాయణగూడ కేశవ్ మెమోరియల్ విద్యా సంస్థల బోధనా సిబ్బంది, విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపు రెండు గంటల పాటు సమావేశమైన రాష్ట్రపతి విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈసందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. మన విద్యావిధానంలో క్రమశిక్షణ ఉంటుందని, సెలెబస్‌లో చిన్నారులు చిన్ననాటి నుంచి తల్లిదండ్రుల గురించి మాత్రమే కాదు వ్యవహారికత కూడా నేర్చుకోవాలని సూచించారు. ఏ రంగంలోనైనా ఆత్మ సంతృప్తిచాలా ముఖ్యమని ఆమె తెలిపారు. ≫2

## నేటి నుండి రైతు బంధు నిధులు

### మొదటగా ఎకరం భూమి ఉన్న రైతుల ఖాతాల్లో జమ

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** యాసంగి సీజనుకు సంబంధించి రైతు బంధు నిధులను బుధవారం నుండి విడుదల చేస్తున్నట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు వీటి వివరాలను మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 10వ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 70.54 లక్షల మంది రైతులకు సంబంధించి 1,53,53,000 ఎకరాలకు గాను మొత్తం 7,676.61 కోట్ల రూపాయలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ 10వ విడతతో ఇప్పటి వరకూ రైతు బంధు కింద 65,559. 28 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లవుతుందని పేర్కొన్నారు. రైతు కేంద్రంగా పాలన ≫2

# చెప్పరా! తెలియదా?

## ఉన్నతవిద్యామండలిలో అంతాగోప్యం..




### ఎందరు ఉద్యోగులున్నారో చెప్పడంలేదు..

### ఆర్‌టిఐ ద్వారా అడిగినా సమాధానం రాదు

### తెలంగాణ, ఏపి వారు ఎందరో చెప్పని ప్రజా సమాచార అధికారి

### కామన్ పరీక్షల వివరాలను సైతం ఇవ్వని మండలి

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉన్నత విద్యసంస్థలను పర్యవేక్షించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలిని ఏర్పాటు చేసింది. జూన్ 2, 2014న రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆగస్టు నెల మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి నుంచి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలిని ఏర్పాటు చేస్తూ.. మండలి ఛైర్మన్‌గా ప్రొఫెసర్ టి పాపిరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలిఫోర్స్‌లోకి వచ్చింది. అయితే తెలంగాణ ఉన్నత విద్యామండలిలో ఎంతమంది ఉద్యోగులు పనిచేస్తున్నారే ≫2

## ఇడిపై హైకోర్టులో రోహిత్ సవాల్

### ప్రతివాదులుగా కేంద్రం, ఇడి డైరెక్టర్లు.. ఇసిఐఆర్‌ను కొట్టివేయాలని వినతి

### ఇడి విచారణకు గైర్హాజర్.. మెయిల్ ద్వారా సమాచారం అందజేత



**హైదరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారణపై తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డి హైకోర్టులో సవాల్ చేశారు. మనీలాండరింగ్ చట్టం కింద తనకు నోటీసులు ఇచ్చి, విచారణ సమయంలో ఫాం హౌస్ కేసుకు సంబంధించి తలాతోకలేని ప్రశ్నలతో ఇబ్బందులు పె డుతున్న విషయంలో ఈడీ తీరును ఎండగడుతూ ఆయన హైకోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేయడంతో పాటు ఈడీ విచారణపై వెంటనే స్టే ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌లో కేంద్రంతో పాటు ఈడీ డైరక్టర్లను ప్రతివాదులుగా చేర్చారు. తనపై ఈడీ అధికారులు నమోదు చేసిన ఈసిఐఆర్‌ను కొట్టివేయాలని ఆయన హైకోర్టును వేడుకున్నారు. మరోవైపు మంగళవారం జరగాల్సి న విచారణకు రోహిత్ రెడ్డి గైర్హాజర్ అయ్యారు. హైకోర్టులో విచారణ తరువాత, న్యాయవాదులతో సంప్రదించి తదుపరి నిర్ణయం ప్రకటిస్తానని ఆయన ఈడీకి పంపిన మెయిల్‌లో వెల్లడించారు.

ఈడీ విచారణపై మొదటి నుంచి ఆగ్రహంగా వున్న రోహిత్ రెడ్డి తాను ప్రకటించినట్లుగానే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో పాటు ఇందులో అనేక విషయాలను పొందుపరిచారు. ఫాం హౌస్ కేసులో తాను కేవలం ఫిర్యాదిదారుడుగానే వున్నానని, ఈ విషయం అందరికి తెలిసిందేనని, అయితే ఈ కేసులో తనను నిందితుడుగా చూపేందుకు ఈడీ అధికారులు ఒక పథకం ప్రకారం విచారణ పేరిట ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన తన పిటిషన్‌లో వెల్లడించారు. తనకు మనీలాండరింగ్ చట్టం కింద నోటీసులు ఇచ్చి రెండు రోజుల పాటు విచారించినా ఇందులో మనీలాండరింగ్‌కు సంబంధించిన ఒక్క విషయం కూడా లేదని, కేవలం ఫాం హౌస్ కుట్ర గురించే పదే పదే ప్రశ్నలు అడిగి విసిగించారని ఆయన తన పిటిషన్‌లో తెలిపారు. తనపై ఈసిఐఆర్‌ను నమోదు చేయడం కూడా సరైంది కాదని, దీనిని వెంటనే కొట్టివేయాలని ఆయన కోరారు. అనంతరం రోహిత్ రెడ్డి తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ ఈడీ తనను వేధిస్తుండడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశానని, ఇ ందులో కేంద్రంతో పాటు ఈడీ డైరక్టర్లను ప్రతివాదులుగా చేర్చానని తెలిపారు. తనపై నమోదైన ఈసిఐఆర్‌ను కొట్టివేయడంతో పాటు ఈడీ విచారణపై స్టే ఇవ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు బుధవారం నాడు విచారణ చేయనుందని ఆయన తెలిపారు. మరోవైపు రోహిత్ ≫2



## నాసికా టీకా డోసు రూ.800

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** దేశీయ దిగ్గజ ఔషధ తయారీ సంస్థ భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన నాసికా టీకాను 18 యేళ్లు పైబడినివారికి బూస్టర్ డోసుగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవలే అనుమతి ఇచ్చిన సంగతి విదితమే. త్వరలోనే ప్రైవేటులో అందుబాటులోకి రానున్న ఈ టీకా ధరను భారత్ బయోటెక్ వెల్లడించింది. సింగిల్ డోసు టీకా ధర జిఎస్‌టి కాకుండా రూ.800గా నిర్ణయించినట్లు తెలిసింది. భారీ స్థాయిలో సేకరించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మాత్రం రూ.320కే ఇవ్వనున్నట్లు పేర్కొంది. ≫2




# మూలాలు మరవొద్దు

>> జీవించేందుకు తిండి బట్ట ఇల్లు కొంత చదువుంటే చాలని, ఒక్క ఇల్లు ఉంటే సరిపోతుందని, కానీ అంతటా సొంత ఇల్లు కావాలనుకుంటున్నారని, జీవితంలో సంతృప్తిగా ఉండాలని పేర్కొన్నారు. నా జీవతంపై నేను సంతృప్తిగా ఉన్నానని తెలిపారు. ఏ రంగంలోనైనా ఆత్మసంతృప్తి చాలా ముఖ్యమని పక్కవాళ్లతో పోల్చుకుని జీవిస్తే వత్తిడి పెరుగుతుందన్నారు. మహిళలు,పురుషులు అన్న తేడా ఉండకూడదని,మహిళలకు పనుల్లో ఆంక్షలు ఉండకూడదని రాష్ట్రపతి అన్నారు. శక్తి లేకుండా శివుడు పూర్తిగా లేడని, ఇప్పటికీ ప్రతి గ్రామంలో గ్రామదేవతలు ఉంటాన్నారు. మన దేశంలో ప్రతి ఊరికి గ్రామ దేవత రక్షణగా ఉంటుంది. మన విశిష్ట సంస్కృతే మన ప్రత్యేక గుర్తింపు అని చెప్పారు. మన రాజ్యాంగం మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పించిందని, మహిళలపై ఉన్న దృక్కోణంను ఇప్పటి నుంచే మార్చుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి చదివితే ఆ కుటుంబానికి ఉపయోగమన్న రాష్ట్రపతి ఆకనీ మహిళలు చదివితే దేశానికే ఉపయోగం అని గాంధీజీ చెప్పారన్నారు.
పిల్లలకు తల్లిదండ్రులు చిన్నతనం నుంచే విలువలు నేర్పాలని తెలిపారు. పిల్లలు ఎవరితో కలుస్తున్నారు, ఎలాంటి వారితో మాట్లాడుతున్నారో తల్లిదండ్రులు గమనించాలని చెప్పారు. సమాజాన్ని బాగు పర్చేందుకు ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని, సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. బాలబాలికలు సరైన దారిలో వెళ్లకపోతే అనేక ఇబ్బందులు వస్తాయని రాష్ట్రపతి వ్యాఖ్యానించారు. తెలంగాణ పోరాట యోధులను ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని, నూతన విద్యా విధానం క్రియేటీవిటీ మేల్కొలుపుతుందని ద్రౌపది ముర్మ అన్నారు. ఈ విధానం దేశాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇడి సెల్ఫ్ ఇంప్రూమెంట్ కోసం అనువైన విధానమన్నారు. అండర్ స్టాండింగ్ పెంచుకునేందుకు ఎక్కువగా చదవాలని పేర్కొన్నారు. హైదరాబాద్ ఉద్యోగ అవకాశాలను కేంద్రంగా ఉందని, హైదరాబాద్‌లో ఐటీ సహా ఇతర రంగాల్లో పురోగతి సాధించిందని, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ' గ్రామం,గిరిజన ప్రాంతం నుంచి వచ్చామనే అత్మన్యూనతను దరిచేరనీయొద్దు. సంస్కృతి



మంగళవారం హైదరాబాద్‌లో పటేల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్మ



కేశవ్ మెమోరియల్‌లో ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న రాష్ట్రపతి ముర్మ, గవర్నర్ తమిళిసై, మంత్రి సత్యవతి తదితరులు

పరిరక్షణ హక్కును కూడా రాజ్యాంగం మనకు కల్పించింది. . అన్ని విషయాల్లో అమెరికాతో పోల్చుకోవద్దు భారత్‌లో ఉన్నన్ని కులాలు,భాషలు, వైవిధ్యం అక్కడ లేవు,భారత్‌లో ఉన్నంత స్థాయిలో అమెరికాలో జనాభా లేదని తెలిపారు. పెరుగుతున్న యువ జనాభా భారత్‌కు మరింత సానుకూలం' అని ద్రౌపదీ ముర్మ అన్నారు.

**పిఎం అయితే ఏం చేస్తవ్?**

' నువ్వు ప్రధానమంత్రి అయితే ఏం చేస్తావు? అని వరుణ్ గణేశ్ కుల్‌కర్ణి అనే ఒక విద్యార్థిని రాష్ట్రపతి అడిగారు. దీనికి ఆ విద్యార్థి బదులిస్తూ ' సారే జహాసె అచ్చా... హిందూ సితా హమారా' అంటూ మాట్లాడటం మొదలు పెట్టాడు.

' నేను ఒకవేళ ప్రధాన మంత్రిని అయితే... ఈ దేశాన్ని సంస్కారంతో నింపే ప్రయత్నం చేస్తాను. దేశం పేరును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు నా వంతుగా ప్రయత్నిస్తాను. మన కళలు,సంస్కృతి,సంగీతం వంటివి పునరుజ్జీవింప చేసే ప్రయత్నం చేస్తాను. పండిట్ భీమ్‌సేన్ వంటి కళాకారులు భారత గడ్డపై మళ్లీ జన్మించి... భారత సంస్కారం విలువను ప్రపంచానికి చాటి చెప్పాలనేది నా ఆశయం.ఆకాంక్ష' అని ఆ విద్యార్థి చెప్పాడు. అనంతరం రాష్ట్రపతి ముర్మ ఆ విద్యార్థిని మెచ్చుకున్నారు. ఎంతో మంది భరత నాట్యం.కథకాకళీ,ఒడిస్సీ వంటి నృత్య రీతులను నేర్చుకుంటూ ఉంటారు. వాటిలో ఇక్కడి జీవితం,పురాణాలు,సంస్కృతి,అద్భుతమైన గాథలు దాగి ఉన్నాయి' అని ఆమె వివరించారు. ప్రధానమంత్రి అయితే ఏం చేస్తావని మరో విద్యార్థినిని రాష్ట్రపతి ముర్మ ప్రశ్నించగా, ఒకవేళ నేను దేశ ప్రధానమంత్రిని అయితే స్కూళ్లలో పిల్లలు ఇంగ్లీష్ రైమ్స్‌కు బదులు వేదాలు,పురాణాలు చదివేలా చేస్తా' అని బదులిచ్చింది, దీనిపై స్పందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మ.. కేంద్ర సాంస్కతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఇక్కడే కూర్చొని ఉన్నారు. ఆయన అంతా వింటున్నారు. కిషన్‌రెడ్డిజీ మీరు ఆ విద్యార్థులు చెప్పినట్టు దేశంలో మార్పును తీసుకొని రండి,వాళ్లు చెప్పినట్లు చేయండి' అని రాష్ట్రపతి చెప్పారు. గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ దేశ మహోన్నత పదవిలో మహిళ ఉండటం గర్వకారణమని తెలిపారు.దేశ మంతా ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు జరుగుతున్న వేళ... భారత్ విశ్వగురువుగా ఎదుగుతోందని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం ఏదైనా చేయాలనే ఆలోచన విద్యార్థుల్లో రావాలని సూచించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఈటల రాజేందర్,డికె అరుణ హాజరయ్యారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:27/12/22

DAY - SINGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 542964
2nd Prize Rs.7000/- 31502
3rd Prize Rs.3500/-
06495 06713 11067 14754 22006
55647 65576 81221 85817 93846
4th Prize Rs.200/-
0763 2003 2058 2418 4291 4325 6569
8218 8611 8954
5th Prize Rs.100/-
1108 1413 1995 2415 3333 6268 6426
8373 9325 9411
6th Prize Rs.50/-
0048 1345 3016 4375 5777 7045 8843
0337 1544 3020 4390 5863 7098 8897
0367 1814 3158 4632 6127 7108 8965
0526 1966 3260 4801 6223 7196 9205
0543 1989 3339 4819 6248 7559 9208
0556 2141 3642 4872 6343 8205 9339
0635 2151 3857 4913 6458 8314 9550
0707 2193 3876 4914 6499 8326 9684
0925 2252 3976 4942 6589 8421 9722
0939 2268 4046 5037 6594 8478 9875
1048 2332 4167 5168 6697 8705
1100 2764 4239 5318 6784 8773
1110 2873 4249 5325 6826 8813
1202 2888 4288 5396 6830 8828
1244 2949 4292 5707 6855 8829

DAY - KUIL SERIES Dr No:167
1st Prize Rs.100000/- 657341
2nd Prize Rs.7000/- 29185
3rd Prize Rs.3500/-
01334 08124 26973 44711 46057
64481 66426 81836 81872 87059
4th Prize Rs.200/-
1160 2650 4379 6373 6707 7569 7794
7869 7874 8670
5th Prize Rs.100/-
0478 1907 3939 4208 4496 5602 6748
7709 7943 8316
6th Prize Rs.50/-
0004 1083 2595 3932 5159 7208 9398
0015 1133 2663 3964 5161 7408 9417
0028 1286 2741 4106 5440 7462 9444
0049 1484 2900 4202 5796 7472 9476
0100 1616 2945 4259 5899 7801 9554
0131 1634 2970 4275 6046 7915 9705
0215 1640 2971 4367 6050 7978 9709
0232 1903 2977 4421 6076 8074 9909
0273 1946 3072 4616 6119 8583 9922
0274 1986 3260 4816 6158 8766 9964
0363 2069 3302 4845 6202 8905
0382 2246 3534 4847 6249 9039
0388 2451 3610 4915 6486 9043
0419 2530 3728 4934 6614 9158
0971 2576 3891 5045 6758 9300

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:27/12/22

DAY - ROSA SERIES Dr No:167
1st Prize Rs.100000/- 884738
2nd Prize Rs.7000/- 88920
3rd Prize Rs.3500/-
24767 44023 44507 48318 53465
58465 65812 76110 77918 86002
4th Prize Rs.200/-
1137 2322 3291 4018 4216 5415 5695
7320 8176 9866
5th Prize Rs.100/-
1015 2463 2551 3104 4196 4509 6081
6667 6822 6895
6th Prize Rs.50/-
0006 1432 2343 3644 5226 6583 8268
0025 1538 2376 3737 5295 6731 8317
0088 1542 2563 3884 5466 6958 8517
0128 1599 2567 3925 5547 6983 9040
0255 1635 2655 3945 5648 6985 9561
0299 1711 2696 4137 5667 7052 9589
0360 1763 2717 4395 5760 7297 9669
0535 1774 2798 4586 5764 7696 9695
0565 1797 2897 4614 5770 7790 9725
0574 1842 2953 4700 5802 7818 9744
0631 2035 2981 4822 6261 7863
0667 2072 3036 4823 6301 7894
0676 2109 3100 4841 6440 7895
1037 2204 3149 4932 6528 8019
1149 2213 3579 5045 6555 8078

DAY - DEER SERIES Dr No:167
1st Prize Rs.100000/- 243926
2nd Prize Rs.7000/- 82710
3rd Prize Rs.3500/-
04380 35256 43563 51042 78031
79044 87734 88380 94928 99422
4th Prize Rs.200/-
0647 0925 2371 4662 5941 6328 6771
8837 8935 9681
5th Prize Rs.100/-
1619 2251 2667 4669 7418 8379 8949
9138 9198 9484
6th Prize Rs.50/-
0148 1781 3347 4313 5903 7287 8474
0186 1862 3385 4438 6037 7416 8551
0285 1881 3446 4572 6142 7451 8970
0300 2175 3456 4581 6173 7747 9021
0525 2385 3505 4648 6176 7879 9063
0642 2426 3639 4723 6215 7936 9182
0797 2500 3798 4834 6309 8117 9403
0963 2571 3824 5306 6396 8172 9455
1094 2777 3837 5419 6617 8173 9520
1608 2843 3917 5468 6701 8278 9733
1678 2903 4019 5512 6714 8289
1699 2971 4056 5519 6756 8323
1718 2997 4181 5696 6799 8338
1727 3019 4249 5771 6876 8394
1740 3115 4259 5788 7179 8450

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:27/12/22

DAY - THANGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 459159
2nd Prize Rs.7000/- 26497
3rd Prize Rs.3500/-
10477 11992 21472 31467 34957
54233 56085 79268 87111 87918
4th Prize Rs.200/-
1305 1401 1801 2458 2667 2900 4212
6169 9121 9438
5th Prize Rs.100/-
0163 0871 1131 2176 4513 5821 6157
7460 8391 8742
6th Prize Rs.50/-
0089 1644 3190 4082 5027 6677 8879
0289 1666 3204 4171 5062 6701 8941
0299 1949 3233 4234 5086 6885 9092
0488 1987 3277 4287 5270 6897 9132
0557 2023 3359 4381 5326 7185 9143
0655 2205 3393 4397 5395 7321 9490
0669 2236 3429 4514 5577 7397 9545
0694 2375 3466 4609 5767 7520 9658
0748 2467 3520 4661 5882 7529 9919
0897 2512 3529 4731 5923 8002 9921
1154 2681 3640 4754 6101 8305
1218 2764 3897 4889 6268 8360
1354 2765 3898 4890 6298 8434
1493 2835 3928 5013 6491 8646
1515 2905 4003 5024 6543 8806

DAY - VAIRAM SERIES Dr No:26
1st Prize Rs.50000/- 164973
2nd Prize Rs.7000/- 79049
3rd Prize Rs.3500/-
23508 44231 47657 47755 63641
74569 75931 84748 89921 91566
4th Prize Rs.200/-
0262 0321 3943 5646 6381 6958 7632
8033 9451 9634
5th Prize Rs.100/-
0223 1219 1468 1802 3367 6515 6735
7573 8710 9638
6th Prize Rs.50/-
0023 1731 3437 4713 6008 7629 9269
0086 1772 3808 4876 6061 7659 9273
0150 1892 4072 4889 6063 7745 9319
0269 2176 4154 4983 6156 7857 9374
0361 2273 4184 5235 6366 7936 9385
0393 2321 4209 5283 6427 7967 9527
0500 2334 4251 5325 6475 8041 9582
0586 2515 4332 5345 6666 8143 9637
0650 2560 4394 5429 6762 8224 9752
0854 2609 4499 5515 6867 8684 9830
0865 2642 4526 5540 7056 8839
1105 2755 4540 5628 7172 8845
1317 2852 4546 5637 7176 8894
1417 3046 4601 5651 7313 8937
1460 3202 4651 5884 7595 9254

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:27/12/22

DAY - NALLANERAM SERIES Dr No:167
1st Prize Rs.50000/- 293323
2nd Prize Rs.7000/- 11544
3rd Prize Rs.3500/-
03799 12183 32721 38362 55794
63069 67770 83378 85068 88707
4th Prize Rs.200/-
0096 0455 2709 2963 3594 4946 6125
6971 8914 9452
5th Prize Rs.100/-
0118 1851 2875 2984 3361 4168 4355
5878 7580 9720
6th Prize Rs.50/-
0229 1842 2855 4173 6008 7392 8941
0364 1866 3124 4175 6185 7437 9106
0476 1924 3138 4367 6637 7452 9120
0596 2053 3144 4406 6648 7722 9261
0726 2296 3148 4609 6731 7804 9388
0876 2367 3351 4632 6769 7826 9475
0888 2464 3375 4733 6812 8020 9597
0939 2518 3503 5073 6908 8090 9774
1037 2541 3719 5135 6921 8159 9831
1114 2542 3737 5447 6947 8229 9840
1206 2578 3785 5492 6961 8324
1228 2657 3969 5521 6967 8691
1421 2679 3996 5580 6978 8783
1627 2765 4039 5819 7022 8820
1722 2810 4162 5960 7078 8934

DAY - MANI SERIES Dr No:26
1st Prize Rs.50000/- 435604
2nd Prize Rs.7000/- 66887
3rd Prize Rs.3500/-
01627 10226 16209 24226 33250
37211 37554 47183 76836 92376
4th Prize Rs.200/-
1221 3439 3559 3873 4104 4810 5276
5539 5682 7148
5th Prize Rs.100/-
0100 0659 1401 2203 3785 6466 6651
6937 8100 8208
6th Prize Rs.50/-
0036 1291 3170 4418 6001 7339 9366
0187 1304 3181 4507 6070 7391 9482
0258 1732 3215 4734 6254 7559 9621
0264 1908 3415 4820 6309 7828 9630
0291 1978 3475 4925 6473 8010 9635
0302 2144 3516 4942 6713 8093 9680
0334 2153 3561 5007 6755 8167 9710
0602 2192 3778 5150 6825 8213 9897
0620 2410 3957 5289 6854 8627 9967
0656 2463 4029 5346 6909 8634 9989
0692 2802 4049 5546 7126 8697
0829 2856 4115 5634 7189 9045
0868 2971 4293 5663 7265 9059
0890 3086 4317 5701 7272 9149
0914 3147 4403 5907 7334 9331

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:27/12/22

DAY - KUMARAN SERIES Dr No:167
1st Prize Rs.50000/- 433418
2nd Prize Rs.7000/- 55122
3rd Prize Rs.3500/-
07397 10821 13873 19846 19950
21057 32566 37239 59277 88478
4th Prize Rs.200/-
0076 0796 1454 1646 2553 3709 6150
7308 7853 8641
5th Prize Rs.100/-
0429 0774 1037 3272 3687 4349 4452
6312 6652 8183
6th Prize Rs.50/-
0228 1341 2790 4156 5493 7469 9438
0349 1589 2876 4352 5540 7673 9440
0439 1654 2923 4405 6037 7951 9601
0517 1663 3110 4434 6203 8039 9711
0522 1781 3162 4480 6320 8363 9719
0585 1816 3415 4565 6414 8681 9746
0630 1831 3665 4591 6471 8733 9752
0637 1835 3702 4670 6531 8802 9763
0653 2026 3707 4686 6658 8819 9783
0706 2113 3729 5085 6852 8843 9943
0997 2128 3765 5320 6895 8979
1052 2342 3865 5379 7001 9044
1069 2394 3879 5413 7152 9116
1122 2426 3883 5417 7171 9144
1186 2547 4041 5481 7380 9241

DAY - VISHNU SERIES Dr No:167
1st Prize Rs.50000/- 938222
2nd Prize Rs.7000/- 72800
3rd Prize Rs.3500/-
04020 08957 12723 40952 55844
61633 62492 83008 95028 98626
4th Prize Rs.200/-
0621 1394 2686 3173 6731 7268 8164
8560 8605 9966
5th Prize Rs.100/-
1200 2777 2857 2885 2973 4549 5714
7231 8036 9487
6th Prize Rs.50/-
0066 2153 3378 5209 6899 8024 8897
0231 2224 3395 5257 6926 8292 8923
0333 2463 3472 5323 6984 8316 9189
0480 2480 3900 5639 7001 8332 9368
0540 2517 3919 5682 7131 8441 9373
0603 2560 4180 5752 7270 8470 9478
0760 2577 4183 5876 7394 8538 9530
0908 2610 4190 5910 7413 8587 9590
1049 2703 4261 5973 7510 8659 9615
1120 2809 4373 6020 7653 8690 9803
1556 2876 4666 6368 7787 8695
1882 2978 4874 6477 7880 8717
1947 3012 4918 6502 7985 8785
2077 3131 4955 6511 7990 8814
2101 3371 5050 6725 8018 8894

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:27/12/22

SWARNALAXMI SERIES Dr No:167
1st Prize Rs.50000/- 321117
2nd Prize Rs.7000/- 43406
3rd Prize Rs.3500/-
19645 21701 32841 43905 54144
54837 65266 76634 87402 98527
4th Prize Rs.200/-
0854 0905 1540 1861 1891 7532 7715
8736 8876 9547
5th Prize Rs.100/-
0478 1558 2298 2455 6186 6482 7077
7217 8130 9172
6th Prize Rs.50/-
0002 1824 2968 4582 6262 7674 9106
0150 1841 3107 4784 6325 7808 9223
0324 2057 3130 4807 6334 7868 9292
0348 2071 3461 4999 6365 7903 9302
0614 2085 3534 5355 6436 8098 9344
0632 2101 3553 5436 6497 8252 9449
0968 2106 3876 5450 6692 8331 9607
0980 2157 3919 5626 6838 8566 9907
1097 2325 4053 5727 6886 8610 9932
1107 2454 4240 5782 7110 8650 9982
1246 2556 4259 6027 7216 8719
1263 2668 4311 6090 7388 8787
1325 2669 4462 6192 7439 8903
1386 2779 4491 6213 7588 8947
1769 2925 4500 6259 7590 9060

DAY - LION SERIES Dr No:26
1st Prize Rs.50000/- 153806
2nd Prize Rs.7000/- 86859
3rd Prize Rs.3500/-
18736 29341 29621 31365 42749
53725 64662 75270 86350 97268
4th Prize Rs.200/-
0524 3216 4727 4865 5552 6405 6973
6985 7486 8821
5th Prize Rs.100/-
0360 0461 0746 2553 3375 3500 4771
7932 9417 9445
6th Prize Rs.50/-
0212 1723 4182 5287 6333 7628 8759
0329 2106 4229 5613 6507 7660 8852
0393 2158 4332 5648 6508 7713 8950
0517 2227 4533 5848 6687 7825 8994
0535 2269 4579 5941 6689 7900 9077
0608 2826 4715 6009 6710 7954 9192
0802 2930 4836 6027 6756 7956 9195
0947 2952 4862 6084 6881 8003 9387
0959 2981 4864 6167 7028 8046 9790
1020 3046 4954 6168 7058 8047 9948
1069 3058 5053 6170 7107 8297
1157 3094 5077 6171 7136 8308
1282 3432 5106 6251 7280 8467
1445 4117 5200 6307 7284 8517
1545 4172 5220 6331 7297 8585

# చెప్పరా! తెలియదా?

>> విషయాన్ని చెప్పకుండా గోప్యంగా ఉంచుతోంది. ఉద్యోగుల విషయంలోనే కాదు ఇంకా చాలా విషయాల్లో ఉన్నత విద్యా మండలి గోప్యతను పాటిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలలో ఎంత మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.. వారిలో ఆంధ్రప్రదేశ్ స్థానికత వారు ఎంత మంది.. తెలంగాణ స్థానికత ఉన్న వారు ఎంత మంది అనే విషయాలను తెలపాలని కోరుతూ సమాచార హక్కు చట్టం ప్రకారం అడిగారు. గత సెప్టెంబర్‌లో ఆర్‌టీఐలో అడిగినప్పటికీ మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఇవ్వలేదని అంటున్నారు. సాధారణంగా ఆర్‌టీఐ 2005 చట్ట ప్రకారం ఒక ప్రభుత్వ కార్యాలయంలోని వివరాల గురించి లేఖ రాస్తే నెల రోజుల్లోనే సమాచార హక్కు చట్టం ప్రకారం ఇవ్వాల్సి ఉంటుంది. ఆర్‌టీఐ ద్వారా కోరితే ప్రభుత్వ ఉద్యోగుల ఆస్తుల వివరాలను సైతం ఇవ్వాల్సి ఉంటుందని ఆర్‌టీఐ-2005 చట్టం స్పష్టం చేస్తుంది. వివరాలను నెల(30) రోజుల్లో ఇవ్వకపోతే వారి సమాచార కమిషన్‌ను సంప్రదించే అవకాశాన్ని చట్టం కల్పించింది. కానీ ఆర్‌టీఐ ద్వారా సెప్టెంబర్‌లో సమాచారం ఇవ్వాలని కోరినప్పటికీ ఇప్పటి వరకు వివరాలను ఇవ్వలేదు. పైగా వివరాలను తాము ఇవ్వలేమని గానీ.. లేదా వివరాలు లేవని గానీ సంబంధిత ఆర్‌టీఐ కోరిన వ్యక్తికి ఎటువంటి సమాచారం ఇవ్వలేదు.
అంటే కావాలనే వివరాలను ఇవ్వడం లేదని ఆర్‌టీఐ ద్వారా వివరాలు కోరిన వారు చెబుతున్నారు. ఉన్నత విద్యా మండలిలో ప్రస్తుతం పనిచేస్తున్న వారు ఎంత మంది ఉన్నారు.. వారిలో ఎంత మంది రెగ్యులర్ పద్ధతిలో ఉన్నారు.. వారిలో ఏపీ వారు ఎంత మంది.. తెలంగాణ వారు ఎంత మంది అనే వివరాలను ఇవ్వడానికి ఉన్నత విద్యా మండలి ఎందుకు సంకోచిస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉన్నత విద్యా మండలి కేవలం ఉద్యోగుల వివరాలను ఇవ్వడంలోనే కాకుండా ఇంకా చాలా అంశాల విషయంలోనూ గోప్యతను పాటిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.
ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేతలు చాలా విషయాలపై వివరాలను ఇవ్వాలని ఉన్నత విద్యా మండలిని కోరినప్పటికీ వాటికి సంబంధించిన వివరాలను ఇవ్వడం లేదని ఓయూ జేఏసీ నేతలు చెబుతున్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు మేనేజ్‌మెంట్ కోటా(బీ కేటగిరి) సీట్లలో అక్రమాలు జరుగుతున్నాయని.. ప్రైవేటు కాలేజీల్లో బీ కేటగిరీ సీట్ల వివరాలను ఇవ్వాలని ఆర్‌టీఐ ద్వారా కోరినప్పటికీ వాటికి సంబంధించిన వివరాలను ఇవ్వడం లేదని జేఏసీ నేతలు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు డిగ్రీ కాలేజీలు కోర్సు కనవర్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా వాటిలో కొన్నింటికే అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే కామన్ ఎంట్రన్స్ పరీక్షల వివరాలను సైతం జేఏసీ నేతలు కోరగా వాటిపై సైతం వివరాలను ఇవ్వలేదని వారు తెలిపారు. ఏమైనా తెలంగాణ ఉన్నత విద్యా మండలి సమాచార హక్కు చట్టం ప్రకారం ఇవ్వాల్సిన వివరాలను ఇవ్వకుండా దాచిపెట్టాల్సిన అవసరం ఏముందని ఓయూ జేఏసీ నేతలు, ఆర్‌టీఏ ద్వారా కోరిన వ్యక్తులు ప్రశ్నిస్తున్నారు.

## నందకుమార్‌ను రెండవ రోజు విచారించిన ఇడి

**హైదరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ఫాం హౌస్ కుట్ర కేసుతో పాటు మూడు చీటింగ్ కేసుల్లో నిందితుడుగా వుండి చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీగా వున్న హైదరాబాద్ దక్కన్ హోటల్ యజమాని నందకుమార్‌ను ఈడీ అధికారులు వరుసగా రెండవ రోజు కూడా నాలుగు గంటలకు పైగా విచారించారు. మొదటి రోజు సోమ వారం నాడు నందకుమార్‌ను మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విచారించినట్లుగానే రెండవ రోజైన మంగళవారం కూడా విచారించారు. మనీలాండరింగ్ చట్టం కింద తాండూరు ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డిని విచారించిన ఈడీ అధికారులు ఆయను ఫాం హౌస్ కుట్ర కేసులో ప్రశ్నించడం, ఆ తరువాత మానిక్‌చంద్ గుట్కా అధిపతి అభిషేక్‌లను విచారించడం తెలిసిందే. వీరినివిచారించిన తరువాత వెలుగు చూసిన వివరాల ఆధారంగా నందకుమార్‌ను విచారించేందుకు నిర్ణయించిన ఈడీ ఇందుకుగానూ నాంపల్లి కోర్టు నుంచి అనుమతి తీసుకోవడం విదితమే. నందకుమార్‌ను ఈడీ అధికారుల బృందం భిన్నకోణాల్లో విచారించినట్లు సమాచారం. అతని వ్యాపార లావాదేవీలతో పాటు కుటుంబ సభ్యుల వ్యాపారాలు, రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డిలతో వున్న సంబంధాలపై ఈడీ అధికారు లు నందకుమార్‌ను ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో పాటు నందకుమార్‌పై వున్న చీటింగ్ కేసులు, ఫాంహౌస్ కుట్ర కేసుకు సంంధించిన వివరాలను కూడా ఈడీ అధి కారులు అతన్ని ప్రశ్నించినట్లు తెలిసింది. విచారణ తరువాత నందకుమార్ వాంగ్మూలాన్ని ఈడీ అధికారులు బుధవారం నాడు నాంపల్లి కోర్టుకు సమర్పించనున్నారు. ఈ డీ అధికారుల విచారణ సందర్భంగా చంచల్‌గూడ జైలు వద్ద భద్రతను పెంచారు.

# నేటి నుండి రైతు బంధు నిధులు

>> సాగుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. తెలంగాణ పథకాలు దేశమంతా అమలు చేయాలని రైతులు నినదిస్తున్నారని తెలిపారు. రైతుల విషయంలో కేంద్రం దృక్పథం మారాలని పేర్కొన్నారు. గతంలో కంటే ఈసారి ఏకంగా సుమారు లక్ష మంది వరకు కొత్త రైతుల పేర్లు రైతుబంధు పథకంలో వచ్చి చేరాయి. ఈ ఏడాది డిసెంబర్ 20వ తేదీ లోపు రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారు పెట్టుబడి సాయానికి అర్హులుగా ప్రభుత్వం పేర్కొంది. రిజిస్ట్రేషన్ పూర్తయి ధరణి రికార్డులో పేర్లు ఎంటర్ అయిన రైతులకు బేషరతుగా యాసంగి రైతు బంధు పథకాన్ని వర్తింప చేస్తున్నామని అధికారులు ప్రకటించారు. ఈ ఏడాది యాసంగి రైతుబంధు పథకం కింద రూ.7600 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయనుంది. ఈనెల 28న మొదటగా ఎకరం భూమి ఉన్న రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమ కానున్నాయి.

కారు ప్రమాదం:

# ప్రధాని మోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడీకి గాయాలు

### గాయపడిన కుటుంబసభ్యులు.. మైసూరు సమీపంలో దుర్ఘటన



**మైసూరు, డిసెంబరు27:** ప్రధాని నరేంద్రమోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడీ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ప్రహ్లాద్ మోడీతో పాటు ఆయన కుటుంబసభ్యులకు స్వల్పగాయాలయ్యాయి. వీరందరినీ మైసూర్ లోని ఎస్‌జె ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మధ్యాహ్నం 2 గంటల సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటకలోని బందిపురా వెళుతుండగా మైసూరు సమీపంలో ప్రహ్లాద్ మోడీ ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదంచోటు చేసుకుంది.
ఈ ఘటన సమయంలో కారులో ప్రహ్లాద్ మోడీతో పాటు ఆయన భార్య, కొడుకు, కోడలు, మనుమడు ఉన్నారు. ప్రమాదంలో కారులో ఉన్న అందరికీ స్వల్ప గాయాలు కావడంతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం ధ్వంసమైంది. సమాచారం అందుకున్న మైసూరు ఎస్పీ సీమా లట్కర్ ఆసుపత్రికి వెళ్లారు.

# సెస్ చైర్మన్‌గా చిక్కాల రామారావు

### వైస్ చైర్మన్‌గా దేవరకొండ తిరుపతి



రామారావును అభినందిస్తున్న ఎమ్మెల్యే

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) చైర్మన్‌గా చిక్కాల రామరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చైర్మన్ పదవికి సింగిల్ నామినేషన్ రావడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మమత ప్రకటించారు. మంగళవారం సెస్ ప్రధాన కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికల ప్రక్రియ జరిగింది. సెస్ వైస్ చైర్మన్‌గా దేవరకొండ తిరుపతి ఎన్నికైనట్లు ఆమె తెలిపారు. సెస్ తంగళపల్లి డైరెక్టర్‌గా చిక్కాల రామరావు గెలుపొందగా కోనరావుపేట డైరెక్టర్‌గా దేవరకొండ తిరుపతి ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన సెస్ ఓట్ల లెక్కింపులో అన్ని డైరెక్టర్ స్థానాలను బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందిన విషయం తెలిసిందే.
దీంతో మంత్రి కెటిఆర్ సూచనతో చిక్కాల రామరావు చైర్మన్‌గా నామినేషన్ దాఖలు చేసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు అభినందనలు వెల్లువెత్తాయి. చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి నాయకులు, సెస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

**సెస్ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కెటిఆర్**

సెస్ పాలకవర్గానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. సెస్ చైర్మన్‌గా ఎన్నికైన చిక్కాల రామరావు, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన దేవరకొండ తిరుపతితో పాటు నూతన పాలకవర్గానికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని రైతాంగం, ప్రజలు అద్భుతమైన విజయాన్ని అందించి బిఆర్ఎస్ పార్టీ బాద్యతను మరింత పెంచారని పెర్కోన్నారు

## వారం - వర్జ్యం

28-12-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి మూల
షష్ఠి రా.12-47; శతభిషం సా.06-55
వర్జ్యం రా.01-00 ల 02-31
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**వృషభం:** కుటుంబంలో ఐకమత్యం లోపిస్తుంది.క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** ప్రయాణం లాభిస్తుంది. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**కర్కాటకం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.దేవాలయాలు సందర్శిస్తారు.

**కన్య:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. గృహ ప్రాప్తి.

**వృశ్చికం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. చిరు వ్యాపారులకు సామాన్యం.

**వృశ్చికం:** ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**మకరం:** చేజారిపోయాయి అనుకున్న వస్తువులు తిరిగి లభిస్తాయి. వాహన యోగం.

**కుంభం:** స్త్రీలకు శుభ యోగం. స్థిరాస్తులు కొనుగోలు చేసే సూచనలున్నాయి.

**మీనం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ముఖ్యమైన నిర్ణయం అమలు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### హాత్ సే హాత్ జోడో కార్యక్రమానికి ఉత్తమ్‌కుమార్, విహెచ్, పల్లంరాజుకు బాధ్యతలు
### తెలంగాణాకు గిరీష్ బాధ్యతలు

**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే భారత్ జోడో యాత్ర చేపట్టగా, తాజాగా హాత్ సే హాత్ జోడో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమానికి అన్ని రాష్ట్రాలకు పరిశీలకులను నియమించింది. తెలంగాణ రాష్ట్రానికి పరిశీలకుడిగా గిరీష్ చోడంకర్‌ను ఏఐసిసి నియమించింది. ఏపి పరిశీలకుడిగా ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియామకం కాగా, పుదుచ్చేరికి హనుమంతరావు, మహారాష్ట్రకు పల్లంరాజును ఏఐసిసి నియమించింది. ఈ మేరకు కెసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు.

# రోహిత్ సవాల్

>> రెడ్డిని మంగళవారం నాడు విచా రణకు రావాలని ఈడీ అధికారులు ఆదేశించగా ఆయన గైర్హాజర్ అయ్యారు. ఉదయం వేళ రోహిత్ రెడ్డి వస్తారని ఈడీ అధికారులు భావించినా ఆయన రాకపోవడంతో మధ్యాహ్నానికి విచారణను వాయిదా వేశారు. మధ్యాహ్నం కూడా ఆయన రాలేదు. ఇదే సమయంలో రోహిత్ రెడ్డి నుంచి ఈడీ అధికారులకు మెయిల్ అందింది. మం గళవారం నాటి విచారణకు తాను రావడం లేదని, ఈడీ విచారణపై తాను హైకోర్టులో సవాల్ చేశానని, దీనిపై బుధవారం విచారణ వున్నందున, దీని తరువాత తన న్యాయవాదులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని అందులో వుంది. కాగా రోహిత్ రెడ్డి విచారణకు గైర్హాజర్ అయిన విషయాన్ని ఉన్నతాధికారులకు ఈడీ అధికారులు సమాచారం అందించారు. ఈ విషయమై రోహిత్ రెడ్డిపై తదుపరి చర్యలకు ఈడీ అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

# టీకా డోసు రూ.800

>> ఇంకొవాక్ పేరుతో లభ్యమయ్యే ఈ టీకా కొవిన్ యాప్ ద్వారా అందుబాటులో ఉంటుందని తెలిపింది. ముక్కు ద్వారా తీసుకునే ఈ టీకా జనవరి నాలుగో వారంలో మార్కెట్లోకి రానుంది. ఇప్పటికే కొవాగ్జిన్ లేదా కొవిషీల్డ్ వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్నవారు ఇంకొవాక్ నాసికా టీకాను బూస్టర్‌గా పొందవచ్చు. ప్రస్తుతానికి ప్రైవేటు ఆసుపత్రుల్లో మాత్రమే ముక్కు ద్వారా తీసుకునే ఈ టీకా అందుబాటులో ఉంటుంది. జాతీయ కొవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో దీన్ని ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. బిబివి154గా పిలిచే ఈ నాసికా టీకా ఇంకొవాక్ బ్రాండ్ పేరుతో మార్కెట్లో లభ్యమవుతుంది. కరోనాపై పోరులో ఇది కూడా సమర్థంగా పనిచేస్తున్నట్లు ప్రయోగ పరీక్షల్లో తేలింది. ప్రపంచంలో రెండు డోసుల్లో ముక్కు ద్వారా తీసుకునే మొట్టమొదటి ప్రాథమిక టీకా కూడా ఇదేనని భారత్ బయోటెక్ వెల్లడించింది.

### ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో

# వైద్యవిద్య అనుబంధ కోర్సులు

- 9 మెడికల్ కాలేజీల్లో 12 రకాల కోర్సులు
- మొత్తం 860 బిఎస్సీ పారామెడికల్ సీట్లు
- ఉత్తర్వులు జారీచేసిన వైద్య, ఆరోగ్య శాఖ

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో వైద్య విద్య అనుబంధ కోర్సులను ప్రారంభించనున్నారు. 9 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 12 రకాల పారామెడికల్ కోర్సులను ప్రారంభించనున్నట్టు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్ఎఎం రిజ్వీ మంగళవారం ఉత్తర్వులు జీవో ఎంఎస్ నంబర్ 156ను జారీ చేశారు. రాష్ట్రంలో తొలిసారిగా వైద్య విద్య అనుబంధ కోర్సులను ప్రభుత్వం ప్రారంభించనుంది. 9 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో బిఎస్సీ అనుబంధ కోర్సులు ఈ యేడాది నుంచే అందుబాటులోకి రానున్నాయి. మొత్తం 860 బిఎస్సీ పారామెడికల్ కోర్సులకు సంబంధించిన సీట్లు అందుబాటులోకి రానున్నాయి. ఉస్మానియా, గాంధీ, కాకతీయ, రిమ్స్, నిజామాబాద్, సిద్దిపేట, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఈ కోర్సులను ప్రారంభించనున్నారు. ఇందులో అనస్తీషియా, ఆపరేషన్ థియేటర్, రెస్పిరేటరీ థెరపీ, రీనల్ డయాలసిస్, న్యూరోసైన్స్, క్రిటికల్ కేర్, రేడియాలజీ అండ్ ఇమేజింగ్, ఆడియాలజీ అండ్ స్పీచ్‌థెరపీ, మెడికల్ రికార్డ్స్ సైన్సెస్, ఆఫ్తోమెట్రిక్, కార్డియాక్ అండ్ కార్డియో వాస్క్యులర్ టెక్నాలజీ కోర్సులు ఇందులో ఉన్నాయి.

రాష్ట్ర ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సేవలతోపాటు వైద్యవిద్యను అందించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ వేగవంతమైన చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రం ఏర్పడిన తరువాత 12 మెడికల్ కాలేజీలను ప్రారంభించగా.. మరో రెండేళ్లలో జిల్లాకొక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యవిద్య అనుబంధ సేవలను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. బిఎస్సీ మొదటి సంవత్సరంలో 12 రకాల వైద్యవిద్య అనుబంధ కోర్సులను ఈ ఏడాది 2022- 23 విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వైద్య విద్య అనుబంధకోర్సు మూడేళ్ల కోర్సు కాగా యేడాదిపాటు ఇంటర్న్‌షిప్ ఉంటుంది. మొత్తంగా నాలుగేళ్ల కాలవ్యవధిలో కోర్సు ముగియనుంది.

**కాలేజీలవారీగా సీట్ల వివరాలు..**

| | |
|---|---|
| ఉస్మానియా మెడికల్ కాలేజీ | 210 |
| గాంధీ | 150 |
| కాకతీయ | 130 |
| రిమ్స్ (ఆదిలాబాద్) | 60 |
| నిజామాబాద్ | 110 |
| సిద్దిపేట | 50 |
| నల్గొండ | 40 |
| సూర్యాపేట | 40 |
| మహబూబ్‌నగర్ | 70 |
| **మొత్తం సీట్లు** | **860** |

**ఎంపికకు త్వరలో మార్గదర్శకాలు..**

వైద్యవిద్య అనుబంధ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎంపిక అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం త్వరలో మార్గదర్శకాలను జారీ చేస్తుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. కోర్సు లను అందించే విద్యా సంస్థలు వాటికి సంబంధించిన ఫీజును ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్ణయిస్తామని జిఒలో ప్రకటించింది.

# విద్యారంగంలో దేశంలోనే తెలంగాణ అగ్రగామి

### ఎఐఎఫ్‌టీవో కార్యవర్గంలో ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలించిందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఏఐఎఫ్‌టీవో) కార్యవర్గ సమావేశాలను హైదరాబాద్‌లో నిర్వహించారు. కార్యవర్గ సమావేశాలకు దేశంలోని 16 రాష్ట్రాల నుంచి 25 సంఘాల ప్రతినిధులు హాజరైనట్టు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు తెలిపారు. ఈ సమావేశాల్లో వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశాలకు ఏఐఎఫ్‌టీవో జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశ్విని కుమార్ అధ్యక్షత వహించారు. సమావేశంలో వినోద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన అనంతరం సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా అధిగమిస్తూ అభివృద్ధిలో పురోగమిస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో అమలుపరుస్తున్న రైతుబంధు, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతు భీమా వంటి పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేవని.. ఈ పథకాల అమలు వల్ల తెలంగాణ రాష్ట్రం దేశానికి ధాన్యాగారంగా మారిందన్నారు. రాష్ట్రంలో 1000కిపైగా రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. గురుకులాల్లో చదివే ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి రూ. 1.20 లక్షలు ఖర్చు చేస్తూ విద్యను అందిస్తోందన్నారు. విదేశాల్లో ఉన్నత విద్యను చదవాలనుకునే పేద విద్యార్థులకు ప్రభుత్వం రూ. 20 లక్షల ఆర్థికసాయం అందించడం కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతుందన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో 33 జిల్లాలు ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం వల్ల రాబోయే రోజుల్లో ప్రతి 600 జనాభాకు ఒక వైద్యుడు అందుబాటులోకి రావడం గర్వకారణమని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం కలిగిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) రద్దుకు దేశవ్యాప్త ఉద్యమాలకు అఖిల భారత ఉపాధ్యాయుల సమాఖ్య ప్రణాళికలు సిద్ధం చేస్తున్నదని ఏఐఎఫ్‌టీవో జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశ్వినీకుమార్ అన్నారు. కొన్ని రాష్ట్రాలు సీపీఎస్ విధానం రద్దు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆ ప్రతిపాదనలకు విఘాతం కలిగిస్తూ ఉద్యోగి, రాష్ట్ర ప్రభుత్వం జమచేసిన సొమ్మును తిరిగి ఇవ్వడం సాధ్యం కాదని, పెన్షన్ రెగ్యులేటరీ చట్టంలో ప్రవేశించడమే తప్ప తిరిగి బయటికి వెళ్లే అవకాశం కల్పించలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. జాతీయ విద్యా విధానంలో మార్పులకు ఏఐఎఫ్‌టీవో సూచనలను కేంద్రం పరిగణనలోకి తీసుకోవాలని అశ్వినీకుమార్ డిమాండ్ చేశారు.

## నౌహెరా షేక్‌ను విచారించిన ఇడి

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** హీరా గోల్డ్ సంస్థ అధినేత నౌహెరా షేక్‌ను ఈడీ అధికారులు మంగళవారం విచారించారు. ఐదు వేల కోట్ల రూపాయలకు పైగా డబ్బులను ప్రజల నుంచి వసూలు చేసిన కేసులో అరెస్టయి చాలా కాలం పాటు జైల్లో వున్న నౌహెరా షేక్ కొన్ని నెలల క్రితమే బెయిలుపై విడుదలవడం తెలిసిం దే. ఈమెపై తెలంగాణ, ఏపితో పాటు పలు రాష్ట్రాలలో కేసులుండడం విదితమే. ఈమె ఆస్తులను ఈడీ జప్తు చేసింది. కాగా ఈడీ తాఖీదుల మేరకు నౌహెరా షేక్ బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి వచ్చి రెండు గంటలకు పైగా జరిగిన విచారణకు హాజరయ్యారు. అనంతరం బయటకు వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడుతూ తన సంస్థలో పెట్టుబడులు పెట్టిన వారికి ఎలాంటి నష్టం లేదని తెలిపారు. తాను ఎవరినీ మోసం చేయలేదని, తన ఆస్తులను ఈడీ జప్తు చేసిందని, త్వరలోనే అందరికి డబ్బులు వెనక్కి ఇస్తానని తెలిపారు.

## ఉరేసుకుని తల్లీకూతుళ్లు ఆత్మహత్య

**హైదరాబాద్ (అల్వాల్), డిసెంబరు 27, ప్రభాతవార్త:** కూతురు ఉరి వేసుకున్న నేపథ్యంలో మనోవేదనకు గురైన తల్లి ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన అల్వాల్‌లో జరిగింది. జీవితంలో స్థిరపరడకపోవడం.. తండ్రి గతంలోనే మరణించిన నేపథ్యం కుటుంబపెద్ద అండ లేకపోయిందని ఒకరు, కూతురి మరణాన్ని జీర్ణించుకోలేక మాతృ మూర్తి తనువు చాలించడం ఆత్మహత్యలకు కారణంగా తెలుస్తోంది. సంఘటనకు సంబం ధించి పోలీసులు, బాధితుల కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా నానీపేటకు చెందిన తల్లీకూతుళ్లు మానె శారద(51) మానె మౌనిక(26) బొల్లారం బర్టన్‌గూడలో నివాసం ఉంటున్నారు. శారద భర్త 2018లో మరణించారు. మౌనిక ఎంబిఎ పూర్తి చేసిన తరువాత యాక్సెంచర్ కంపెనీలో ఉద్యోగం చేసింది. పని ఒత్తిడి నేపథ్యంలో ఉద్యోగం మానేసి ఇంట్లోనే ఉంటోంది. మౌనిక తల్లి ఓ కన్వెన్షన్ సెంటర్‌లో ఉద్యోగం చేస్తోంది. ఈ నెల 26 సోమవారం శారద ఉద్యోగానికి వెళ్లి తిరిగి వచ్చేసరికి కూతురు వంటగదిలో ఫ్యానుకు ఉరివేసుకుని కనిపించింది. కూతురు ఆత్మహత్యను తట్టుకోలేని ఆమె కూడ ఉరి వేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 2.65 లక్షల టన్నుల పత్తి కొనుగోలు

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ప్రస్తుత మార్కెటింగ్ సీజనులో తెలంగాణలో ఇంత వరకూ 2.65 లక్షల టన్నుల పత్తి కొనుగోలు జరిగింది. అక్టోబరు నెల నుండి రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. వ్యవసాయ మార్కెటింగ్ యార్డుల్లో 70,596 టన్నులు, జిన్నింగ్ మిల్లుల్లో 1.46 లక్షల టన్నులు, చెక్ పోస్టులో 49,116 టన్నుల మేర పత్తి కొనుగోలు జరిగినట్లు మార్కెటింగ్ వర్గాలు వెల్లడించాయి. ఇంతవరకూ రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 39,900 టన్నుల మేర పత్తి కొనుగోలు చేశారు. అలాగే వరంగల్, ఆదిలాబాద్, నారాయణపేట్, వికారాబాద్, నాగర్‌కర్నూలు, కరీంనగర్, కొత్తగూడెం, జగిత్యాల తదితర జిల్లాల్లో పత్తి కొనోగుళ్లు సాగుతున్నాయి. కాగా వానాకాలం సీజనులో 50 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేశారు. అయితే ఈ ఏడాది భారీ వర్షాల కారణంగా పత్తి తోటలు దెబ్బతిన్నాయి. దీంతో దాని ప్రభావం దిగుబడిపై తీవ్రంగా చూపుతోంది.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 5

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 27:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో ఐదు కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,312 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5818 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,45,607 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,136మంది కోలుకోగా (99.50శాతం)మంగళవారం ఐదుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 65కు చేరింది. మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో ఇద్దరికి కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

### గెలిపించిన ప్రజల ముందు తలెత్తుకోలేకపోతున్నాం..

# 18 మంది ఆదివాసీ సర్పంచ్‌ల మూకుమ్మడి రాజీనామా

- బిఆర్ఎస్‌పై ఆదివాసీల ఆగ్రహం
- గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి ఆమడదూరం, ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు



రాజీనామా పత్రాన్ని చూపిస్తున్న ఆదివాసీ సర్పంచులు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** తెలంగాణ వచ్చిన తర్వాత టిఆర్ఎస్ (బిఆర్ఎస్) రెండు పర్యాయాలు గెలుపొంది అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినప్పటికి అవి మా దరికి చేరడం లేదు ఎన్నోసార్లు ఎమ్మెల్యేల చుట్టూ తిరిగిన ఫలితం శూన్యం తెలంగాణ వచ్చింది కదా మన బ్రతుకులు మారతాయని ఆశపడిన గిరి పుత్రులకు ఇది కలగానే మిగిలింది. ఇప్పటివరకు సరైన రోడ్డు సౌకర్యాలు లేవు కరెంటు సౌకర్యం లేదు త్రాగడానికి మంచినాటి సౌకర్యం కూడా కల్పించలేకపోయారు. మేం గెలిచి ఏం ప్రయోజనం ప్రజలందరూ మమ్మల్ని గెలిపిస్తే వారి బ్రతుకులు మారతాయని ఎన్నో కలలు కన్నారు అవి సహకారం కావడానికి మేమందరం కూడా ఎంతో ప్రయత్నం చేశాం కానీ మాకు సహకరించని నాయకుల, అధికారుల అలసత్వం వల్ల నేటికీ మాకు ఎలాంటి ఫలాలు అందలేదు. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మించలేదు. భూప్రక్షాళన తర్వాత కొత్త పట్టాలు ఇస్తామని ఆశ చూపారు అది సహకారం కాలేదు కొన్ని మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు నడవడానికి కూడా వీలు లేని విధంగా ఉన్న రోడ్లు గిరిజన ఎమ్మెల్యేగా ఉన్న ఆత్రం సక్కు ఏ విధంగా మాకు సహకరించలేదని ఆవేధన వ్యక్తం చేశారు. మా పదవీ కాలం చివరి దశకు వచ్చినా ప్రజలకు ఇచ్చిన హామీలలో కొంతమేర కూడా సఫలీకృతం కాలేకపోయాం కొన్ని నెలలుగా నిధుల కొరత వల్ల గ్రామ పరిపాలన కష్టంగా మారింది. ఇలాంటి పరిస్థితులలో మేము కొనసాగినా ఫలితం లేదని ఆవేదనతో 18 గ్రామ పంచాయితీల ఆదివాసి సర్పంచులమైన మేము నిరాశ నిస్పృహలతో ఈ రాజీనామాలు చేస్తున్నామని తెలిపారు.

**రాజీనామాలు చేసిన సర్పంచులు వీరే..**

1) కొట్నాక కిస్టు - పాటకూడా, 2) సిడం అన్నిగా - చౌపన్‌గూడ, 3) కొర్కెట దేవ్‌రావు - సవారి, 4) కొర్వేత జంగు - చిచ్చుపల్లి, 5) సెడ్మకి దౌలత్ - గోయగాం, 6) జుగ్నక మనోహర్ - వెల్గి, 7) పెందూరు పవన్ ఖమాన, 8) ఆడ జయరాం - నవేదరి, 9) మడావిలింగు భాయ్ - దొడ్డిగూడ, 10) సెడ్మికి గంగారాం - ఖిరిడి, 11) మడావిబాలు - నవేగం, 12) మడావి రేణుక - నవేగూడ, 13) కొట్నాక సుమిత్ర - ధాభ, 14) కినక గంగూబాయి - సోనాపూర్, 15) పెందూరు సుగంధ భాయి - ఖనరుగాం, 16) రాయి సిడామ్ మంగళ - కోమటిగూడ, 17) ముచ్చినేని పోచక్క - బెంభూల్ ధర, 18) తాటి కుమారి - లెండిగూడా.

## సిబిఎస్ఇ సిలబస్‌లో మతగ్రంథాలను చేర్చడాన్ని వెనక్కి తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** సీబీఎస్ఈ సిలబస్‌లో నూతన విద్యా విధానంలో భాగంగా 6, 7 తరగతుల్లో కేంద్ర ప్రభుత్వం భగవద్గీతను చేర్చాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ కేంద్రాన్ని డిమాండ్ చేసింది. ఇంటర్మీడియట్‌లోని 11వ, 12వ తరగతుల్లోని సంస్కృతంలోని పాఠ్యాం శాల్లో భగవద్గీతలోని కొన్ని శ్లోకాలను చేర్చడం అంటే విద్యను కాషాయీకరణం చేయడమేనని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు విమర్శించారు. విద్య అనేది సమాజానికి ఉపయోగపడి మానవ వనరులను అభివృద్ధి చేసేదిగా ఉండాలి తప్ప మతం పేరుతో సమాజాన్ని చీల్చేందుకు ఉపయోగపడకూడదన్నారు. విద్యలో మత గ్రంథాలను తీసుకురావడం అంటే రాజ్యాంగ హక్కులు కాలరాయడమేనని మండిపడ్డారు. శాస్త్రీయ విద్యా విధానంతోనే శాస్త్ర, సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందుతాయి తప్ప.. మత గ్రంథాల మూలంగా కాదన్నారు. పాఠశాల విద్యలో భగవద్గీతను ప్రవేశపెట్టడాన్ని వెనక్కి తీసుకోవాలని .. శాస్త్రీయ విద్యను అందించాలని మూర్తి, నాగరాజు డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ తమ సిద్ధాంతాలనను విద్యారంగంలో తీసుకురాకుండా విద్యా ర్థులు పోరాడాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు.

# భారీగా పెరిగిన డిమాండ్‌తో రైతుకు కరెంటు కోత

- 24 గంటల సరఫరా బంద్
- ఇష్టారాజ్యంగా నిలిపివేత
- యాసంగి సాగుపై అన్నదాతల ఆందోళన

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యుత్ కోతలు షురూ అయ్యాయి. వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్‌లో అధికారులు ఎడాపెడా కోత పెడుతున్నారు. పంటలకు 24 గంటల పాటు కరెంటు సరఫరా చేస్తున్నట్లు ప్రకటిస్తున్నా క్షేత్ర స్థాయిలో ఇష్టారాజ్యంగా కోత విధిస్తున్నారు. రాష్ట్రంలో పీక్ డిమాండ్ 17 వేల మెగావాట్లు ఉన్నా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని ప్రకటించిన అధికారులు, ఇప్పుడు 12 నుండి 13 వేల మెగావాట్ల డిమాండ్‌కే కోతలు పెట్టడం పట్ల రైతాంగంలో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నెల 16వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం డిమాండ్ 11,917 మెగా వాట్లు ఉండగా 20వ తేదీన 12,030 మెగావాట్లు, 26వ తేదీన 13,197 మెగా వాట్ల మేర విద్యుత్ వినియోగం జరిగింది. దీంతో గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయానికి సరఫరా చేసే త్రీ ఫేజ్‌లో కోతలు పెడుతున్నారు. విద్యుత్ కొన్ని జిల్లాల్లో ఉదయం 6 గంటల నుండి త్రీ ఫేజ్ కరెంట్ ఇస్తుండగా, మరికొన్ని చోట్ల ఉదయం 10 గంటల నుండి ఇంకొన్ని చోట్ల ఉదయం 11 నుండి ఇలా వంతలు వారీగా కరెంట్‌ను సరఫరా చేస్తున్నారు. దీనికి తగినట్లుగా బ్రేక్ డౌన్‌లు, లైన్ల మరమ్మతులు తదితర పేర్లతో గంటల కొలదీ విద్యుత్ సరఫరాను ఆపివేస్తున్నారు. ఈ విధంగా కొన్ని చోట్ల 5 నుండి 10 గంటలు కోత పెడుతుంటే మరికొన్ని చోట్ల దాదాపు 15 గంటల పాటు త్రీ ఫేజ్ విద్యుత్‌ను నిలిపివేస్తున్నారు. ఇంకొన్ని చోట్ల ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ, మళ్లీ రాత్రి 11 గంటల నుండి ఉదయం 6 గంటల వరకూ ఇలా త్రీఫేజ్ విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. గత ఏడాది యాసంగిత పాటు, వానాకాలం సీజనులో వ్యవసాయానికి 10 నుండి 12 గంటల పాటే త్రిపేజ్ విద్యుత్ సరఫరా చేశారు. ఈ యాసంగిలో 15 గంటల పాటు త్రీపేజ్ కరెంట్ సరఫరా చేయనున్నట్లు కామారెడ్డి అధికారులు ఇప్పటికే టైమింగ్‌ను ప్రకటించారు. త్రీ ఫేజ్ కరెంట్ ఉదయం 8.50 గంటల నుండి సాయంత్రం 5.05 గంటల వరకూ, రాత్రి 10.20 గంటల నుండి తెల్లవారు జాము 5.20 గంటల వరకూ త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. మెదక్ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో ప్రస్తుతం త్రీ ఫేజ్ కరెంటు 12 గంటలే ఇస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ త్రీ ఫేజ్ ఇస్తున్నారు. ఈ విధంగా ప్రస్తుత యాసంగి సాగు విషయంలో విద్యుత్ సరఫరాలో కోతలు తీవ్రతరం కావడంతో కష్టాలు ఎదురైన అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. యాసంగిలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో ఏ మాత్రం కోత విధించినా పంటలు పండటం కష్టం. కొన్ని చోట్ల రైతులు నారుమళ్లు పోసుకోగా, మరికొన్ని చోట్ల నాట్లు వేసే పనిలో రైతులు నిమగ్నమై ఉన్నారు. ఇటువంటి సమయంలో 24 గంటల పాటు వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వక పోయినట్లయితే తడులు అందక బోర్ల కింద వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉండగా, మరోపక్క సాగు నీరు సరిపడా లేక నాట్లు వేసే పని ముందుకు సాగడం లేదని వాపోతున్నారు.





చైనా ప్రభుత్వం కీలక నిర్ణయం

# విదేశీ పర్యాటకులకు కొవిడ్ క్వారంటైన్‌తో పనిలేదు

**చైనా, డిసెంబరు 27:** చైనా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విదేశీ ప్రయాణీకులపై ఉన్న ఆంక్షలు తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. మూడేళ్ల తర్వాత కరోనా నిబంధనలను తొలగించింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులు తప్పనిసరిగా క్వారంటైన్‌లో ఉండాల్సిన అవసరం లేదని అధికారికంగా ప్రకటించింది. జనవరి 8 నుంచి ఇది అమల్లోకి రానుంది. అయితే 48 గంటలకు ముందు చేయించుకున్న కరోనా నెగెటివ్ సర్టిఫికెట్ చూపించాల్సి ఉంటుంది. అలాగే విదేశీయుల ట్రాక్ చేయడాన్ని కూడా నిలిపివేస్తోంది. ఆ దేశంలో జీరో కొవిడ్ విధానానికి వ్యతిరేకంగా నిరసనల తర్వాత ప్రభుత్వం ఈ డెసిషన్ తీసుకుంది. అయితే సరకు దిగుమతికి ఎదురవుతున్న ఇబ్బందుల కారణంగానే ఈ నిర్ణం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, చైనాలో కరోనా విలయతాండవం చేస్తోంది. రోజువారీ కేసులు లక్షల్లో, మరణాలు వేలల్లో నమోదవుతున్నాయి. ఒక్క జెజియాంగ్ ప్రావిన్స్‌లో ఒకేరోజు 10 లక్షల కేసులు నమోదయ్యాయి. ఆస్పత్రులన్నీ కరోనా బాధితులతో నిండిపోయాయి. కంపెనీలు, ఫ్యాక్టరీలు సహా అన్నీ మూసేసే పరిస్థితులు వచ్చాయి. ఉత్పత్తులు కూడా భారీగా తగ్గిపోయినట్లు అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయి. ఆటో మొబైల్ ఇండస్ట్రీలో 15శాతం మేర ఉత్పత్తి తగ్గింది. గత సంవత్సరం డిసెంబర్‌తో పోలిస్తే ఈ సారి 30 అతిపెద్ద నగరాల్లో, 44 శాతం మేర రియల్ ఎస్టేట్ డీలింగ్స్ పడిపోయాయి. బీజింగ్, షాంఘై వంటి టైర్-వన్ నగరాల్లోనూ కరోనా ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఆర్డర్లు లేకపోవడంతో చాలా ఫ్యాక్టరీలు వారాలపాటు మూసివేయాల్సిన పరిస్థితులు చైనాలో కనిపిస్తున్నాయి. నవంబర్ నుంచి రిటైల్ అమ్మకాలు భారీగా తగ్గాయి. ఈ ఆరు నెలల్లోనే రికార్డుస్థాయిలో నిరుద్యోగ శాతం పెరిగింది. ఇక పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్‌లో ప్రయాణించే వారి సంఖ్య ఏకంగా 60 శాతం పడిపోయింది. గ్వాంగ్‌డాంగ్, జెజియాంగ్, షాన్‌డాంగ్ లాంటి ప్రావిన్స్‌ల్లో 60శాతం టెక్స్‌టైల్ కంపెనీలు ఉత్పత్తి నిలిపివేశాయి. ఉద్యోగుల్లో ఎక్కువ మందికి కరోనా సోకడం, కొత్త వాళ్లు ఉద్యోగంలో చేరే పరిస్థితి లేకపోవడంతో, కంపెనీని మూసేసుకోవాల్సిన పరిస్థితి.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 686 of 2022**
HDFC BANK LIMITED ...Applicant
AND
M/s BPR Indglo Industries & Others ...Defendant(s)
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **M/s BPR Indglo Industries,** Plot No. 3B/1, IDA, Pashamailaram, Patancheru, Sangareddy District-502307, Telangana State.E mail ID-bprindglo@gmail.com ...Defendant No.1
2. **Mr. Balaprasad Sriramula,** S/o. S. Ramanaiah, Aged about: 55 years, Occ. Business, H. No. 3-87, Goutham Nagar Colony, Near Hanuman Temple, Patancheru, Sangareddy District-502319, Telangana State. ...Defendant No. 2
3. **Mrs. Durga Sreeramula,** W/o. Mr. S. Balaprasad, Aged about:44 years, Occ. Business, H. No. 3-87, Goutham Nagar Colony, Near Hanuman Temple, Patancheru, Sangareddy District-502319, Telangana State. ...Defendant No. 3, ...Defendants
Please take the summons in the above **O. A. No. 686 of 2022** filed by the Applicant for Recovery of money of **Rs. 28,84,323.43 PS** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Daily, newspaper and posted the matter to **10.02.2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **10.02.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1stfloor, Triveni complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **19th Day of December, 2022.**
(By order of the Court)
**Asst Registrar**
**Debts Recovery Tribunal – II, Hyderabad**



**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 693 of 2022**
HDFC BANK LIMITED ...Applicant
AND
M/s. Sree Annapoorna Caterers and Others ...Defendant(s)
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. Mrs. Vimala Vallabhaneni, W/o. Vallabhaneni Kishore, Age: Major, Occ: Business, LIG – 15/1, Phase – 3, KPHB Colony, Hyderabad - 500085, Telangana State. ...Defendant No. 2
2. Mr. Vallabhaneni Kishore, S/o. Late V. Sudhakar, Age: Major, Occ. Business, LIG – 15/1, Phase – 3, KPHB Colony, Hyderabad – 500085, Telangana State ...Defendant No.3 ...Defendants
Please take the summons in the above **O. A. No. 693 of 2022** filed by the Applicant for Recovery of money of **Rs. 24,84,307.18 PS** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Daily, newspaper and posted the matter to **10.02.2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **10.02.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **19th Day of December, 2022.**
(By order of the Court)
**Asst Registrar**
**Debts Recovery Tribunal – II, Hyderabad**



**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 698 of 2022**
HDFC BANK LIMITED ...Applicant
AND
M/s. Huzaifa Steel Traders and Others ...Defendant(s)
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **M/s. Huzaifa Steel traders, Rep. By its proprietor Mr. Mohd Azher,** D. No. 8-14-25/1, Miralam Tank Road, Tadaban, Bhadurpura, Hyderabad – 500064, Telangana State. azharsareef02@gmail.com ...Defendant No.1
Please take the summons in the above **O. A. No. 698 of 2022** filed by the Applicant for Recovery of money of **Rs. 37,42,602.13 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Daily, newspaper and posted the matter to **10.02.2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **10.02.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1stfloor, Triveni complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **19th Day of December, 2022.**
(By order of the Court)
**Asst Registrar**
**Debts Recovery Tribunal – II, Hyderabad**



**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No.872 of 2022**
HDFC BANK LIMITED ...Applicant
AND
M/S. SV CARTON INDUSTRIES AND OTHERS ...Defendant(s)
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **M/s. SV Carton Industries, Rep. by its Partners,** P No. 36 P, Survey No 62/1/A, Bahadurpally, Dundigal, Gandimaisamma, Hyderabad, Telangana- 500055
E Mail: svcartonindustries@gmail.com
**Also at: M/s. SV Carton Industries Rep. by its Partners,** Plot No 90/G, Phase-1, IDA, Jeedimetla, Hyderabad, Telangana State-500055.E Mail: svcartonindustries@gmail.com -Borrower
2. **Mr. Sulguri Sandeep Reddy** S/o Sulguri Sammi Reddy, Aged: 30 years, Occ: Business, H No:16-249, Rodamestri Nagar, Near Patel High School, Quthbullapur, IDA Jeedimetla, Medchal-Malkajgiri District, Telangana- 500055. **Also at:** Mr. Sulguri Sandeep Reddy S/o Sulguri Sammi Reddy, Aged:30 years,Occ: Business, Plot No:172, HMT Colony, Shapurnagar, Quthbullapur, IDA Jeedimetla, Medchal-Malkajgiri District, Telangana-500055. **-Partner....Defendants**
Please take the summons in the above **O. A. No. 872 of 2022** filed by the Applicant for Recovery of money of **Rs. 33,13,655.53 PS** against you.The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Daily, newspaper and posted the matter to **10.02.2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **10.02.2023 at 10.30a.m.** at Debts Recovery Tribunal–II, 1stfloor, Triveni complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **19th Day of December, 2022.**
(By order of the Court)
**Asst Registrar**
**Debts Recovery Tribunal – II, Hyderabad**

వార్త

నిశ్చలమైన, ప్రశాంతమైన మనస్సే మనిషికి గొప్ప భాగ్యం.

-జాన్ లాసెటర్

-సెయింట్ ఆగస్టిన్

# నష్టాల సాగు ఇంకెన్నాళ్లు?

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాటలేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దంపడుతుంది. కోట్లాది రూపాయలతో ఎన్నోరాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవనవిధానంలో ఆశించిన మార్పు రావడంలేదు. రానున్న ఐదేళ్లలో రైతుల ఆదాయం రెట్టింపుచేస్తామని కేంద్ర పెద్దలు బహిరంగంగానే ప్రకటించి ఐదేళ్లు గడిచిపోయినా రెట్టింపు సంగతి దేవుడెరుగు నష్టాలు పెరిగిపోతున్నాయి. ఎవరెన్ని మాటాడినా, ఇంత చేశామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికి దిగజారిపోతున్నది.కారణాలు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. 'నీ చేతన్ నా చేతన్ వరమడిగిన కుంతిచేతన్, వాసవి చేతన్... అయినా కర్ణుడీల్గె ఆర్గురి చేతన్' అన్నట్లు రైతుల ఈదుస్థితికి ఎంతోమంది మరెన్నో విధాలుగాలతోపాటు ప్రకృతిచేస్తున్న విన్యాసాలు కూడా కారణమవుతున్నాయి. గత దశాబ్దంగా ప్రకృతి రైతుల పట్ల పగబట్టి వ్యవహరిస్తున్నదేమోనని పిస్తున్నది. అయితే అతి వృష్టి, లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతులు అల్లాడి పోతున్నారు. కొన్నిరాష్ట్రాల్లో అతివృష్టికి గురైతే మరికొన్ని రాష్ట్రాల్లో అనావృష్టి గురవుతున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో పరిస్థితి తీవ్ర అనావృష్టి కాగా, మరికొన్ని జిల్లాలు అతివృష్టితో అల్లాడిపోతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం చేతనైనంత చేయూతనిస్తుంది. తోటి మానవులుగా ఎందరో వ్యక్తులు, ఎన్నో స్వచ్ఛందసంస్థలు చేతనైనంత సహాయం చేస్తున్నాయి. కానీ అతివృష్టితో, వరదలతో సర్వం కోల్పోయిన వారిని ఈ సహాయాలు ఎన్నియైనా తాత్కాలిక ఉపశమనం కలిగిస్తాయే తప్ప నష్టాలఊబి నుండి వారిని బయటకు తీసుకురాలేవు. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పట్ల కొంత శ్రద్ధ చూపెడుతున్నారు. రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలు ప్రవేశపెట్టి ఏదో చేయూతనే తపన పడుతున్నారు. రైతులపక్షపాత ప్రభుత్వంగా తమ పాలనను అభివర్ణించే ప్రయత్నం కూడా చేస్తున్నారు.కాని రైతులను దగాచేస్తున్న దళారులను మరికొందరి మోసగాళ్ల పై ఉక్కుపాదం మోపడంలో మాత్రం తెలుగు రాష్ట్రాల అధినేతలు అంతగా సఫలీకృతం కావడం లేదు. రైతులు కావలసింది మాటలు, బాటలు, వాగ్దానాలు కాదు. ఎవరి దయాదాక్షిణ్యాలమీదనో బతకాలని దేశంలో ఏరైతు కోరుకోడు. వారికి న్యాయబద్ధంగా రావలసింది, కావలసింది అందేలా చూడాల్సిన బాధ్యత అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. అందులో పాలకులువైఫల్యం చెందుతున్నారు. ఈ వైఫల్యాలు అన్నదాతల ఆత్మహత్యలకు, వ్యవసాయరంగం కుదేలైపోవడానికి ప్రధాన కారణం. ఈ విషయాన్ని విస్మరించి ఏదేదో చేస్తామని ప్రకటించడం ఎంతవరకు న్యాయమో పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి.మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు, ఎరువులు.అలాగే మొలచిన మొక్కలను చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, పెరుగుదలకు ఉపయోగపడే ఎరువులు అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలు సరసమైన ధరలకుసకాలంలో అందించాలి. ఆ ప్రయత్నం చేస్తున్నట్లు పాలకులు చెప్పుకుంటున్నా వాస్తవపరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. నకిలీ, నాసిరకం విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి. తలతాకట్టుపెట్టి అప్పోసప్పోచేసి మొత్తం పెట్టుబడిపెట్టి శ్రమంతాపడిన తర్వాత కోతకు వచ్చే సమయంలో అవి నాసిరకానివో, నకిలీవో అనితేలితే రైతులు కుప్పకూలిపోతున్నారు. అప్పులచేసే మార్గంలేక, మళ్లీ అప్పు పుట్టక, మరో తోవకానరాక, ఆత్మాభిమానం చంపుకొని అప్పులవాళ్ల ముందు తలవంచుకోలేక అన్నదాతలు ఆత్మార్పణ చేసుకుంటున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు వేలాదిమంది నేలతల్లిని నమ్ముకున్న హాలికులు ఆ భూమిలో ఆత్మాంతరంగా కలిసిపోతున్నారు. రైతులు ఇలా మోసపోకుండా రైతులను దగాచేసే వారిని కట్టడి చేసేందుకు పటిష్టమైన విత్తనచట్టాన్ని తీసుకువస్తామని పాలకులు ఏనాటినుంచో హామీల మీద హామీలు ఇస్తున్నారు. అవి కాగితాలకు, ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. ఈ విషయంలో కేంద్రపెద్దలు ఎందుకు శ్రద్ధ తీసుకోవడం లేదో అర్థంకాదు.ప్రస్తుతం ఉన్నవిత్తన చట్టం రైతులకంటే దళారుల రక్షణకే ఉపయోగపడేలా ఉంది. దీనిని మార్చాలని విత్తనచట్టం రైతులకు కవచంలా ఉండేలా రూపొందించాలని రైతులు చేస్తున్న విజ్ఞప్తులు ఆలకించారని చెప్పలేం. ఏళ్లతరబడి ఆ చట్టం పార్లమెంటులో నిద్రపుచ్చుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. పార్లమెంటు ఆమోదం పొంది చట్టం రూపం దాల్చకుండా ఈ నకిలీ వ్యాపారాన్ని అడ్డుకుంటున్నారనే ప్రచారానికిబలం చేకూరేలా ప్రస్తుత ధోరణులున్నాయి. రైతులకు ఆదాయాన్ని రెట్టింపుచేయకపోయినా కనీసం రైతులకు కొంత మేరకైనా రక్షణకల్పించి ఈ విత్తనమోసాలనుంచి విముక్తి కల్పించాలి.రైతులను ఇలా దగాచేసివారి జీవితాలతో ఆటలాడుతున్న నకిలీ వ్యాపారులను 'దాగాంతివేయ్యాల'ని ప్రయోగించి నిరోధించాలి. రాజకీయాలకు అతీతంగా ఆశ్రితపక్షపాతం లేకుండా కొరడా ఝుళిపించగలిగితే రైతులకు న్యాయం చేసినవారవుతారు.అలాగే ఎరువుల విషయంలోనూ గిట్టుబాటుధర విషయంలోనూ కేంద్రపెద్దలు శ్రద్ధచూపాలి.రైతులకు కొంతలోకొంత మేలు చేసినవారవుతారు. ఇంత పెద్ద జనాభాకు కావలసిన ఆహారోత్పత్తులు చేసే 'చేమట' పుణ్యమనే విషయాన్నిపాలకపెద్దలు విస్మరించరాదు. రైతుల సంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటున్నపాలకులు చట్టాలే వారిని సంహరిస్తుంటే చూస్తుండడం భావ్యంకాదు.

ప్రార్థనకు ముఖ్యమైది హృదయం కాని, కంఠం కాదు.



మహాత్మాగాంధీ

దయగల హృదయం, దీవించే చేతులు అవే మనకు దైవభిక్ష.



స్వామి చిన్మయానంద

# ప్రజావాక్కు



## ప్రక్షాళన అవసరం

నిరుద్యోగం,పేదరికం పెరిగిపోతుండడంతో మనిషి అప్పనంగా లభించే ఆదాయం కొరకు మార్గాలు వెతుక్కుంటున్నాడు. రాజకీయాలను అందుకు ఒక అనుకూలమైన మార్గంగా ఎంచుకుంటున్నారు. దాని బలంతో మానవత్వాన్ని మరిచి హింసను ప్రవృత్తిగా చేసుకొని దోపిడీలకు, దౌర్జన్యాలకు, హత్యలకు తెగబడుతున్నారు.విస్తారంగా లభిస్తున్న మద్యం, మాదకద్రవ్యాలు అతడిని మరింతగా ప్రేరేపిస్తున్నాయి. సుపారీల సంస్కృతికి లోబడిపోతున్నాడు. దానితో అతడు అవినీతిని ఆశ్రయిస్తూ అక్రమ సంబంధాలు నెరుపుకుంటూ అందులోనే వినోదిస్తూ కరడుగట్టిన నేరస్తుడిగా మారిపోతున్నాడు. డబ్బుకోసం ఇతరులనే కాకుండా సొంత కుటుంబ సభ్యుల్ని చంపేందుకు కూడా వెనుకాడడంలేదు. ఇటువంటి క్రూరులపట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించరాదు. వారికి ఉరిశిక్షలు వేయించాలి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

## రైతు సమస్యలకు పరిష్కారం చూపాలి

రాష్ట్రంలో, దేశంలోఅత్యధికంగా ప్రతి రైతు కుటుంబంపై రూ. 2.45 లక్షల అప్పు ఉందంటే రైతు కుటుంబాల దయనీయ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అప్పుల ఊబిలో కూరుకుపోయి బలవన్మరణాలకు పాల్పడుతున్న రైతుల విషాద వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి.70శాతం జనాభా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న రాష్ట్రంలో ఇలాంటి దుస్థితి కొనసాగరాదు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు తక్షణం రాష్ట్రంలో రైతాంగ సమస్యలపై దృష్టిసారించాలి. రైతు సంఘాల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి పరిష్కార మార్గాలు ఆలోచించాలి. సాగునీటి వనరుల సద్వినియోగానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. పోలవరం ప్రాజెక్టుతోసహ అన్ని పెండింగ్ ప్రాజెక్టులు ఒక నిర్దిష్ట గడువులోపు పూర్తి చేసి ప్రతి ఎకరాలకు సాగు నీరు అందించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## సజ్జల వృథ ప్రేలాపనలు!

రుషికొండ అక్రమ తవ్వకాలపై రాష్ట్ర హైకోర్టు కమిటీ వేయడం మంచిదేనని ప్రభుత్వ సలహాదారు సజ్జల వ్యాఖ్యానించడం విడ్డూరంగాఉంది. నిన్నటి వరకు అక్కడకు ఎవరినీ వెళ్లకుండా నిర్బంధాలు విధించారు.కోర్టులో సమర్థించుకుంటూ వాదనలు వినిపించారు. కమిటీ నివేదిక తప్పు పడితేబాధ్యులు ఎవరు? ప్రభుత్వం మరల సుప్రీంకోర్టుకు పోకుండా నివేదికను గౌరవిస్తుందా?ఇలాంటి సున్నిత అంశంపైసలహాదారు తగుదునమ్మా అంటూ మీడియా ముందుకు రావడం ఏమిటి?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## రాయితీల పునరుద్ధరణ అవసరం

రైళ్లలో గతంలో సాధారణ ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని 58 ఏళ్ల నిండిన మహిళలకు 50 శాతం, 60 ఏళ్ల నిండిన పురుషులకు 40శాతం రాయితీలను కల్పిస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి అమలవుతున్న ఈ రాయితీలను కరోనా పుణ్యమాని సీనియర్ సిటిజన్స్ రాయితీలను రైల్వేశాఖ నిలిపివేసింది. తర్వాత అంతటా సాధారణ పరిస్థితులు నెలకొన్నా రాయితీల పునరుద్ధరణ జరగలేదు. ఇక ఈ రాయితీల వల్ల ప్రభుత్వానికి ఎంతో భారమవుతోందని,కాబట్టి ఇకపై ఎటువంటి రాయితీలను ఇవ్వడం కుదరదని రైల్వే మంత్రి చేసిన ప్రకటన సీనియర్ సిటిజన్లకు తీవ్రనిరాశే మిగులుస్తోంది.సీనియర్ సిటిజన్లకు వారి వయస్సు,ఆర్థికపరిస్థితి దృష్ట్యా ఉచిత ప్రయాణం, ఉచిత వైద్య సౌకర్యం, 24గంటలు అంబులెన్స్ సర్వీసులు, ఉచిత నర్సింగ్ వంటి సౌకర్యాలు ప్రవేశపెట్టాలని ఎప్పటినుంచో డిమాండ్ వినిపిస్తోంది.ఈ దిశగా ఇండియన్ ఎయిర్ లైన్స్ విమాన ధరలలో సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీలు ప్రవేశపెట్టింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## విశ్వసనీయత ఎక్కడ?

ముఖ్యమంత్రి నా ప్రభుత్వంలో లంచాలు లేవని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉంది. ఏకంగా మంత్రులపై ఆధారాలతోసహ అవినీతిఆరోపణలువస్తున్నాయి.సదరు మంత్రులు ఆత్మరక్షణలో పడి పొంతనలేని, వితండ వాదనలకు దిగుతున్నారు. మరో వైపు,అంత ఆదర్శపాలన అయితే జి.ఓలను రహస్యంగా ఉంచడం ఎందుకు? రాజ్యాంగ సంస్థ కాగ్ అడిగిన సమాచారం ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి గతంలో వినలేదే? నిత్యం అధికారులు కోర్టు గుమ్మం ఎక్కవలసిన దుస్థితి ఎన్నడూ చూడలేదే? ఇంకా చెప్పాలంటే ప్రభుత్వ ప్రతి నిర్ణయం వెనుక పెద్ద దోపిడీ ఆలోచన ఉంది. అందుకే సొంత పార్టీ వారితో సహ ఎవరూ ఈ ప్రభుత్వాన్ని విశ్వసించడం లేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## నేరాల వైరస్‌కు కళ్లెం వేయలేమా?

సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న గంజాయి స్కాంలకు డ్రగ్స్‌లకుస్త్రీలపై జరుగుతున్న హత్యాచారాలకు కళ్లేమే లేకుండాపోయింది. ప్రతిష్ఠాత్మకమైన హైదరాబాద్ పోలీసు వ్యవస్థకు కట్టడి చేయడం సవాల్‌గా మారింది. సైబర్ నేరగాళ్లను హైదరాబాద్ పట్టణానికి మచ్చ తెస్తున్నారు. చీకటి వ్యాపారస్తులను రాజకీయాలకు అతీతంగా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రేమించుకునే యువతీయువకులలో ఆలోచనా విధానం మారాలి.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# మన ఊరు, మన బడి లక్ష్యాన్ని చేరుకునేదెప్పుడు?

*ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయక వాటిలో సౌకర్యాలు కల్పించకపోవడం మరొకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీలను ప్రభుత్వం నియంత్రణ చేయలేకపోవడం వలన పేదలకు నాణ్యమైన ప్రాథమిక విద్యఅందని ద్రాక్షలాగే రాష్ట్రంలో మిగిలిపోయింది. పేదలకు కనీస నాణ్యమైన ప్రాథమిక విద్యను ప్రభుత్వరంగంలో అందించలేకపోతే ప్రభుత్వం చెబుతున్నట్లుగా రాష్ట్రంలో పెరిగిన సంపదకి జరిగిన అభివృద్ధికి అర్థంఏమి ఉంటుంది. 2020 నీతి ఆయోగ్ ప్రకటించిన సుస్థిరాభివృద్ధి సూచిక డాష్ బోర్డు నివేదిక ప్రకారంగా నాణ్యమైన విద్యను అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో 10వస్థానంలో ఉండటం గమనార్హం.*



డాక్టర్ తిరునహరి శేషు

దేశంలోనూ, రాష్ట్రంలోనూ మానవ వనరుల నాణ్యతను పెంచడానికి గుణాత్మకమైన మార్పును సాధించడానికి సామాజిక అవస్థాపనా నిర్మాణంలో భాగమైన విద్య, ఆరోగ్య రంగాలను ప్రభుత్వాలు బలోపేతంచేయాలి.స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల కాలంలో విద్యాఆరోగ్య రంగాలను బలోపేతం చేయడం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన విధానాలు ప్రత్యేక పథకాలు ఆశించిన స్థాయిలో విజయవంతం కాకపోవడం వలన కోట్లాది పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులోకి రాకపోవటం విచారకరం. విద్యారంగంలో ప్రైవేటీకరణ ప్రారంభమైన తరువాత కార్పొరేట్‌శక్తుల ప్రవేశంతో విద్య అత్యంత ఖరీదైన వస్తువుగా మారుతుంటే మరొకవైపు ప్రభుత్వరంగంలో విద్యావ్యవస్థ ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నానాటికి హీనస్థితిలోకి నెట్టివేయబడుతుంది.విద్యావ్యవస్థలో సమూల మార్పుల కోసం భారత ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెడుతున్న తరుణంలో నాణ్యమైన విద్యను ముఖ్యంగా ప్రాథమిక విద్యను పేదలు అందుకోవాలంటే ప్రభుత్వరంగంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల రూపురేఖలను మార్చాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు చేపట్టాలి.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నాయకత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది. నిధులు,నీళ్లు నియామకాలతోపాటు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయితే కేజి నుండి పిజి వరకు నాణ్యమైన ఉచిత కార్పొరేట్ ఇంగ్లీష్ మీడియం విద్య అందిస్తామని కీలక హామీని ఇచ్చారు. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర ప్రాంతంలో ఏర్పాటు అయిన విద్యాసంస్థలు ఇక్కడ ఏర్పాటు కాలేదు. ప్రాథమిక పాఠశాల నుండి విశ్వవిద్యాలయాల వరకు ఆంధ్ర ప్రాంతంతో పోలిస్తే తెలంగాణ ప్రాంతం వివక్షతకు గురైందనే చెప్పాలి. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంత బిడ్డలు నాణ్యమైన విద్యకు దూరమైనారు కాబట్టే రాష్ట్రంఏర్పాటైన తర్వాత ప్రభుత్వరంగంలో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యావ్యవస్థ సమూల ప్రక్షాళన కావించబడుతుందని ఆశించారు. కానీ నేతల మాటలు, వాగ్దానాలు నీటిమీద రాతలుగానే మిగిలిపోతూ ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయడం కోసం ప్రభుత్వబడులను ప్రభుత్వ విద్యావ్యవస్థలను బలోపేతం చేయడానికి హామీమేరకు కేజి నుండి పిజి వరకు ప్రభుత్వ రంగంలో విద్యను అందచేయడానికి, ప్రభుత్వం చేపట్టిన చర్యలు పెద్దగా ఏమీ లేవనే చెప్పాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో విద్యావిధానం రూపొందించకపోగా ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం ఉన్నత విద్యలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇచ్చి విద్యావ్యవస్థను మరింత దిగజార్చిందనే భావన వ్యక్తం అవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో దరిదాపు 26,065 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 1300 పాఠశాలలో విద్యార్థులు లేరనే సాకుతో మూసివేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా ఈ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను కల్పించడంతో పూర్తిస్థాయిలో బోధన సిబ్బందిని నియమించడంలో ప్రభుత్వం విఫలమైంది. శౌచాలాయాలు,ఫర్నిచర్ బోర్డులు, తాగు నీరు,విద్యుత్ డిజిటల్ సౌకర్యాలు వంటశాలలు, పాఠశాల భవనాల నిర్మాణం లాంటి సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం దృష్టిపెట్టలేదు. కానీ తెలంగాణ రాష్ట్రానికి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించడానికి డ్రాప్ అవుట్స్‌ని తగ్గించడానికి మనబడి నాడు,నేడు కార్యక్రమాన్ని 2019లోనేచేపట్టింది. అదేవిధంగా ఢిల్లీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో తీసుకువచ్చిన సంస్కరణలు సర్వోదయ పాఠశాల ఏర్పాటుతో ఆ రాష్ట్రాలలోని



ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఎదగటం, ఫలితాలు సాధించడంతోపాటు ఎన్రోల్మెంట్ కూడా పెరిగింది అనే విషయాన్ని గమనించాలి. మరొకవైపు కేంద్రప్రభుత్వం కూడా దేశంలోని 14,597ప్రభుత్వపాఠశాలలను ఎంపిక చేసుకొని సౌకర్యాలను మెరుగుపరచడానికి మౌలిక వసతులు కల్పన కోసం 27,360కోట్ల రూపాయల వ్యయంతో పిఎం అనే వినూత్న పథకాన్ని ప్రకటించింది. కానీ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను అధునీకరించడానికి మౌలికవసతుల కల్పనకు 2022-23 రాష్ట్ర బడ్జెట్‌లో మన ఊరు, మనబడి మన బస్తీ మనబడి కార్యక్రమం కింద రూ.7289 కోట్లను కేటాయించింది. ఈ పథకం కింద మొదటిదశలో 9123 పాఠశాలలో చేపట్టే 12 రకాల మౌలిక సదుపాయాల కల్పన కోసం 3417 కోట్ల రూపాయలను కేటాయించింది. కానీ ఇప్పటివరకు కేవలం 1200 పాఠశాలలో మాత్రమే పనులను పూర్తిచేశారు. మన ఊరు, మనబడి పథకం కింద మొదటి దశలో ఎంపిక చేసిన పాఠశాలలోనే పనులను పూర్తి చేయలేకపోయిన ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో సౌకర్యాల కల్పనకు ఎంత సమయం పడుతుందో చెప్పలేని స్థితిలో ప్రభుత్వం ఉంది.ప్రభుత్వ బడ్జెట్‌లో నిధులు కేటాయించినప్పటికీ వాటిని విడుదల చేయడంలో, ఖర్చు చేయడంలో శ్రద్ధ కనపరచకపోవడం వలన పాఠశాలలో సౌకర్యాలు కల్పనకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం పనులను మధ్యలో నిలిపివేసి వెళ్లిపోవడంతో పథకం లక్ష్యం నీరుగారిపోతుంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలలో దుస్థితి అందులో చదువుకుంటున్న విద్యార్థుల పరిస్థితి నానాటికి దుర్భరంగానే మారిపోతుంది. తెలంగాణ రాష్ట్రంలో 2124 పాఠశాలలో మరుగు దొడ్లు అలాగే 11,124 పాఠశాలలో తాగునీరు సౌకర్యాలు లేవు అని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజ్యసభలో నివేదికను సమర్పించారు. బాసర ట్రిపుల్ ఐటిలోని పరిస్థితులు సరూర్‌నగర్ జూనియర్ కళాశాలలో నెలకొన్న పరిస్థితులే రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో ఉన్నాయనేది వాస్తవం. నిబంధనల ప్రకారం ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక టాయిలెట్ ఉండాలి. కానీ సరూర్‌నగర్ జూనియర్ కళాశాలలో 700 మంది విద్యార్థులు ఉంటే ఒకే ఒక టాయిలెట్ ఉన్నటువంటి అధ్వానమైన పరిస్థితులలో తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా మరుగదొడ్ల సౌకర్యం లేకపోవడం వల్ల ఆడపిల్లలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలను మెరుగుపరచడానికి చర్యలు చేపట్టకపోవడం శోచనీయం. బాసర విద్యార్థులు సరూర్‌నగర్ విద్యార్థులు ఉద్యమించిన తరువాతనే ఆయా విద్యాసంస్థలలో సౌకర్యాలు మెరుగైనాయి. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు మౌలిక వసతులుకల్పించే విధంగా పౌర సమాజం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలే కాక ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకపోవడం మరొకపెద్ద సమస్యగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఒకే ఒకసారి టీచర్ రిక్రూట్మెంట్ టెస్ట్ ద్వారా ఎనిమిది వేల ఉపాధ్యాయ నియామకాలు మాత్రమే చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి ముఖ్యంగా పాఠశాల విద్యకునిధులు పెంచడమే కాదు. కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చుచేస్తూ లక్ష్యాలను చేరుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. 2021-22 బడ్జెట్‌లో పాఠశాల విద్యకు 11735 కోట్ల రూపాయలు కేటాయిస్తే 2022-23 బడ్జెట్‌లో ఆ కేటాయింపులను 13,725కోట్లకు పెంచారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగం వాటా 6.2శాతంగానే ఉంది. కాబట్టి రాష్ట్ర బడ్జెట్ ఏర్పాటు చేస్తారు. విద్యారంగానికి 10శాతం నిధులు కేటాయించి ఖర్చు చేసినప్పుడే ఆశించిన వాస్తవిక ఫలితాలు సాధించే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఎనిమిది సంవత్సరాల కాలంలో గురుకుల రెసిడెన్షియల్ విద్యాసంస్థలు ఏర్పాటే పెద్ద విజయంగా ప్రభుత్వం భావిస్తుంది. కానీ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయక వాటిలో సౌకర్యాలు కల్పించకపోవడం మరొకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీలను ప్రభుత్వం నియంత్రణ చేయలేకపోవడం వలన పేదలకు నాణ్యమైన ప్రాథమిక విద్యఅందని ద్రాక్షలాగే రాష్ట్రంలో మిగిలిపోయింది. పేదలకు కనీస నాణ్యమైన ప్రాథమిక విద్యను ప్రభుత్వరంగంలో అందించలేకపోతే ప్రభుత్వం చెబుతున్నట్లుగా రాష్ట్రంలో పెరిగిన సంపదకి జరిగిన అభివృద్ధికి అర్థంఏమి ఉంటుంది. 2020 నీతి ఆయోగ్ ప్రకటించిన సుస్థిరాభివృద్ధి సూచిక డాష్ బోర్డు నివేదిక ప్రకారంగా నాణ్యమైన విద్యను అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో 10వస్థానంలో ఉండటం గమనార్హం. ●

# రష్యా, ఉక్రెయిన్ శాంతిబాట పట్టాలి..


కనుమ ఎల్లారెడ్డి

దాదాపు పది నెలలకుపైగా యుద్ధ వాతావరణంలో రెండు దేశాలు ఉన్నాయి. అయితే రష్యా కాస్త మెత్తబడినట్లుగా కనిపిస్తోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా పర్యటనతో రష్యా ఆలోచనలోపడింది. దౌత్య మార్గాల ద్వారా యుద్ధాన్ని ముగిస్తామని పుతిన్ వ్యాఖ్యానించడం గమనార్హం. ఇప్పటికే రష్యా యుద్ధంలో చాలా నష్టపోయింది. ఇక ఉక్రెయిన్ సంగతి సరేసరి. నష్టపోయిన ప్రాంతాలను మరమ్మతులు చేయడం, రెండు దేశాలకు భారమే. రష్యా ఆర్థిక స్థితిలో ఉన్నా, ఎటొచ్చి ఉక్రెయిన్ పరిస్థితే అగమ్యగోచరం. అందునిమిత్తమే జెలెన్‌స్కీ స్వయంగా అమెరికా వెళ్లి బైడెన్ సంప్రదించి అక్కడ సభలో మాట్లాడి అందరి అభిమానాన్నిపొందాడు. ఉక్రెయిన్‌కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, యుద్ధంలో దెబ్బతిన్న ప్రాంతాలకు మరమ్మతులు, వాటి నిర్వహణకు భారీగా నిధులు ఇవ్వనున్నామని ప్రకటించారు. ముఖ్యంగా ఉక్రెయిన్ రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తామని అందునిమిత్తం అమెరికా వారికి ఆయుధాలు సమకూర్చుతుందనేది నగ్న సత్యం. ఉక్రెయిన్ ఇంతవరకు లొంగకపోవడం అమెరికా చేస్తున్న సహాయసహకారాలే ఆ విషయం జెలెన్‌స్కీ అమెరికాలో పర్యటనతో తేటతెల్లం అయింది. అందుకు అమెరికా కూడా ఉక్రెయిన్‌కు భారీ సహాయం అందిస్తానని మాటఇచ్చింది. ఇవన్నీ నిశితంగా గమనించిన రష్యా, ఉక్రెయిన్‌తో యుద్ధం ఇప్పుడిప్పుడే ముగియదు అనుకున్నాడో ఏమో వెంటనే ఆయనలో మానవత్వం నిద్రలేచి యుద్ధాన్ని ముగిస్తానని చెప్పడం, అందుకు దేశాల దౌత్య మార్గాలే శరణ్యమని కీలక ప్రకటన చేశాడు. జెలెన్‌స్కీ అమెరికా కాంగ్రెస్‌లో మాట్లాడిన మాటలు పుతిన్ కళ్లు తెరిపించాయని భావించవచ్చు. నూతన సంవత్సరంలో కూడా అణుదాడులు ఉంటాయని చెప్పి వెంటనే మాట మార్చడం చూస్తుంటే పుతిన్ మెత్తబడినట్లుగా కనిపిస్తోంది. యుద్ధంలో రష్యా సైనికులు నానా బాధలు అనుభవిస్తున్నారు. పడరాని అగచాట్లు పడుతున్నారు. సైనికుల ధీనగాధ వర్ణనాతీతం. ఇది చూసైనా పుతిన్ మనసు మారాలి. ఇప్పుడు అమెరికాతో సంభాషించే అవకాశం రష్యాకు వచ్చింది. యుద్ధం చేయాలనే కోరిక తమకులేదని, మా ఆందోళన, పరిస్థితి అమెరికా కాని పశ్చిమ దేశాలు కాని సరైనరీతిలో అర్థం చేసుకోలేదని అందుకే యుద్ధం ఉధృతమైందని పుతిన్ వ్యాఖ్యానించారు. కనీసం మా మాట వినడానికి కూడా వాళ్లు ఇష్టపడటం లేదని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోన్ తెలిపారు. యుద్ధం వల్ల నష్టం అని మాకు తెలుసు అయినా ఉక్రెయిన్ దేశాల సహాయం ఆర్థించి యుద్ధం ఉధృతం చేసింది. ఇప్పటికీ మేము చర్చలకు సిద్ధంగా ఉన్నామని అయినా ఉక్రెయిన్ వాటి మిత్రపక్షాలు రష్యాను దెబ్బతీయాలని లక్ష్యంతో పనిచేశాయని అందుకే యుద్ధం భీకరంగా తయారైందని రష్యా ఆరోపణ. యుద్ధం ముగింపునకు తాము కిడ్స్‌కోరుకుంటున్నామని ఇదే మాట భారత ప్రధాని నరేంద్రమోడీతో నేను చెప్పానని ఈ సందర్భంగా పుతిన్ వ్యాఖ్యానించారు. రష్యా యుద్ధం ముగించాలంటే దౌత్యమార్గం ద్వారా రెండు దేశాలు అర్థవంతమైన చర్చలు జరపాలి అనే వ్యాఖ్య ద్వారా అమెరికా స్పందించింది. పుతిన్‌తో మాట్లాడేందుకు బైడెన్ సిద్ధంగా ఉన్నారని అమెరికా అధికార ప్రతినిధి కీర్బి వెల్లడించారు. యుద్ధం ఇంతవరకు రావడం రష్యా చేసిన క్రియలే కారణం. రష్యా తేలికగా ఉక్రెయిన్‌ను లొంగదీసుకోవచ్చు అనే మిషతో ఉంది.కాని అందుకు విరుద్ధంగా ఉక్రెయిన్ పోరాడటం రష్యాను ఆలోచనలో పడవేసింది. తరచి చూస్తే ఉక్రెయిన్ ధైర్యమంతా అమెరికానే. అమెరికా అండతోనే అది ముందుకు సాగింది. అమెరికాతో పాటు అనేక దేశాలు ఉక్రెయిన్‌కు అండగా నిలిచాయి. ఉక్రెయిన్ దెబ్బ తిన్నా చాలినన్ని ఆర్థిక సహకారం, అంతేస్థాయిలో ఆయుధాలు అందుకున్నారు. అది గ్రహించే పుతిన్ ఇక యుద్ధం కొనసాగించ కూడదు అని నిర్ణయించుకున్నారు. ఇప్పుడు రష్యా ఒక అడుగు ముందు వేయాలి. యుద్ధానికి ముగింపు దౌత్య మార్గాల ద్వారా సాధ్యమనే విషయాన్ని గ్రహించి అమెరికాతో ఫలవంతమైన చర్చలు జరిపితే సత్ఫలితాలు వస్తాయి. ఇక కొద్ది రోజులలో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న దరిమిలా రష్యా పంతాలు, ఆధిపత్య ధోరణులు విడనాడి శాంతితో అడుగు ముందుకు వేయాలి. అదే రష్యా చేస్తే ఖచ్చితంగా సత్ఫలితాలు ఉంటాయి. రష్యా, ఉక్రెయిన్ పౌరులు కూడా సంతోషిస్తారు. ప్రస్తుత తరుణంలో దేశాలు ఐక్యతతో ఉండాలి. సమస్యలు ఉత్పన్నం కాకూడదు. కలిసికట్టుగా ఉంటేనే మంచిది అని తలంచి రెండు దేశాలు అడుగు ముందుకు వేయాలి. ఇప్పుడు రష్యా నుంచే శాంతి చర్చల మాట వినిపిస్తోంది. కాబట్టి ఉక్రెయిన్ దీనిని అవకాశంగా తీసుకుని చర్చలు ప్రారంభించాలి. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య అమెరికా సహా దేశాలు, ఆ దేశ ప్రజల భద్రత గురించి నిర్ణయాలు తీసుకుంటే మంచిది. రెండు దేశాలు తీవ్రంగా నష్టపోయాయి. రెండు దేశాల సైనికులు కూడా యుద్ధంపట్ల ముభావంగా ఉన్నారు. కనుక కొత్త సంవత్సరంలో విశ్వశాంతికి అడుగుపడుతుందని రష్యా, ఉక్రెయిన్ యుద్ధం పరిసమాప్తి కావడం ప్రపంచ దేశాలకు నూతన సంవత్సరం కానుకగా ఉండాలి. ●

# మాతృభాష పరిరక్షణ ఎన్నికల వాగ్దానమేనా?

ఒబ్బిని సన్యాసిరావు

తమిళనాడులోని సాలెంలో డి.ఎమ్.కె.పార్టీకి చెందిన ఓ 85 ఏళ్ల కార్యకర్త, కేంద్ర ప్రభుత్వం హిందీని తమిళ నాడులో అమలుకి పూనుకున్నందుకు నిరసనగా ఆత్మహత్య చేసుకున్నాడన్న వార్త తమిళ భాషాభిమానులు అప్రతిహతంగా తమ భాషా పరిరక్షణా ఉద్యమంలో భాగంగా కొనసాగిస్తున్న దృఢమైన నిబద్ధత గల నిరసనలకు తార్కాణమని చెప్పవచ్చు. అలాగే తమిళ ప్రజలు భాషని ఎంత పవిత్రంగా ఆరాధిస్తారో, పూజిస్తారో అన్నది ఈ సంఘటన తెలియచేస్తుంది. ఎన్నికల రుతువు ఆగమన వేళ, తాజాగా ఇక్కడ తెలుగుజాతి, తెలుగు ప్రజలు అన్న పదాలు రాజకీయ పక్షాల సభల్లో ప్రతిధ్వనిస్తుంది. ఓ పక్క తెలుగువారి తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడిన రాజకీయ పార్టీ తెలంగాణ పదాన్ని భారత్‌గా మార్చుకున్నా సరే. రాజకీయ పక్షాలన్నీ రకరకాలుగా ప్రచార వాహన సామగ్రి సమకూర్చుకోవడం, రకరకాల నినాదాలు సిద్ధం చేసుకోవడం,నానా విధాల ఎత్తుగడలు ప్రదర్శించడం ఉధృతిగా జరుగుతున్నాయి. అయితే ఏ కోశానా ఈ మొత్తం రాజకీయ పక్షాల్లో తెలుగుజాతి భాషా సంస్కృతుల మనుగడ గురించి గాని, ఉనికి గురించి కాని, వాటి పరిరక్షణ గురించి కాని ఎటువంటి ప్రస్తావన రావడం లేదు. తేటతెల్లంగా మాతృభాష మునిగిపోతున్న దృశ్యాలు కళ్లముందు కదలాడుతున్నా సరే. జాతి గౌరవం గురించి, చరిత్ర గురించి కాని ఇసుమంతైనా స్పృహలేదు. వేదన లేదు. తమ సొంత భాషలో ఘనమైన పుట్టుదెప్పులతో పరస్పర వాగ్బాణాలతో గెలుపు ప్రయోజనాల దిశగా సాగిపోతుంటారు. వర్తమానమంతా రాజకీయ పక్షాల ఆర్థిక నేరారోపణల రుతువుగానే ప్రదర్శించబడుతుంది. సాధారణంగా పాత్రికేయ వృత్తిలో భాగంగా ఎంతో మంది రాజకీయ నాయకులని కులుస్తున్నప్పటికీ, వాళ్లని వెంటాడే దృశ్యం ఏమిటంటే, ఎంతగా రాజకీయ నాయకులు విదేశాలలో నివసించడం జరిగినా, దేశ, దేశాలు చుట్టుముట్టినా, తప్పనిసరిగా ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొని, వాళ్లందరూ తిరిగి తమ స్వదేశాలకు, సొంత ప్రాంతాలకు తిరిగి వచ్చేస్తుంటారని, అలాకాకపోతే ఆ నాయకులు, ప్రజల మధ్య లేక శక్తులు ఉడిగిన వారైపోతుంటారని ఓ పాత్రికేయుడు తన అనుభవాన్ని వివరించడం జరిగింది. ఈ నేపథ్యం దృష్ట్యానైనా పాలకులు తమ సొంత



ప్రాంత జాతిభాషా సంస్కృతుల మనుగడనీ, ఉనికినీ కాపాడవలసిన నైతిక బాధ్యత వహించవలసి ఉంది. ఇటీవల హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఎన్నికలలో హిందుత్వం మీద హిమాచలత్వం గెలిచిందని అక్కడి విశ్లేషకులు నిఖార్సుగా అభిప్రాయపడ్డారు. అక్కడి ప్రజలు తమ ప్రాంత భాషా సంస్కృతులు, వేషభాషలు, ఆహార విహారాలు, పండుగలూ, పబ్బాలు మొదలైన వాటికి ప్రాధాన్యమిచ్చి బయటి వాతావరణ ప్రలోభాలకి లోనుకాకుండా సొంత నేల సంస్కృతికి విలువిచ్చి ఓట్లు వేశారని తెలిసింది. ఈనేపథ్యంలో కూడా తెలుగు పాలకులు తెలుగుజాతి సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉంది. ఇటీవలి కాలంలో భారతీయ నర్సుల విశిష్టమైన సేవలను గుర్తించి తమ దేశానికి ఆహ్వానించిన సందర్భంగా ఫిన్లాండ్ దేశం కుటుంబాలతో ఆ దేశం వలస వెళ్లిన వాళ్లకి, వివిధ సదుపాయాల కల్పనలో భాగంగా పిల్లల పగటి సంరక్షణతోపాటు, అక్కడి స్థానిక భాష నేర్చుకోవడానికి అయ్యే ఖర్చులో సగభాగం భరిస్తుందని చెప్పుకొచ్చారు. ఇలా ప్రతిచోటా, ప్రతి సన్నివేశంతో స్థానికతతోపాటు, జాతి ఆచార వ్యవహారాలతోపాటు భాషా సంస్కృతుల పరిరక్షణలు కూడా మనకి ద్యోతకమవుతున్నాయి. దేశ సాంస్కృతిక విజ్ఞాన వారసత్వ సంపదని పరిచయం చేయడంతోపాటు పునరుద్ధరించాలన్న సంకల్పంతో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కూడా నూతన విద్యా విధానంలో భాగంగా కొత్త కోర్సులు రూపకల్పనచేస్తుంది ఇంగ్లీష్ తోపాటు ఆధునిక భారతీయ భాషల్లో. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఓ తీర్పులో ప్రతీ ఒక్కరి చిన్న చిన్న మూలుగులని కూడా వింటుందని అన్నారు. వ్యక్తి స్వేచ్ఛ, ప్రాథమిక హక్కుల పరిరక్షణలో భాగంగా వ్యక్తి స్వేచ్ఛా హక్కు చాలా విలువైనదని, తోసిపుచ్చడానికి వీలులేదని, మన రాజ్యాంగం గుర్తించిందని కూడా వక్కాణించారు. సాంకేతికంగా చూస్తే ఆర్టిఫిషియల్ మేధస్సుతో గూగుల్, వందకిపైగా భారతీయ భాషలలో ఇంటర్నెట్‌ని కూడా అభివృద్ధి చేస్తున్నది. ఆరంభశూరత్వం అపవాదుని తొలగించుకొని తెలుగు రాష్ట్రాలు, మృగ్యమైపోతున్న తమ మాతృభాషని పరిరక్షించుకోవడం అన్నది నిర్వివాదాంశం. అందుకు అన్ని రాజకీయ పక్షాలు తమతమ ఎన్నికల వాగ్దానాలలో భాగంగా తెలుగు భాషా పరిరక్షణని తప్పనిసరి చేయాలి. ఉద్యమ గాలులు వీస్తూనే ఉన్నాయి. మాటలు మూగబోయి పిడుగులు పడేవరకు తాత్సారం చేయకూడదు. ●

# కరెన్సీ నోట్లపై బాపూజీ బొమ్మను తీసేయండి: గాంధీ ముని మనవడు



న్యూఢిల్లీ, డిసెంబరు 27: ఇటీవలే సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీని ఆరంభించి విడుదల చేసింది. డిన్ని రిటైల్, హోల్‌సేల్ లావాదేవీలకు వినియోగిస్తూ, ప్రయోగాత్మకంగా కొన్ని పట్టణాల్లో పరీక్షిస్తున్నారు. ఈ రూపీపై మహాత్మా గాంధీ ఫోటో లేకపోవడంతో గాంధీ ముని మనవడు తుషార్ అరుణ్ గాంధీ తన అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యంగ్య ధోరణిలో వ్యక్తంచేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ కరెన్సీపై బాపూ బొమ్మ వేయనందుకు ఆర్‌బిఐకి, భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఇప్పుడు దయచేసి ఆయన ఫోటోని పేపర్ కరెన్సీ పైనా తొలగించండి అంటూ ఆయన ట్విట్టర్లో పేర్కొన్నారు. తుషార్ గాంధీ ట్వీట్‌పై కేంద్ర ప్రభుత్వం స్పందిస్తుందో, లేదో చూడాల్సి ఉంది. కానీ ఎక్కువ మంది ట్విట్టర్ యూజర్లు తుషార్ గాంధీకే వ్యతిరేక కామెంట్లు చేయడం గమనించొచ్చు. ఒక్క గాంధీ ఫోటోనే ఎందుకు వేయాలి సర్, ఆ మాటకొస్తే కరెన్సీ నోట్లు, కాయిన్లపై అందరు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలను వేయాల్సివుందేనంటూ ఓ యూజర్ స్పందించాడు. పేపర్ కరెన్సీ వినియోగానికి ప్రత్యామ్నాయంగా డిజిటల్ కరెన్సీని సిబిడిసి పేరుతో ఆర్‌బిఐ తీసుకొచ్చింది. దీని వల్ల ఎన్నో వ్యయాలు ఆదా అవడంతో పాటు, నగదు నిర్వహణ రూపంలో ఉన్న సమస్యలను పరిష్కారం లభించనుంది. ప్రస్తుత వినియోగంలో ఉన్న అన్ని రకాల కరెన్సీ నోట్ల డినామినేషన్లలో ఈ-రూపీ కూడా అందుబాటులోకి రానుంది. ఈ రూపీ వచ్చినా భౌతిక కరెన్సీ నోట్లు కూడా చలామణిలో ఉంటాయి.

# టెన్షన్ పెడుతున్న చైనా - తైవాన్ కీలక నిర్ణయం

తైపీ, డిసెంబరు 27: చైనా నుంచి యుద్ధం, ఆక్రమణ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో తైవాన్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో యేడాది మిలిటరీ సర్వీసును తప్పనిసరి చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీచేసింది. చైనా నుంచి ఏనాటికైనా ఆక్రమణ తప్పదనే భయాందోళనలో ఉండిని ఈ చిన్న ద్వీపదేశం. ఈ నేపథ్యంలో అధ్యక్షురాలు సాయ్ ఇంగ్ - వెన్ స్వయంగా ఈ ప్రకటన చేయడం విశేషం. తైవాన్‌పై చైనా బెదిరింపులు తీవ్రంగా కనిపిస్తున్నాయి. యుద్ధం కావాలని ఎవరూ కోరుకోరు. కానీ, నా టోలి పౌరులాలా, శాంతి ఆకాశం నుంచి ఊడిపడదని గుర్తించాలి అంటూ ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. సరిహద్దులో త్వరగతిన మారుతున్న పరిస్థితుల ఆధారంగా, నాలుగు నెలల మిలిటరీ సర్వీస్ సరిపోదు. అందుకే దానికి ఏడాదికి పొడిగించాలని నిర్ణయించాం. 2024 నుంచి యేడాది మిలిటరీ సర్వీస్ తప్పనిసరి కానుంది. 2005 జనవరి 1వ తేదీ తర్వాత జన్మించిన వాళ్లందరికీ కొత్త కొనసాగింపు వర్తిస్తుందని సామ్ ఇంగ్ వెన్ ప్రకటించారు.



రెండు రోజులు కిందట తైవాన్ సమీపంలో చైనా సైనిక విన్యాసాలు నిర్వహించింది,. వాషింగ్టన్, తైపీలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నాయని, సైనిక విన్యాసాలను చైనా సమర్థించుకుంది కూడా తైవాన్‌లో ఒకప్పుడు యేడాది మిలిటరీ సర్వీస్ నిబంధన ఉండేది. కానీ తర్వాతి కాలంలో దానిని నాలుగు నెలల కాలపరిమితికి కుదించారు. అయితే సరిహద్దులో సైనిక చర్యల ద్వారా చైనా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో డ్రాగన్ కంట్రీ నుంచి ఏనాటికైనా యుద్ధం తప్పదనే భావనలోకి చేరుకుంది తైవాన్. తమను తాము స్వపరిపాలన, ప్రజాస్వామిక దేశంగా తైవాన్ ప్రకటించుకుంది. కానీ తైవాన్ తమ భూభాగానికే చెందుతుందని డ్రాగన్ కంట్రీ ప్రకటించుకుంటూ వస్తోంది. ఈ నేపథ్యంలో తైవాన్‌కు అండగా అమెరికా ప్రకటనలు ఇవ్వడం, అక్కడి ప్రతినిధులు తైవాన్ గడ్డపై పర్యటించడం చైనాకు కోసం తెప్పిస్తోంది. ఈ పరిస్థితులకు తోడు చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఈ మధ్యకాలంలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. తైవాన్ సరిహద్దులో వరుసపెట్టి మిలిటరీ ఆపరేషన్స్ నిర్వహిస్తుండడంతో తరచుగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా తరహాలో చైనా కూడా తమ భభ్బాగంపై దురాక్రమణకు పాల్పడవచ్చనే ఆందోళన వ్యక్తం చేస్తోంది తైవాన్.

# అమెరికాలో 60 దాటిన 'మంచు' మరణాలు



వాషింగ్టన్, డిసెంబర్ 27: వాతావరణంలో నెలకొన్న విపత్కర పరిస్థితుల వల్ల అమెరికా, కెనడాల్లో బాంబు సైక్లోన్ ఏర్పడింది. వేగంగా వీచే చలిగాలులు, భారీగా మంచు కురియడం బాంబు సైక్లోన్ లక్షణాలుగా భావిస్తారు. దాంతో, రహదారులు, భవనాలు, కాలనీలు మంచులో కూరుకుపోతాయి. జనం ఎటూ కదల్లేని స్థితి ఏర్పడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో వాహనాల్లో రహదారులపైకి వెళ్లినవారు మంచులో కూరుకుపోయి మరణిస్తున్న ఘటనలు నమోదవుతున్నాయి. బాంబు సైక్లోన్ వల్ల అమెరికాలో ఇప్పటికే 60మందికిపైగా మరణించారు. కెనడాలోనూ మంచు తుఫాన్ ధాటికి మరణిస్తున్నవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.. అమెరికా, కెనడాలను బాంబు సైక్లోన్ వణికిస్తోంది. అమెరికాలోని పలు రాష్ట్రాల్లో మంచు పేరుకుపోయింది. రహదారులపై వాహనాలు కూడా కనిపించనంతగా మంచు కురుస్తోంది. అమెరికాలోని 48 రాష్ట్రాల్లో మైనస్ డిగ్రీలు నమోదవుతున్నాయి. పలు నగరాల్లో మైనస్ 40 డిగ్రీలకన్నా తక్కువ ఉష్ణోగ్రత నమోదవుతోంది. నప్లెప్‌లో మైనస్ 52, మియామీలో మైనస్ 50 డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోయింది. బఫెల్లో ప్రాంతంలో రోజున్నరపాటు నిరంతరాయంగా మంచు కురిసింది. గంటకు 71 మైళ్ల వేగంతో చలి గాలులు వీయడంతో బీభత్స వాతావరణం నెలకొంది. న్యూయార్క్‌లోని స్నైడర్‌లో 56 అంగుళాలు, వాటర్‌టౌన్‌లో 34 అంగుళాలు, మిషిగన్‌లోని బరగాలో 42 అంగుళాలమేర మంచు కురిసింది. మంచు తుఫాన్ వల్ల అమెరికాలో మృతిచెందినవారి సంఖ్య 60 దాటింది. ఒక్క న్యూయార్క్‌లోనే మృతుల సంఖ్య 28కి చేరింది. పశ్చిమ న్యూయార్క్‌లోని కొన్ని ప్రాంతాలు 8 అడుగులమేర మంచులో కూరుకుపోయాయి. ఏకధాటిగా మంచు కురుస్తుండటంతో జనం రోడ్లమీదికి రాలేకపోతున్నారని న్యూయార్క్ గవర్నర్ తెలిపారు.

**మైనస్ 40 డిగ్రీలకు చేరిన శీతల వాతావరణం**

**కెనడాలోనూ ముదిరిన మంచు తుఫాను**

**పలు ఎయిర్‌పోర్టులు మూసివేత**

**16 వేల విమాన సర్వీసులు రద్దు**

అమెరికాలోని తూర్పు రాష్ట్రాలన్నీ డీప్ ఫ్రిజ్‌లో పెట్టినట్లుగా ఉన్నాయని ఆ దేశ నేషనల్ వెదర్ సర్వీసెస్(ఎన్‌డబ్ల్యుఎస్) పేర్కొంది. అమెరికాలోని పది రాష్ట్రాలకు తుఫాన్ హెచ్చరికలు జారీ చేశారు. వీటిలో మాంటెన్నా, నార్త్ డకోటా, సౌత్ డకోటా, మిన్నెసోట, ఇండియానా, మిషిగాన్, నెబ్రాస్కా, ఐయోవా, విస్కన్సన్, న్యూయార్క్ ఉన్నాయి. అమెరికాలోని 20 కోట్లమందిపై బాంబు సైక్లోన్ ప్రభావం ఉంది. అంటే అమెరికా జనాభాలోని 60 శాతం ప్రజలు దీని ప్రభావంలో ఉన్నారని అర్థం. దాదాపు 15 లక్షలమంది విద్యుత్ సరఫరా లేక ఇబ్బందిపడుతున్నారు. గురువారం నుంచి సోమవారం వరకు 16,000 విమాన సర్వీసులను రద్దు చేశారు. పలు ఎయిర్‌పోర్టులను మూసివేశారు. న్యూయార్క్‌లోని బఫెల్లో ప్రాంతంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. వాహనాల్లో ప్రయాణిస్తున్నవారిపై విపరీతంగా మంచు కురుస్తుండటంతో మృతి చెందిన ఘటనలు నమోదయ్యాయి. విద్యుత్ సబ్‌స్టేషన్లు 18 అడుగుల మంచులో కూరుకుపోవడంతో కరెంట్ సరఫరా నిలిపివేశారు. అమెరికాలోని 12 రాష్ట్రాల్లో మరణాలు నమోదయ్యాయి. బాంబు సైక్లోన్ కెనడాలోనూ బీభత్సం సృష్టిస్తోంది. ఒంటారియో, క్యూబెక్ రాష్ట్రాలో వేలాదిమంది విద్యుత్ సరఫరా లేక చీకట్లో మగ్గుతున్నారు. భారీగా మంచు కురియడంతో వాంకోవర్, టొరొంటో, మాంట్రియల్ ఎయిర్ పోర్టుల్ని మూసివేశారు. సాస్‌కచ్చేవాన్ రాష్ట్రంలో ఉష్ణోగ్రత మైనస్ 50 డిగ్రీలకు పడిపోయింది. బ్రిటీష్ కొలంబియా మొదలుకొని న్యూఫౌండ్‌ల్యాండ్ వరకూ కెనడాలోని మిగతా ప్రాంతాలు కూడా బాంబు సైక్లోన్ ప్రభావంతో గజగజా వణికిపోతున్నాయి.

మంచు తుఫాన్ ధాటికి కెనడాలోనూ ఇప్పటికే కొన్ని మరణాలు నమోదయ్యాయి. కెనడా సమీపంలోని గ్రేట్ లేక్స్ నుంచి మెక్సికో సరిహద్దు సమీపంలోని రియో గ్రాండే వరకూ ఈ బాంబు సైక్లోన్ ప్రభావం చూపుతన్నదని వాతావరణ నిపుణులు తెలిపారు.

# చిరుత పులి దాడి 15 మందికి గాయాలు

డిస్పూర్, డిసెంబరు 27: ఇటీవల కాలంలో నగరలు, పట్టణాల్లో చిరుతపులుల సంచారం పెరిగిపోయింది. తాజాగా అస్సోంలోని జోర్హాట్‌లో ఓ చిరుతపులి దాడులతో ప్రజలను భయాందోళనకు గురిచేసింది. ఈ దాడుల్లో 15 మంది గాయపడగా, వీరిలో ఐదుగురు అటవీశాఖ సిబ్బంది కూడా ఉన్నారు. గత 24 గంటల్లో ఇక్కడి రెయిన్ ఫారెస్ట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఆర్‌ఎఫ్‌ఆర్‌ఐ) నివాసితులతో పాటు పరిసర ప్రాంతాల్లోని మహిళలు, చిన్నారులపై చిరుత దాడి చేసింది. ఈ చిరుతకు సంబంధించిన కొన్ని విడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆర్‌ఎఫ్‌ఆర్‌ఐ క్యాంపస్‌లో సంచరిస్తున్న ఆ చిరుతపులి, కంచె దూకి ఓ వ్యాన్‌పై దాడి చేసింది. ఓ కారులోంచి ఈ విడియోను తీసిన కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. చిరుతదాడిలో ముగ్గురు అటవీ సిబ్బందితో పాటు 13 మంది గాయపడ్డారని జోర్హాట్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ మోహన్ లాల్ మీనా తెలిపారు. గాయపడిన వారందరినీ స్థానిక ఆసుపత్రిలో చేర్చారు. వారు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఎస్పీ తెలిపారు. 'మా బృందం ఆ ప్రాంతానికి చేరుకున్న సమయంలో చిరుతపులి మా ఇద్దరు సిబ్బందిపై దాడి చేసింది. మా రెండవ బృందం కూడా సంఘటనా స్థలానికి చేరుకుంది. మేము పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాము. చిరుతపులిని శాంతింపచేసేందుకు ప్రయత్నిస్తున్నాము. మా మూడు బృందాలు ఇప్పుడు ఇక్కడకు చేరుకున్నాము అని అటవీ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

# బిఎఫ్7 వేరియంట్ తీవ్రత తక్కువే

బెంగళూరు, డిసెంబరు 27: దేశంలో కలవరం రేపుతోన్న బిఎం7 వేరియంట్ తీవ్రత తక్కువగానే ఉన్నప్పటికీ సీనియర్ సిటిజన్లు, చిన్నారులు, గర్భిణులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని కర్ణాటక ఆరోగ్యమంత్రి డాక్టర్ కె.సుధాకర్ విజ్ఞప్తి చేశారు. చైనా, జపాన్, అమెరికా సహా పలు ప్రపంచదేశాల్లో కరోనా కేసులు విజృంభిస్తున్న నేపథ్యంలో కరోనాను ఎదుర్కొనేందుకు సన్నద్ధతలో భాగంగా ఏర్పాటు చేసిన మాక్‌డ్రిల్ కార్యక్రమం సందర్భంగా బెళగావిలో మంత్రి మాట్లాడారు. కరోనా కేసులు పెరిగితే ఎదుర్కొనే అంశంపై సన్నద్ధతలో భాగంగా అన్ని జిల్లాలు, తాలుకాల్లో ఈ మాక్ డ్రిల్స్ నిర్వహించినట్లు తెలిపారు. బిఎఫ్7 వేరియంట్ అనేది ఒమిక్రాన్‌కు ఉపరకం. ఇతర వేరియంట్‌లతో పోలిస్తే దీని వ్యాప్తి రేటు అధికంగా ఉన్నప్పటికీ తీవ్రత కాస్త అధికంగానే ఉన్నట్లు సూచిస్తున్నాయి. నిన్న కర్ణాటకప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయడానికి కారణం కూడా అదే. వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్యంతో ఉన్నవారు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. జనంతో ఎక్కువ రద్దీ ఉండే ప్రాంతాలు, కార్యక్రమాలకు దూరంగా ఉండాలి. ఒకవేళ తప్పనిసరిగా వెళ్లాల్సిన పరిస్థితి వస్తే మాస్కులు ధరించాలి. చిన్నారులు, గర్భిణులూ ఇదే రకమైన జాగ్రత్తలు పాటించాలి అని మంత్రి విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ ప్రయాణికులపై నిఘా ఉంచాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. అంతర్జాతీయ ప్రయాణికులకు తమ రాష్ట్రంలో ఎంట్రీ పాయింట్లు బెంగళూరు, మంగళూరు ఉన్నాయని, అక్కడ గట్టి నిఘా ఉంచామని చెప్పారు. అంతర్జాతీయ ప్రయాణికులపై నిఘా ఉంచడానికి తీసుకున్న చర్యల్ని పరిశీలించేందుకు త్వరలోనే తాను ఆయా ప్రాంతాలకు వెళతానని మంత్రి చెప్పారు. మరోవైపు, పలు దేశాల్లో కొవిడ్ కేసులు విజృంభిస్తుండటంతో కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే అప్రమత్తమైంది. ఇందులో భాగంగా కొవిడ్ కట్టడికి పలు మార్గదర్శకాలు విడుదల చేసింది. అలాగే వృద్ధులు రద్దీ ప్రదేశాల్లో తిరగవద్దని కోరింది. బార్లు, రెస్టారెంట్లు, పబ్‌లలోకి వెళ్లే వారికి రెండు డోసుల వ్యాక్సినేషన్ తప్పనిసరి. సీటింగ్ సామర్థ్యానికి మించి లోపలికి అనుమతించరాదని హెచ్చరించింది. డిసెంబర్ 31న కొత్త సంవత్సర వేడుకల సమయాన్ని రాత్రి 1 గంటలకు కుదించిన విషయం తెలిసిందే.



**అయినప్పటికీ వృద్ధులు, పిల్లల పట్ల జాగ్రత్త**

**హెచ్చరించిన కర్ణాటక ఆరోగ్య మంత్రి డాక్టర్ సుధాకర్**

# పుతిన్ విమర్శకుడు, రష్యన్ కోటీశ్వరుడి అనుమానాస్పద మృతి



న్యూఢిల్లీ, డిసెంబర్ 27: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విమర్శకుడు, కోటీశ్వరుడైన పావెల్ ఆంటనోవ్ అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఒడిషాలోని ఓ త్రీస్టార్ హోటల్ కిటికీలోంచి కిందికి జారి పడిపోవడంతో మరణించినట్లు చెబుతున్నారు. ఇదే హోటల్‌లో వ్లాదిమిర్ బిడెనోవ్ అనే ఆయన స్నేహితుడు కూడా మరణించారు. పావెల్ ఈ నెల 25న మరణించగా, బిడెనోవ్ 22న మరణించారు. పావెల్ తన 65వ జన్మదినోత్సవం జరుపుకునేందుకు ఒడిషాలోని రాయగడకు వచ్చారని తెలుస్తోంది. రాయగడ ఎస్‌పి వివేకానందశర్మ వెల్లడించిన వివరాల ప్రకారం..ఈ హోటల్‌లో ఈ నెల 21న నలుగురు వ్యక్తులు దిగారు. డిసెంబర్ 22న బిడెనోవ్ మరణించారు. పోస్టుమార్టం నివేదికనుబట్టి ఆయన గుండెపోటుతో మరణించారు. ఆయన అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. స్నేహితుడి మరణంతో పావెల్ మానసికంగా కృంగిపోయినట్లు భావిస్తున్నారు. ఈ నెల 25న పావెల్ మరణించారు. అయితే, ఆయన ప్రమాదవశాత్తు కిందపడి మరణించారా..? ఆత్మహత్యకు పాల్పడ్డారా..? అన్నది స్పష్టం కావాల్సి ఉన్నది. మరో అనుమానం కూడా కొందరి నుంచి వ్యక్తమవుతోంది. గతంలో పుతిన్‌ను విమర్శించిన కొందరు ఇలాగే అనుమానాస్పదంగా మృతి చెందారని చెబుతున్నారు. దాంతో, ఆ కోణంలోనూ పావెల్ మరణం గురించి ఆలోచిస్తున్నారు. వీరి మరణాలపై దర్యాప్తు జరుపుతామని ఒడిషా పోలీసులు కూడా తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 156

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,77,459

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్27: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 156 కేసులు నమోదయ్యాయి. మృతి లేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడి న మొత్తం బాధితుల సంఖ్య 4,46,77,459కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,43,342 మంది కోలుకోగా 3421మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,696కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,526కి చేరగా,79,87,957మంది వరకు కోలుకున్నారు. 1,48,415మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,107కి చేరింది.అందులో 67,55,185మంది కోలుకున్నారు.71,551మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,821కి చేరింది.అందులో 40,30,285మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,367కి చేరింది.అందులో 35,56.267 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# మరింత ముదిరిన మహా, కర్ణాటక సరిహద్దు వివాదం




ముంబై, డిసెంబరు 27: మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల మధ్య బార్డర్ వివాదం మరింత ముదురుతోంది. సరిహద్దులో ఉన్న గ్రామాలు తమవంటే తమవే అని ఇరు రాష్ట్రాలు వాదించుకుంటున్న నేపథ్యంలో మంగళవారం మహారాష్ట్ర అసెంబ్లీ కీలక తీర్మానానికి ఆమోద ముద్రవేసింది. కర్ణాటక సరిహద్దుపై మంగళవారం మహారాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తీర్మానం ప్రవేశపెట్టారు. బెల్గాం, బీదర్ సహా మరాఠీ మాట్లాడే 865 గ్రామాల్లోని ప్రతి అంగుళం మహారాష్ట్రకే చెందుతుందని తీర్మానం చేశారు. సిఎం ప్రవేశపెట్టిన ఈ తీర్మానం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. బెల్గాం, కార్వార్, బీదర్, నిపానీ, భాల్కీలోని ప్రతి అంగుళం మహారాష్ట్రలో భాగమని ఇందుకోసం అవసరం అయితే సుప్రీంకోర్టులోనూ పోరాటం చేస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే వచ్చే యేడాది కర్ణాటక అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఇష్యూపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకున్నప్పటికీ, బిజెపి ప్రభుత్వాలు అధికారంలో ఉన్న ఈ రెండు రాష్ట్రాల మధ్య వివాదం మరింత తీవ్రం కావడం రాజకీయంగా దుమారం రేపుతోంది. కాగా సరిహద్దు విషయంలో మహారాష్ట్ర అనవసరంగా వివాదాలు సృష్టిస్తోందని కర్ణాటక సిఎం ఇప్పటికే ఎటాక్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నామని గత వారం కర్ణాటక ప్రభుత్వం కూడా తీర్మానం చేసింది. ఈ నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య ఏర్పడిన సరిహద్దు వివాదం చలికాలంలోనూ రాజకీయ వేడి రాజేస్తోంది. ఈ ఇష్యూ చివరకు ఎటువైపు దారితీస్తుందో అనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

మరోవైపు ఈ వివాదంపై బిజెపి ప్రభుత్వాలను ఇరు రాష్ట్రాల్లోని ప్రతిపక్షాలు కార్నర్ చేస్తున్నాయి.

# బ్రెయిన్ తినే అమీబాతో తొలి మరణం

న్యూఢిల్లీ, డిసెంబరు 27: మాయదారి కరోనా రోగం మళ్లీ ప్రపంచాన్ని భయపెడుతోంది. ఇప్పటికే చాలా దేశాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. ఇదిలా ఉండగా మరో రోగం ప్రజలను భయాందోలనకు గురి చేస్తోంది. మనిషి మెదడుపై నేరుగా ప్రభావం చూపే నెగ్లెరియా ఫోవ్లేరి అనే వ్యాధి ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. అమిబా జాతికి చెందిన ఈ సూక్ష్మజీవి మనిషి మెదడును తినేస్తుంది. ప్రపంచంలోని పలు దేశాల్లో ఇప్పటికే ఈ కేసులు నమోదు కాగా తాజాగా తొలి మరణం సంభవించింది. దక్షిణ కొరియాలో ఈ వ్యాధితో బాధపడుతోన్న ఓ వ్యక్తి మరణించాడు. కొరియా డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ఏజెన్సీ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. థాయిలాండ్ నుంచి తిరిగి వచ్చిన 50యేల్ల కొరియన్ వ్యక్తి ఈ వ్యాధితో బాధ పడుతున్నట్లు గుర్తిం చారు.



దక్షిణ కొరియాలో నమోదైన తొలి నెగ్లెరియా కేసు ఇదే. నాలుగు రోజుల పాటు థాయ్‌లాండ్‌లో ఉన్న తర్వాత ఆ వ్యక్తి డిసెంబర్ 10వ తేదీన కొరియాకు వచ్చాడని, ఆ మరుసటి రోజు ఆసుపత్రిలో చేరాడని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా, ఈ వ్యాధి తొలిసారి 1937లో అమెరికాలో వెలుగులోకి వచ్చింది. సాధారణంగా ఈ అమీబా మంచినీటి సరస్సులు, నదులు, కాలువల్లో నివసిస్తుంటాయి. ఆ నీటిని తాగిన సమయంలో అమీబా శరీరంలోకి ప్రవేశించి మెదడును చేరుకుంటుంది. మెదడును లక్ష్యంగా చేసుకొని ఈ అమీబా అటాక్ చేస్తుంది. ఈ వ్యాధి బారినపడిన వారిలో తొలుత తలనొప్పి, వికారం, వాంతులు వంటి ప్రారంభ లక్షణాలు కనిపిస్తాయి. తర్వాత క్రమేపి జ్వరం, వాంతులు, మెడ గట్టిగా మారడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. శుభ్రమైన నీటిని తాగాలని కొరియా డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ఏజెన్సీ సూచిస్తోంది. ఇదిలా ఉండగా, ఈ మహమ్మారికి సంబంధించిన కేసులు భారత్‌లోనూ నమోదయ్యాయి. అమెరికా, భారత్, థాయ్‌లాండ్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా 2018 నాటికి మొత్తం 381 కేసులు వెలుగులోకి వచ్చాయి. అమెరికాలో అత్యధికంగా 1962 నుంచి 2021 వరకు 154 కేసులు నమోదయ్యాయి. అయితే ఈ వ్యాధి బారినపడిన వారిలో మరణాల రేటు 97 శాతంగా ఉండడం భయాందోళన కలిగించే అంశంగా చెప్పొచ్చు.

# పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదాన్ని తరిమికొడతా

## పిఎం షెహబాజ్ షరీఫ్




ఇస్లామాబాద్, డిసెంబరు 27: పాకిస్తాన్ నుంచి ఉగ్రవాదాన్ని తరిమికొడతామని ఆ దేశ ప్రధాని షెహబాజ్‌షరీఫ్ ప్రకటించారు. పాక్‌లో ఇటీవల ఉగ్రదాడులు పెరిగిపోయిన నేపథ్యంలో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పాక్‌లోని డేరా ఇస్మాయిల్‌ఖాన్ జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదం పెరుగుతోందని, అతి త్వరలోనే దానిని పూర్తిగా అణచివేస్తామని షెహబాజ్ పేర్కొన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా దళాలు కలిసి పనిచేసి దానిని నిర్మూలిస్తాయన్నారు. దేశంలో ఉగ్రవాదం పరిస్థితిపై షరీఫ్ త్వరలో నేషనల్ సెక్యూరిటీ కమిటీ మీటింగ్‌కు పిలుపునిచ్చారు. బన్ను దాడి ఘటనతో తన హృదయం బద్దలైందన్నారు. ఈ కాంపౌండ్‌లోకి చొరబడిన ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయని చెప్పారు. దేశ ఆర్థిక పరిస్థితిపై షరీఫ్ మాట్లాడుతూ ఆర్థిక కష్టాల నుంచి దేశాన్ని బయటపడేయాలని ఫెడరల్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపెక్‌లో భాగంగా నిర్మించిన 50 కిలోమీటర్ల రోడ్డును, చష్మా హైడల్ పవర్ ప్రాజెక్టు వంటి వాటిని ప్రారంభించారు. మరోవైపు షరీఫ్ ప్రభుత్వంపై పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ తీవ్ర విమర్శలు చేశారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని పూర్తిగా నియంత్రించిందన్నారు. లాహోర్‌లోని జమాన్ పార్క్‌లో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తన హయాంలో దేశాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యాటక ప్రాంతంగా మార్చినట్లు ఇమ్రాన్ ప్రకటించారు.

# ఎఐఎడిఎంకె పార్టీ అంతర్గత వ్యవహారాల్లో బిజెపి జోక్యానికి తావు లేదు

చెన్నై, డిసెంబరు 27: ఎఐఎడిఎంకె పార్టీ అంతర్గత వ్యవహారాల్లో బిజెపి జోక్యం చేసుకోలేదని పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె. పళనిస్వామి మంగళవారం అన్నారు. చెన్నైలోని ఎఐఎడిఎంకె పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, పార్టీ అధికార ప్రతినిధులు, పార్టీ జిల్లా కార్యదర్శులు, సీనియర్ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ మేరకు సూచించారు. పార్టీ ముఖ్యులతో ఈ సమావేశం దాదాపు గంటకుపైగా నిర్వహించారు. పార్టీపై పళనిస్వామి చేసిన పరిశీలన ఓ సూచన వంటిదని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఎఐఎడిఎంకె పార్టీ జాతీయ పార్టీ బిజెపితో తనకు తానే దూరంగా ఉంటున్నదని మీడియాలో కథనాలు వచ్చిన దృష్ట్యా పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి పళనిస్వామి సూచన ప్రధాన్యత సంతరించుకున్నది. అంతేకాకుండా.. దాదాపు పది రోజుల క్రితం కడలూరులో జరిగిన నిరసన ప్రదర్శనలో సివి షణ్ముగం మాట్లాడుతూ డిఎంకె తన మిత్రపక్షాలను వదిలేసి బిజెపితో జత కడుతున్నదని అన్నారు. ఓ భారీ సదస్సు నిర్వహించే విషయమై పళనిస్వామి మాట్లాడుతూ.. పార్టీ సీనియర్ నాయకులతో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ప్రిసీడియం చైర్మన్ తమిళ్‌మాగన్ హుస్సేన్, పార్టీ సీనియర్ నాయకులు కె.పి.మునుస్వామి, నాథన్ ఆర్.విశ్వనాథన్, దిండిగల్ సి.శ్రీనివాసన్ మాట్లాడారు. అయితే ఈ సమావేశంలో ఇతర అంశాలతోపాటు 2024లో నిర్వహించనున్న లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధమవడం, బూత్‌స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం వీటితోపాటు సామాజిక మాధ్యమాల్లో క్రియాశీలకంగా ఉండాల్సిన ప్రాముఖ్యతపై కూడా చర్చించారు. సమావేశంలో జరిగిన చర్చల గురించి మాజీ మంత్రి, ఆర్గనైజేషన్ కార్యదర్శి డి. జయకుమార్ మీడియాకు వివరించారు. ఈ సమావేశంలో ఎఎంఎంకె ప్రధాన కార్యదర్శి టిటిబి దినకరన్, వి.కె.శశికళ, మాజీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి ఒ. పనీ ర్‌సెల్వం గురుంచి ఎటువంటి చర్చ జరగలేదన్నారు. ఇకపోతే.. ఎన్నికల్లో పొత్తు పెట్టుకొనే అంశం చర్చించడాని కి చాలా సమయముందని, తగిన సమయంలో పార్టీ వాటి గురించి నిర్ణయం తీసుకుంటుందని వారు అన్నారు.

**పార్టీ సమావేశంలో కె. పళనిస్వామి**

# ఎంబిబిఎస్ సీట్లు.. దేశంలో తెలంగాణది అగ్రస్థానం



- బి-కేటగిరిలో స్థానిక విద్యార్థులకు 85 శాతం రిజర్వేషన్
- సిఎం కెసిఆర్ నిర్ణయాలతో ఆరోగ్య తెలంగాణ
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ముఖ్య మంత్రి కె చంద్రశేఖరరావు తీసు కుంటున్న నిర్ణయాల కారణంగా తెలంగాణలోనే ఉంటూ వైద్య విద్యను అభ్యసించేందుకు అవకా శాలు విస్తృతమయ్యాయని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. ఎంబీబీఎస్ సీట్ల విషయంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్యంతోపాటు వైద్యవిద్యను రాష్ట్రంలో మరింత పటిష్టం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు సత్ఫలిస్తున్నాయన్నారు. కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుతోపాటు.. బి-కేటగిరీ సీట్లలో స్థానిక విద్యార్థులకు 85 శాతం రిజర్వేషన్ కల్పించడం.. ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచడం వంటి విప్లవాత్మకమైన చర్యలతో డాక్టర్ కావాలనే తెలంగాణ విద్యార్థుల కలను సుసాధ్యం చేస్తున్నాయన్నారు. చైనా, ఉక్రెయిన్, రష్యా, ఫిలిప్పైన్స్ వంటి దూరదేశాలకు వెళ్లి వ్యయప్రయాసలకోర్చి, పరిచయం లేని భాషల్లో ఎంబీబీఎస్ విద్యను అభ్యసించే కష్టాలు విద్యార్థులకు తప్పుతున్నాయని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాలతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థికభారం నుంచి ఉపశమనం లభిస్తుందన్నారు. తెలంగాణ లోనే ఉంటూ డాక్టర్ విద్యను అభ్యసించేందుకు అవకాశాలు విస్తృతం కాగా.. వైద్య సేవలు మారుమూల జిల్లాల్లోని ప్రజలకు సైతం చేరువ అవుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. ఇక జనాభా ప్రాతిపదికన ఎంబీబీఎస్, పీజీ సీట్ల విషయంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం గొప్ప విషయమన్నారు. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు ఆరోగ్య తెలంగాణ లక్ష్యాన్ని మరింత చేరువ చేస్తున్నాయన్నారు.

## కైకాల, చలపతిరావు

## కుటుంబసభ్యులను పరామర్శించిన టిడిపి అధినేత చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 27:** సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ ఇటీవల కన్ను మూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..



కైకాల సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రబాబు మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లో కైకాల నివాసానికి వెళ్లారు. నవరస నటనా సార్వభౌముడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కైకాల కుటుంబ సభ్యులను పరామర్శించారు. సత్యనారాయణ మృతి బాధాకరమని, ఆయన మృతితో తెలుగు సినీ పరిశ్రమ గొప్ప నటుడిని కోల్పోయిందన్నారు.

సీనియర్ ఎన్టీఆర్‌తో 100కు పైగా సినిమాల్లో నటించడం అరుదైన రికార్డ్ నెలకొల్పారని చెప్పారు. సత్యనారాయణ ప్రతి ఒక్కరికీ స్పూర్తిదాయకమని కొనియాడారు. 1996లో టిడిపి నుంచి ఎంపీగా గెలిచారని గుర్తు చేశారు. కైకాల కుటుంబ సభ్యులకు చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటీవల మృతి చెందిన మరో సీనియర్ నటుడు చలపతిరావు కుటుంబ సభ్యులను కూడా చంద్రబాబు పరామర్శించారు. చలపతిరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. చలపతిరావు కుమారుడు రవిబాబుతో మాట్లాడారు.

## ఇద్దరు పిల్లలను వాగులోకి తోసిన తల్లి

### వారిద్దరు మృతి

**కామారెడ్డి, డిసెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ శివారులోని పెద్దపూల్ కెనాల్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందడం మిస్టరీగా మారింది. పిల్లల తల్లి వీరిద్దరినీ నీటిలో తోసేసినట్లు తెలుస్తోంది. అయితే ఆమె చెబుతున్న వివరాలకు పొంతన లేకపోవడంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్రలోని ఉద్గీర్ పట్టణానికి చెందిన చౌహాన్ మోహన్, అరుణ దంపతులకు యువరాజ్ (4), అనోన్య(6 నెలలు) పిల్లలు ఉన్నారు. అయితే కొంతకాలంగా అరుణ భర్తతో గొడవలు పడుతున్నట్లు సమాచారం. దీనితో నిజామాబాద్ నగర శివారు నాగారంలోని గొల్లగుట్ట తండాలోని తల్లిగారింటి వద్ద ఆమె ఉంటోంది. కాగా అరుణకు ఆమె భర్త ఫోన్‌చేసి వెంటనే ఉద్గీర్‌కు రావాలని చెప్పాడు. దీనితో భర్త వద్దకు వెళతానని అరుణ సోమవారం సాయంత్రం బయలుదేరింది. బాన్సువాడ శివారు ప్రాంతంలో ఉన్న పెద్దపూల్ కెనాల్‌లోకి పిల్లలను విసిరేసింది. స్థానికులు ఈ విషయాన్ని గమనించి వెంటనే వాగులోకి దూకి పిల్లలను బయటకు తీసి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అయితే వారిద్దరూ అప్పటికే మృతి చెందారని డాక్టర్లు ధృవీకరించారు. సమాచారం అందుకున్న డిఎస్పీ జగన్నాథరెడ్డి, సిఐలు మహేందర్‌రెడ్డి ఆసుపత్రికి వెళ్లి దర్యాప్తు చేపట్టారు. తల్లి అరుణను ప్రశ్నించగా నిజామాబాద్ నుంచి ఆటోలో వస్తుండగా డ్రైవర్ తనపై అఘాయిత్యం చేయడానికి ప్రయత్నించాడని, దీనితో పిల్లలను వాగులోకి తోసేసినట్లు చెప్పింది. అయితే అమె చెబుతున్న కథనం సరికాదని పోలీసులు భావిస్తున్నారు. ఈ ప్రాంతంలోని సిసి ఫుటేజీలను పరిశీలించగా ఆటో వెళ్లినట్లు ఎక్కడా దృశ్యాలు నమోదు కాలేదు. దీనితో ఈ ఘటనలో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అరుణ సరిగ్గా సమాధానాలు ఇవ్వలేని స్థితిలో ఉండటంతో వివిధ కోణాల నుంచి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అరుణను మాతాశిశు కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం అనుమానాస్పద మృతి కేసుగా నమోదుచేసి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

- పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డులో జరిగిన అవకతవకలపై న్యాయవిచారణ జరిపించి, ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులు మల్లు రవి, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు వద్ద తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధ్యక్షులు శివసేనారెడ్డి సమరదీక్ష చేపట్టగా వారు మద్దతు తెలిపి, నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలకు హాజరైన అనేక మంది అభ్యర్థులు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం మార్కులు కలిపి, పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు న్యాయం చేయాలని, లేనిపక్షం అభ్యర్థులు చేసే పోరాటాలకు తమ పార్టీ మద్దతు సంపూర్ణంగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం శివసేనారెడ్డి మాట్లాడుతూ మిలటరీకి, వేరే రాష్ట్రాలలో పోలీస్ అభ్యర్థులకు లేని నిబంధనలు తెలంగాణాలో పోలీస్ అవ్వాలనుకునే అభ్యర్థులకు పెట్టి ఇబ్బందులకు గురిచేయటం దారుణమని ధ్వజమెత్తారు. తెలంగాణ పోలీస్ బోర్డు చేసిన తప్పిదం వల్ల లక్షల మంది జీవితాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలు చదువుకుని, అనేక ట్రైనింగ్‌లు తీసుకున్న అభ్యర్థుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ స్టేట్ లెవెల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇచ్చిన తప్పుడు ప్రశ్నల వల్ల దాదాపు లక్షమంది అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందని, ఆ మార్కులు అభ్యర్థులకు కలపాలని హైకోర్టు తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయకపోవటం దారుణమన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్పందించి, హైకోర్టు తీర్పు అమలుచేసి, అభ్యర్థులకు న్యాయం చేసేవరకు తెలంగాణ యూత్ కాంగ్రెస్ పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ఈ సమరదీక్షలో ఉపాధ్యక్షులు ప్రభాకర్, ప్రవల్లికనాయక్, శివకుమార్‌రెడ్డి, వెంకట్, ప్రదీప్, సునిత, దివ్య తదితరులు పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని సమరదీక్షకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

## హైదరాబాద్ శివార్లలో దారుణం

## నగల కోసం వృద్ధురాలి దారుణహత్య

**సరూర్‌నగర్, డిసెంబరు 27, ప్రభాత వార్త:** హైదరాబాద్ శివార్లలో దారుణం జరిగింది. బంగారు, వెండి ఆభరణాల కోసం ఓ వ్యక్తి.. తనకు పరిచయ మున్న ఒక వృద్ధురాలిని దారుణంగా కడతేర్చాడు. సదరు వృద్ధురాలిని ఏకంగా గొడ్డలితో నరికిచంపి ఎటువంటి ఆనవాళ్లు దొరకకుండా ఉండేం దుకు మృతదేహాన్ని ముక్కలు ముక్కలు చేసి కాల్చి బూడిద చేయ డమే కాకుండా దాన్ని డ్రైనేజీలో పారబోసాడు.



వృద్ధురాలు కనిపించ కుండా పోయిన రెండు నెలల తర్వాత ఈ దారుణం బయటపడడం గమనార్హం. నగల కోసం నిందితుడు ఈ ఘాతుకానికి పాల్పడడం స్థానికంగా కలకలం రేపింది. ఈ హత్యోదంతంలో ఓ మహిళ కూడా సహక రించినట్లు తెలిసింది. ఎట్టకేలకు రెండునెలల తర్వాత వృద్ధురాలి అదృశ్యం మిస్టరీ వీడడం గమనార్హం. స్థానికంగా తీవ్ర సంచలనం రేకెత్తించిన ఈ ఘటన రాచకొండ పోలీస్ కమీషనరేట్ కిందకు వచ్చే బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ ఉదంతానికి సంబంధించిన పూర్తి వివరాలు గ్రామస్తుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. బాలాపూర్ గ్రామానికి చెందిన బొర్ర బాలమ్మ (62) హైదరాబాద్ వాటర్ వర్క్స్‌లో బహదూర్‌పురా ఏరియాలో అటెండర్‌గా పని చేసి రెండు సంవత్సరాల క్రితం రిటైర్ అయ్యింది. అయితే బాలాపూర్‌లోనే ఎస్సీ బస్తీలో ఆమె ఇంటి పక్కనే కేశంపేట్ మండలం తొమ్మిదిరేకులకు చెందిన రాములు అనే వ్యక్తి స్వంత ఇంట్లో నివసిస్తూ బాలాపూర్, మల్లాపూర్ వ్యవసాయ బావుల వద్ద కూలీగా పని చేస్తున్నాడు. ఇదిలా ఉండగా గత అక్టోబర్ నెలలో వచ్చిన సూర్యగ్రహణం తర్వాత ఇంటిని శుద్ధి చేయడానికి రాములుతో తెప్పించుకున్న ఆవు పేడతో బాలమ్మ ఇంటిని శుద్ధి కూడా చేసుకుంది. ఆ తర్వాత అక్టోబర్ 27 నుండి బాలమ్మ కనిపించకుండా పోయింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో బాలాపూర్ పిఎస్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు కింద నమోదు చేసుకున్నారు. అయితే రోజులు, వారాలు, దాదాపు రెండు నెలలు గడుస్తున్నా బాలమ్మ ఆచూకీ మాత్రం దొరకలేదు. ఎట్టకేలకు రాములుపై అనుమానంతో పోలీ సులు విచారణ జరిపి సిసి కెమెరాలు పరిశీలించగా బాలాపూర్ ఆర్‌సిఐ రోడ్డులో వెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. దీంతో నిందితుడిని అదుపు లోకి తీసుకొని విచారణ జరపగా ఘోర హత్యోదంతం వెలుగు చూసింది. నిందితుడితోపాటు లలిత అనే మహిళ ఈ హత్యలో పాలుపంచుకున్నట్లు తెలిసింది. బాలమ్మ ధరించిన పాతకాలం బంగారు గుండ్లు, గంటీలు, కమ్మలు.. అదేవిధంగా వెండి వడ్డాణం, కాళ్ల కడియాల కోసం నిందితులు బాలమ్మను మల్లాపూర్ సమీపంలోని వ్యవసాయ బావి వద్ద గొడ్డలితో నరికిచంపడమే కాకుండా ముక్కలు చేసి కాల్చి బూడిదను స్థానిక దేవతల గుట్ట పరిసరాల్లోని కాలనీల డ్రైనేజీల్లో ఆ బూడిదను పారేసారు. అరెస్టు చేసిన నిందితుల వద్ద నుండి వృద్ధురాలి ఆభరణాలను పోలీసులు స్వాధీ నం చేసుకున్నట్లు తెలిసింది. పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో వృద్ధురాలి దారుణహత్య విచారణ జరుగుతున్నది.



బస్‌డిపో వెనుక కాలనీలో నిరుపేదలను కలుసుకుని వివరాలు తెలుసుకుంటున్న చాడ వెంకటరెడ్డి

## పేదల ఇళ్ల నిర్మాణానికి ఆరు లక్షలు కేటాయించాలి

### నిరుపేదలను కలిసిన సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ

**హుస్నాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లోని బస్ డిపో వెనకగల కాలనీలోనూ అలాగే మాజీ ఎంపిపి స్వర్గీయ కోమటి రాజవీరు కాలనీలోనూ సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి అక్కడి ఇళ్లులేని నిరుపేదలను కలుసుకుని వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి నిరుపేదలు తమ బాధలు ఆయనకు విన్నవించుకున్నారు. ఇళ్ల సర్వే విషయంలో అధికారపార్టీ నాయకులు తమకు ఏమీ సంబంధం లేదంటూనే మరోవైపు సర్వే చేస్తున్న అధికారులతో కలిసి తిరగడం పలు అనుమానాలకు తావిస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణం ఖర్చుపై చాడ వెంకటరెడ్డి స్పందిస్తూ 6లక్షల రూపాయలను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

తెలంగాణ సాయుధ పోరాట వీరుడు బద్దం ఎల్లారెడ్డి 44వ వర్థంతి సందర్భంగా చాడ వెంకటరెడ్డి హుస్నాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన పొట్లపల్లి గ్రామ సర్పంచ్ దేవసాని సుశీల భర్త దేవ సాని రాజారెడ్డి కుటుంబాన్ని సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి పరామర్శించి ఓదార్చారు. రాజారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# నాసిరకం భోజనంతో పలువురు విద్యార్థులకు అస్వస్థత

- రాత్రి పూట జెఎన్‌టియు గేటు ముందు ధర్నా
- ప్రిన్సిపాల్ హామీతో విరమణ

**జోగిపేట, చౌటకూరు డిసెంబరు 27, ప్రభాతవార్త:** కొద్దిరోజులుగా నాణ్యత లేని భోజనం పెడుతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని, సోమవారంరాత్రి భోజనం అనంతరం పలువురు విద్యార్థులకు వాంతులు కావడంతో ఆగ్రహించిన విద్యార్థులు రాత్రి పది గంటలకు తీవ్ర చలిలోనే జెఎన్‌టియు క్యాంపస్ బయటకు వచ్చి ధర్నాకు దిగారు. తమకు రెండు వారాలుగా నాణ్యతలేని భోజనం పెడుతున్నారంటూ వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం విషయంలో నాణ్యత పాటించని మెస్ కాంట్రాక్టర్‌ను వెంటనే తొలగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. తమకు క్వాలిటీ లేని భోజనం అందిస్తుండటంతోనే పలువురు విద్యార్థులకు వాంతులు అయి అస్వస్థతకు గురయ్యారని విద్యార్థులు తెలపారు. ప్రిన్సిపాల్ వచ్చి తమకు ఈ విషయంలో హామీ ఇస్తేగాని ధర్నా విరమించేదిలేదని విద్యార్థులు భీష్మించుకు కూర్చున్నారు. ఈ విషయం జెఎన్‌టియు ప్రిన్సిపాల్ నర్సింహాకు సమాచారం అందించటంతో ఆయన ఆ రాత్రి జెఎన్‌టియుకు వచ్చి ధర్నా చేస్తున్న విద్యార్థులను సముదాయించారు. ఇకనుంచి భోజనం విషయంలో ఎలాంటి సమస్య లేకుండా చూస్తామని, అవసరమైతే మెస్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామని విద్యా ర్థులను సముదాయించి, భరోసా ఇవ్వటంతో విద్యార్థులు ధర్నా విరమించారు.



హాస్టల్‌లో విద్యార్థుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్

**మిషన్ భగీరథ నీటివల్లే సమస్య:**

**జెఎన్‌టియు ప్రిన్సిపాల్ నర్సింహా**

హాస్టల్‌లో విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లేదనే విషయం సరైందికాదని, అయితే కొద్దిరోజులుగా తాము మిషన్ భగీరథ నీళ్లను తాగుతున్నామని, ఈ నీటివల్లే విద్యార్థులకు ఈ సమస్య వచ్చి ఉండవచ్చని జెఎన్‌టియు ప్రిన్సిపల్ నర్సింహా తెలిపారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో మెస్ కమిటీ ఉంటుందని, ఇప్పటివరకు భోజనంలో సమస్యలుంటే ఆ కమిటీ వారు తమ దృష్టి తీసుకువస్తారని ఆయన పేర్కొ న్నారు. ఏదిఏమైనప్పటికీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విషయంలో మెస్ కాంట్రాక్టర్‌కు కఠినమైన ఆదేశాలు ఇస్తామని, అందుకు స్పందించకుంటే ఆ కాంట్రాక్టర్‌ను తొలగించేందుకు సిఫారసు చేస్తామని ఆయన తెలిపారు.

**నాణ్యమైన భోజనం అందించాల్సిందే: అందోలు ఆర్డీవో**

జెఎన్‌టియు హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో తలెత్తిన సమస్యపై రాత్రిపూట విద్యార్థులు ధర్నా చేయటంతో మంగళవారం ఉదయమే అందోలు ఇన్‌చార్జి ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ జెఎన్‌టియు సుల్తాన్‌పూర్‌లో విచారణ చేపట్టారు. అన్ని వివరాలను ఆయన విద్యార్థులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో మెస్ కమిటీ సభ్యులనుంచి వివరాలు సేకరించటంతోపాటు హాస్టల్‌లోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మెస్‌లో అందిస్తున్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కొక్కిరాల సురేఖ

## కాంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్ కమిటీల నియామకం

**హాజీపూర్, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతకి ఓటు హక్కు కలిగించే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రమించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పిలుపునిచ్చారు. సోమవారం హాజీపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ బూత్ స్థాయి కమిటీ ఎన్నికల సమావేశంలో సురేఖ పాల్గొని పార్టీ భవిష్యత్తుపై మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ... మరో ఏడాదిలో ఎన్నికల సమర శంఖం పూరించే అవకాశాలు మెండుగా ఉన్నట్లు సంకేతాలు అందుతున్న తరుణంలో పాటుపడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

ఓటు హక్కుపై 18 ఏండ్లు నిండిన యువకులను జాగృతం చేయాలని సూచించారు. 18 ఏండ్లు నిండిన యువకులకు ఓటు హక్కు కల్పించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుకుగా వ్యవహరించాలని కోరారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు పాటుపడాలన్నారు. దీనికోసం గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. హాజీపూర్ మండల కేంద్రం గౌరవ అద్యక్షుడిగా బైరి రాజయ్య, అధ్యక్షుడిగా మల్యాల రాజేశం, ఉపాధ్యక్షులుగా రావుల దుర్గయ్య ప్రధాన కార్యదర్శిగా నరసయ్య, 105వ బూతు అద్యక్షుడిగా ఎల్లయ్య 106వ బూతు అద్యక్షుడిగా మల్యాల తిరుపతి ఎన్నికైనట్లు డీసీసీ అద్యక్షురాలు కొక్కిరాల సురేఖ వెల్లడించారు. హాజీపూర్ మండలంలోని టీకానపల్లి గ్రామ కమిటీ గౌరవ అద్యక్షునిగా బాలమల్లు, అద్యక్షునిగా తవుడు సతీష్, ఉపాద్యక్షుడిగా ఒరుగంటి తులసయ్య ప్రధాన కార్యదర్శిగా పంసలా రవి, 107వ బూతు అద్యక్షుడిగా బి. సత్తయ్య, 108వ బూత్ అద్యక్షుడిగా తవుడు సురేష్ ఎన్నికైనట్లు తెలిపారు.

# ఒకటి, రెండు రోజుల్లో గ్రూప్-2 నోటిఫికేషన్

- 783 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఒకటి, రెండు రోజుల్లో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) శుభవార్తను అందించనుంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కోసం నోటఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఉద్యోగాల్లో కొన్నింటిని గ్రూప్-2లో చేరుస్తూ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో గ్రూప్-2లో పోస్టుల సంఖ్య పెరిగింది. ఈ నేపథ్యంలో 783 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసే అవకాశం ఉంది. ఇప్పటికే గ్రూప్-4 నోటిపికేషన్‌ను 9168 పోస్టులకు జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వివిధ ప్రభుత్వశాఖల్లోని పోస్టుల ఖాళీల కోసం వివిధ నోటిఫికేషన్లను జారీ చేస్తున్న టీఎస్‌పీఎస్‌సీ ఇప్పుడు 783 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-2 నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉంది.

# పోలీసు పోస్టుల భర్తీల్లో ఆరోపణలపై రిక్రూట్‌మెంట్ బోర్డు వివరణ

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు భర్తీలలో భాగంగా అభ్యర్థులకు జరుగుతున్న పిఎంటి, పిఈటి పరీక్షలపై వస్తున్న విమర్శలకు పో లీసు నియామక మండలి మంగళవారం నాడు వివరణ ఇచ్చింది. అర్హత పరీక్షల్లో గెలుపొందిన అభ్యర్థులకు నిబంధనల మేరకు పిఎంటి, పిఈటీ అంశాలలో పరీక్షలు ని ర్వహిస్తున్నామని, ఇవి సాధారణంగానే వున్నాయని, ఎవరూ ఇబ్బందులు పడడం లేదని నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా హైదరా బాద్, సైబరాబాద్, రాచకొండ, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొం, సిద్దిపేట్‌లలో పిఎంటి, పిఈటీ జరుగుతున్నాయని, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్‌లలో ఇవి పూర్తయినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 70 శాతం అభ్యర్థులు పిఎంటి, పిఈటీలలో పాల్గొన్నారని, మిగతా వారికి మరో ఎనిమిది లేదా తొమ్మిది రోజుల్లో వీటిని పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు. కాగా పిఎంటి, పిఈటీ నిర్వహణపై వస్తున్న విమర్శలపై ఆయన వివరణ ఇస్తూ ఇవి సాధారణంగానే వున్నాయని తెలిపారు. గతంలో ఐదు అంశాలలో పోటీలు వుండగా ఇప్పుడు మూడింటికి కుదించామని ఆయన పేర్కొన్నారు. పిఎంటి, పిఈటీ నిర్వహణ కేంద్రాల వద్ద సిసి కెమెరాలుల వున్నాయని, అంతా పారదర్శకంగానే జరుగుతోందని, ఎక్కడా ఎలాంటి అక్రమాలకు తావులేకుండా వుందని ఆయన తెలిపారు. లాంగ్‌జంప్, షార్ట్‌పుట్ అంశాలలో మూడుసార్లు అవకాశం ఇస్తున్నామని, లాంగ్‌జంప్‌లో పురుషులు 83 శాతం, మహిళలు 80 శాతం విజయం సాధిస్తున్నారని, షార్ట్‌పుట్‌లో పురుషులు 93 శాతం, మహిళలు 96 శాతం విజయం సాధిస్తున్నారని ఆయన తెలిపారు. అభ్యర్థుల ఎత్తు కొలతలకు డిజిటల్ పద్ధతి వాడుతుండడం వల్ల ఎవరికి నష్టం లేదని మండ లి ఛైర్మన్ తెలిపారు. మొత్తం మీద పిఎంటి, పిఈటీ పోటీలలో 54 శాతం వరకు ఉత్తీర్ణత సాధిస్తున్నారని, ఇది గతంలో జరిగిన భర్తీలో వున్న 52 శాతానికంటే ఎక్కు వేనని ఆయన తెలిపారు. కాగా భర్తీల సమయంలో కోర్టుల ఆదేశాలను పాటిస్తున్నామని, ఎక్కడా ఉల్లంఘనలు లేదని ఆయన వెల్లడించారు. కోర్టుల ఆదేశాల విషయం లో అభ్యర్థులు తమకు తెలిసిన వారివద్ద వివరాలు తెలుసుకోవాలని, అడ్డగోలుగా ప్రచారం చేసేవారి మాటలను నమ్మవద్దని ఆయన కోరారు. కాగా పిఎంటి, పిఈటీలకు అర్హత సాధించిన గర్భిణీలకు ప్రస్తుతం వీటిని నిర్వహించడం లేదని, కోర్టు ఆదేశాలతో వీరికి రాత పరీక్షలకు అనుమతిస్తున్నామని మండలి ఛైర్మన్ తెలిపారు. అయితే ఈ విషయంలో సదరు మహిళలు నియామక మండలికి ఒక లేఖ అందించాల్సి వుంటుందని, దీని తరువాత రాత పరీక్షల్లో వీరు ఉత్తీర్ణులయితే తుది ఫలితాలు వచ్చిన నెల రోజుల వ్యవధిలో వీరు పిఎంటి, పిఈటీలలో విజయం సాధించాల్సి వుంటుందని, దీని తరువాత వచ్చిన మార్కుల ఆధారంగా ఉద్యోగం లభిస్తుందని ఆయన తెలిపారు. గర్భిణీలు పిఎంటి, పిఈటీలలో ప్రస్తుతం మినహాయింపు పొందేందుకు పోలీసు నియామక మండలికి లేఖ అందించాల్సి వుంటుందని, లేఖలు అందించని వారికి తుది రాత పరీక్షకు అనుమతి ఇవ్వబోమని ఆయన తెలిపారు. కాగా పిఎంటి, పిఈటీ పోటీలలో విజయం సాధించిన అభ్యర్థులకు త్వరలోనే తుది రాత పరీక్షలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

> సాధారణంగానే పిఎంటి, పిఇటి
> 54 శాతానికిపైగా అభ్యర్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారు
> గర్భిణుల ఈవెంట్లను వాయిదా వేసిన బోర్డు

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థిని ఎంపిక

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త :** డిసెంబరు 16 నుండి 19 వరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంచిర్యాల కబడ్డీ అసోసియేషన్ నిర్వహించిన 32వ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ పోటీల్లో లక్షెట్టిపేట గురుకుల విద్యార్థినీ డి. అనూష మంచిర్యాల జిల్లా జట్టు తరపున పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 32వ సబ్ జూనియర్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎం.లలితకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ జట్టు తరపున డి. అనూష ఈ నెల 27 నుండి 31 వరకు జార్ఖండ్‌లో నిర్వహించే జాతీయస్థాయి పోటీలో పాల్గొననున్నట్లు పిఇటి మల్లికామమత తెలిపారు. ఈ విద్యార్థినిని సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి సర్ రోనాల్డ్ రాస్, స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్, రామ్ లక్ష్మణ్, మంచిర్యాల జిల్లా కబడ్డీ అధ్యక్షుడు నడిపెల్లి దివాకర్‌రావు తదితరులు అభినందించారు.



అనూష



మిధానిని సందర్శించి రక్షణరంగ పరికరాలను పరిశీలిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ప్రజాస్వామ్య పరిరక్షణలో పోలీసులది కీలకపాత్ర

- యువ ఐపిఎస్‌ల భేటీలో రాష్ట్రపతి ముర్ము

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య పరిరక్షణలో పోలీసులది కీలకపాత్ర అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. దేశం కోసం పోలీసులు ప్రాణాలు అర్పిస్తున్నారని ఆమె తెలిపారు. నగర శివార్లలోని శివరాంపల్లిలో గల సర్దార్ వల్లభభాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో యువ ఐపిఎస్ అ ధికారులతో ముర్ము మంగళవారం భేటీ అయ్యారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్రపతి అధికారిక కార్యక్రమంలో భాగంగా పోలీసు అకాడమిని సందర్శించి యువ ఐపిఎ స్‌లతో భేటీ అవడం తో పాటు అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ పోలీసులకు నిజాయితీతో పాటు నిరంతరం అప్రమత్తత, సున్నితత్వం అవసరమని అ న్నారు. శాంతి భద్రతలతో పాటు నేరాల నివారణలో పోలీసులు మెరుగైన ఫలితాలను అందుకుంటున్నారని, అయితే సైబర్ నేరాలు పెరిగిపోవడం ఆందోళనకలిగించే వి షయమని ఆమె తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు పోలీసులు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. సమాజంలో బలహీనవర్గాలతో పాటు పీడి తులకు పోలీసులు అండగా వుండాలని రాష్ట్రపతి కోరారు. ఏ విభాగంలో అయినా మహిళల భాగస్వామ్యం సత్ఫలితాలను ఇస్తుందని, అన్ని విభాగాలలో, అన్ని రంగాలలో వారిని ప్రోత్సహించాలని ఆమె కోరారు. ఆజాదీకా అమృతోత్సవ కాలంలో మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో నారీశక్తి కీలక పాత్ర పోషిస్తుందని ము ర్ము తెలిపారు. ఇటీవల మహిళా ఓటర్ల శాతం భారీగా పెరగడం, భారత ప్రజాస్వామ్యం సాధించిన అతిపెద్ద విజయంగా ఆమె అభివర్ణించారు. మహిళలు అన్ని విషయాలలో దృఢంగా మారేందుకు దేశ నాయకత్వం చర్యలు తీసుకుం టోందని, స్త్రీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం, సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తుందని ఆమె అన్నారు. నార్వే, స్వీడన్, డెన్మార్క్, ఇంగ్లాండ్ దేశాలలోని పోలీసు విభాగాల్లో 30 శాతం మంది మహిళలే వున్నారని, ఆ దేశాలు మానవాభివృద్ధి సూచికల్లోనూ మెరుగ్గానే వునా న్నయని ఆమె తెలిపారు. మహిళలకు సాధికారికత కల్పించడం నుంచి అతివలే అభివృద్ధికి నాయకత్వం వహించే దశకు మనం త్వరగా చేరుకుం టున్నామని రాష్ట్రపతి పే ర్కొన్నారు. కొన్ని రంగాలలో ఇప్పటికే ఇది సాధ్యమయ్యిందని, నాయకత్వ స్థానాల్లో మహిళలు వుండడం వల్ల సమాజానికి మరింత మేలు జరుగుతుందని ముర్ము తెలి పారు. మహిళా పోలీసు అధికారుల దుర్భర పరిస్థితుల్లో వున్న తోటి స్త్రీలకు సాయపడాలని ఆమె ఆకాంక్షించారు. అప్పుడే సమాజంలో గొప్ప మార్పు కనిపిస్తుందని ద్రౌ పది ముర్ము తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసైతో పాటు



అకాడమి డైరెక్టర్ ఏ.ఎస్ రాజన్ సహా ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు అకాడమిలో రాష్ట్రపతి ముర్ముకు అధికారులు ఘన స్వాగతం పలికారు. అకాడమిలోని సర్దార్ వల్లభ భాయి పటేల్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి శ్రద్ధాం జలి ఘటించారు.

## తెలంగాణ పేరు ప్రతిష్టలను ఢిల్లీలో చాటిచెప్పిన మౌనిక

అసెంబ్లీలో ఆమెను సత్కరించిన స్పీకర్ పోచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 27:** తెలంగాణ రాష్ట్రానికి చెందినర గిరిజన అమ్మాయి కేతావత్ మౌనిక ఢిల్లీలో తెలంగాణ రాష్ట్రం పేరు ప్రతిష్టలను చాటి చెప్పిందని అసెంబ్లీ స్పీకర్ పోచారం



శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. గుడ్ గవర్నెన్స్‌డే సందర్భంగా పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగిన యూత్ పార్లమెంట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన మౌనిక ప్రసంగించిన విషయం తెలిసిందే. ఆమె మంగళవారం అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. మౌనిక స్వగ్రామం కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని పోచారం గ్రామం. కుటుంబ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె స్పీకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఒక గిరిజన అమ్మాయి చిన్న గ్రామం నుంచి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ప్రసంగించే స్థాయికి ఎదగడం గొప్ప విషయమని పేర్కొన్నారు. యూత్ పార్లమెంట్‌లో ప్రసంగించడానికి దేశ వ్యాప్తంగా ఏడుగురు వ్యక్తులు ఎంపికైతే అందులో తెలంగాణ రాష్ట్రం నుంచి మౌనిక ఒక్కరే ఎంపికయ్యారని తెలిపారు. వివాద రహితుడు,నిస్వార్థుడైన అదర్శ రాజకీయ నాయకుడు వాజ్‌పేయి గురించి మౌనిక మాట్లాడిందన్నారు. మంచి భాషా పరిజ్ఞానంతో మాట్లాడి అందరినీ ఆకట్టుకుందని, మౌనిక భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. మౌనిక విద్యాభ్యాసం ఖర్చుతో పాటు తన సివిల్స్ శిక్షణకు అయ్యే ఖర్చును భరిస్తానని పోచారం చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ సందర్శనకు విచ్చేసిన పంజాబ్ అసెంబ్లీ స్పీకర్ సర్దార్ కుల్తార్ సంగ్ సంధ్యాన్,తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులకు, అధికారులకు మౌనికను పరిచయం చేశారు. ఈ సందర్భంగా మౌనికను సత్కరించి మెమొంటోను అందజేశారు.

## జనవరిలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలు

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలు జరగనున్నాయి. జనవరి మొదటి వారంలో ఈ బదిలీలు ఖాయంగా జరగనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది. ఇందులో భాగంగా దాదాపు 20 నుండి 25 మందికి పైగా ఐఏఎస్‌లకు స్థానచలనం కానుంది. ఈ బదిలీలకు సంబంధించిన కసరత్తు కూడా పూర్తయింది. ప్రస్తుతం ఈ ఫైలు ముఖ్యమంత్రి కార్యాలయం వద్ద పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. రెండేళ్లకు పైబడి పనిచేస్తున్న వారందరికీ బదలీ తప్పదని అంటున్నారు. వీరితో పాటు సుదీర్ఘంగా పని చేస్తున్న కొందరికి స్థాన చలనం ఉండే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పాలనాపరమైన బ చేస్తున్నారు. ఇందులో భాగంగానే కలెక్టర్లు, ముఖ్య కార్యదర్శుల స్థాయిలోనబదిలీలు జరిగే వీలున్నట్లు తెలుస్తోంది. చాలా కాలం తర్వాత ఐఎఎస్‌ల బదిలీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.

### రెండేళ్లకు పైబడిన వారిపై దృష్టి

### ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫైలు

అంతేకాకుండా ఈ సారి చాలా కాలం నుండి ఒకే చోట పనిచేస్తున్న అధికారులకు బదిలీలు తప్పేటట్లు కనిపించడం లేదు. వీరిలో ముఖ్యంగా ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేస్తూ కదలిక లేని పలువురు సీనియర్ల బదిలీలపై కూడా ప్రత్యేక దృష్టిసారించినట్లు సమాచారం. ప్రతీ సారీ ఐఏఎస్‌ల బదిలీలకు సంబంధించి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, కార్యదర్శుల స్థాయిలోనే జరుగుతున్నాయి. పాలనా పరమైన సమస్యలు, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బదిలీలు చేసే ఆలోచనలో కసరత్తు జరుగుతోంది. సమర్థతను దృష్టిలో ఉంచుకుని అటువంటి వారికి పెద్ద పీట వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. పాలనాపరమైన విధానాల ప్రకారం ఐఏఎస్‌లకు మూడేళ్లకు ఒకసారి బదిలీలు జరగడం సర్వసాధారణం. ప్రత్యేక పరిస్థితుల్లో మరికొన్ని బదిలీలు ఎప్పుడైనా చేసే వీలుంటుంది. అయితే తెలంగాణలో పలువురు ఐఏఎస్‌లు ఒకే పోస్టులో ఏళ్ల తరబడి పనిచేస్తున్నా వారికి మాత్రం స్థాన చలనం ఉండడం లేదని పలువురు చెబుతున్నారు. వీరిలో కొందరు ఐఏఎస్‌లు నాలుగేళ్ల కంటే ఎక్కువ కాలం కొన్ని పోస్టుల్లో ఉండిపోయారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో కొందరు ఏ పోస్టులో ఉన్నారో అదే పోస్టుల్లో ఇప్పటికీ కొనసాగుతున్నారు. ఈ సారి బదిలీల్లో కలెక్టర్లతో పాటు, ఇటువంటి వారిని కదిలించే అవకాశాలు ఉన్నట్లు తెలియవచ్చింది.

## పిఆర్ చట్టం ప్రకారం బిల్లుల చెల్లింపునకు అన్‌టైడ్ గ్రాంట్లను వినియోగించుకోవచ్చు

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సంచాలకుడు హనుమంతరావు

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** తెలంగాణ పంచాయతీరాజ్ రాజ్ చట్టం-2018 ప్రకారం గ్రామ పంచాయతీలకు కల్పించిన అధికారల మేరకు సంబంధిత బిల్లుల చెల్లింపునకు అన్‌టైడ్ గ్రాంటులను వినియోగించ్చునని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ సంచాలకులు ఎం. హనుమంతరావు ఒకప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీలను బలోపేతం చేసేందుకు 15వ ఆర్థిక సంఘం నిధులకు సమానంగా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఆర్థిక సంఘం నిదులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలలో ఆలస్యం జరిగినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వాటికి సమానమైన నిధులను గ్రామపంచాయతీలకు రెగ్యులర్‌గా విడుదల చేసినట్లు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేస్తుందని, ఈ నిధులను గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నేరుగా గ్రామపంచాయతీలకు విడుదల చేయదన్నారు. 15వ ఆర్థిక సంఘం నుంచి టైడ్ కాంపోనెంట్‌ను పారిశుధ్యం, తాగునీటి అవసరాలకు వినియోగించవచ్చునన్నారు. అదేవిధంగా అన్‌టైడ్ గ్రాంటులను గ్రామపంచాయతీకి ఉన్న అధికారాల మేరకు ఖర్చు చేయవచ్చునన్నారు. గ్రామపంచాతీలు ఐఎఫ్‌ఎంఐఎస్ పోర్టల్ ద్వారా నిర్దష్ట ఖర్చులను బుక్ చేశాయన్నారు. 15వ ఆర్థిక సంఘం గ్రాంటులు విడుదల అయిన వెంటనే పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపుకు బుక్ చేయాలని అన్ని పంచాయతీలకు సూచించినట్లు తెలిపారు.

## తెలంగాణకు జాతీయ స్థాయిలో పేరొచ్చింది

- అసెంబ్లీని సందర్శించిన పంజాబ్ స్పీకర్ కుల్తార్‌సింగ్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 27:** తెలంగాణ రాష్ట్ర శాసనసభను పంజాబ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సర్దార్ కుల్తార్ సింగ్ సంధ్యాన్ మంగళవారంనాడు సందర్శించారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్పీకర్ సర్దార్ కుల్తార్ సింగ్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ అసెంబ్లీ నిర్వహణ పనితీరుపై పంజాబ్ స్పీకర్‌కు తెలంగాణ స్పీకర్ పోచారం వివరించారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ నిర్వహణ అత్యుత్తమంగా ఉన్నదని, ప్రజా సమస్యలపై చర్చలు అర్థవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను పంజాబ్ బృందానికి వివరించారు. అనంతరం మిడియాతో పంజాబ్ స్పీకర్ కుల్తార్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పటికీ అద్భుతాలు చేస్తున్నదని జాతీయ స్థాయిలో మంచి పేరు వచ్చిందని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు బాగున్నాయని, ఇవి దేశానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ తరఫున పంజాబ్ స్పీకర్‌కు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డి శాలువాతో సత్కరించి మెమొంటోను బహూకరించారు. పంజాబ్ రాష్ట్ర స్పీకర్‌తో పాటుగా ఆ రాష్ట్ర ఎమ్మెల్యే కల్వంత్ సింగ్ పండోరి, మాజీ ఎమ్మెల్యే అమర్‌జీత్‌సింగ్ ఉన్నారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా, అసెంబ్లీ సెక్రటరీ డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు పాల్గొన్నారు.

## కేసుతో సంబంధం లేకుంటే సంబురాలు ఎందుకు?

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై మంత్రి కెటిఆర్ ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 27:** ఎమ్మెల్యేల కొనుగోలు కుట్ర కేసు సిబిఐకి అప్పగిస్తే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సంబరాలు చేసుకున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధ్వజమెత్తారు. కేసులోని స్వామీజీలతో సంబంధం లేదన్నవారు ఇప్పుడు సంబరాలు ఎందుకు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. ఇన్నాళ్లా కలుగులో దాక్కున్న ఎలుకలు మెల్లగా బయటకు వచ్చాయని, దొంగలు తమ నిజమైన రంగులు బయట పెట్టుకుంటున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. సంబంధం లేదని భుజాలు తడుముకున్నోళ్లు దొంగలను భుజాలపై మోస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేలకు ఎర కేసు తమ జేబు సంస్థ సిబిఐకి చిక్కినందునే కిషన్‌రెడ్డి సంబరమా? అని నిలదీశారు. ఒకప్పుడు సిబిఐ అంటే కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్... ఇప్పుడు సెంట్రల్ బిజెపి ఇన్వెస్టిగేషన్‌గా మారిందని విమర్శించారు. దొరికిన ముగ్గురికీ నార్కో అనాలసిస్,లైడిటెక్టర్ పరీక్షలు చేస్తే... బిజెపితో సంబంధాలు బయటపడతాయని,దానికి సిద్ధమేనా అని కెటిఆర్ సవాల్ చేశారు.

## భారీగా పెరిగిన బిఆర్ఎస్ ఆస్తులు

యేడాదిలోనే 5 రెట్లు పెరిగిన ఆదాయం

తాజా ఆస్తుల విలువ రూ.480 కోట్లకు జంప్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 27:** చందాల రూపంలో వివిధ రాజకీయ పార్టీలకు ఆదాయం వస్తుంది. ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలకు ఇబ్బడి ముబ్బడిగా చందాలు రావడం సహజం. పలు రూపాల్లో వచ్చే ఆదాయాల లెక్కలను పార్టీలు... కేంద్ర ఎన్నికల సంఘానికి తెలియజేస్తుంటాయి. తెలంగాణ రాష్ట్ర సమితి(టిఆర్ఎస్) ఇటీవల భారత్ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్)గా మారింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు ఆ పార్టీ ఆస్తులు 66శాతం పెరిగాయి. ఈ మేరకు వార్షిక ఆడిట్ రిపోర్టును కేంద్ర ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ సమర్పించింది. బిఆర్ఎస్ ఆస్తులు 2020-21లో రూ.288.24 కోట్లు ఉండగా ఇప్పుడది రూ.480.75 కోట్లకు పెరిగింది. ఇదే కాలంలో పార్టీ ఆదాయం రూ.37.65 కోట్ల నుంచి రూ.218.11 కోట్లకు పెరిగింది. చందాల రూపంలో వివిధ పార్టీలకు ఆదాయం వస్తుంది. ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలకు ఇబ్బడి ముబ్బడిగా చందాలు రావడం సహజం. పలు రూపాల్లో వచ్చే ఆదాయాల లెక్కలను పార్టీలు...కేంద్ర ఎన్నికల సంఘానికి తెలియచేస్తుంటాయి. కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన 2022 ఆడిట్ రిపోర్టు ప్రకారం బిఆర్ఎస్‌గా మారిన టిఆర్ఎస్ ఆదాయం ఒక్క ఏడాదిలోనే ఐదు రెట్లు కంటే ఎక్కువ పెరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ 2021-22 సంవత్సరంలో ఎలెక్టోరల్ బాండ్ల ద్వారా రూ.153 కోట్లు గడించింది. మరో రూ.40 కోట్లు ఎలెక్టోరల్ ట్రస్ట్ ద్వారా పొందింది. ఇతర ఆదాయాల రూపంలో రూ.16 కోట్లు సమకూరినట్లు తెలిపింది. ఏడాది కాలంలో రూ.27.93 కోట్లు ఖర్చు అయినట్లు వెల్లడించింది. మొత్తంగా రూ.190 కోట్ల నికర ఆదాయం లభించిందని తెలిపింది. గత ఏడాది వీటి కింద(ఈ హెడ్స్)ఎలాంటి ఆదాయం లేదు. సభ్యుల నుంచి వార్షిక ఫీజులు,చందాల రూపంలో వచ్చిన సొమ్ము రూ.16.70 కోట్ల నుంచి రూ.7.54 కోట్లకు పడిపోయింది. విరాళాలు,చందాలు వంటివి ఈ ఏడాది ఏమి రాలేదు. కాగా, 2020-21లో రూ.4.79 కోట్లు, 2022 మార్చి 31న ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ఓపెనింగ్ బ్యాలెన్స్ రూ.307 కోట్లు, ఇది గత సంవత్సరం రూ.292 కోట్లుగా ఉంది. స్టేట్‌మెంట్ ప్రకార 12 నెలలకు మించి షెడ్యూల్డ్ బ్యాంకుల్లో ఉన్న పార్టీ బ్యాలెన్స్ 2021-22లో రూ.451 కోట్లు, ఇది 2020-21లో రూ.256 కోట్లు, ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన టిఆర్ఎస్ ప్లీనరీ సమావేశంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పార్టీకి రూ.1000 కోట్లు ఉన్నాయని జాతీయ రాజకీయాల్లోకి వెళ్లడానికి ఇది సరిపోతుందని అన్నారు.

## నేడు భద్రాద్రి రాముడి సన్నిధికి రాష్ట్రపతి ముర్ము

- భారీ భద్రతావలయం నడుమ పర్యటన
- స్వాగతం పలకనున్న రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని శ్రీసీతారామచంద్ర స్వామి వారిని నేడు భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్ము దర్శించుకోనున్నారు. నేడు ఉదయం హైద్రాబాద్ నుండి ప్రత్యేక విమానంలో ఉదయం 7.50 నిమిషాలకు బయలుదేరి 8.50 నిమిషాలకు రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుండి హెలికాప్టర్ ద్వారా 9.50 నిమిషాలకు బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ పీఎస్‌పీడీ పాఠశాల ప్రాంగణంలో హెలీప్యాడ్ గ్రౌండ్‌కు చేరుకుంటారు. అక్కడ నుండి భారీ కాన్వాయి నడుమ రోడ్డు మార్గాన భద్రాచలం 10 గంటలకు చేరుకుంటారు. 10.15 నిమిషాలకు నుండి 10.30 నిమిషాల వరకు భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో అభివృద్ధి కొరకు ప్రసాద్ పథకం కింద 41.38 కోట్లతో చేపట్టనున్న పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపన చేస్తారు. 10.40 నిమిషాలకు వీరభద్ర ఫంక్షన్‌హాల్‌లో వనవాసీ కళ్యాణ పరిషత్ తెలంగాణ ఏర్పాటు చేసే సమ్మక్క సారలమ్మల జనజాతి పూజారి సమ్మేళనాన్ని ప్రారంభిస్తారు. ఈ పర్యటన సందర్భంగా ఆదివాసీలు సాంస్కృతిక సంప్రదాయాల్లో భాగంగా కొమ్ము నృత్యాలతో రాష్ట్రపతికి స్వాగతం పలకనున్నారు. అనంతరం సుమారు 100 మంది గిరిజన మహిళలతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం కొమురంభీం అసిఫాబాద్, మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలను భద్రాచలం నుండే ప్రారంభిస్తారు. అనంతరం 2.20 గంటలకు హెలికాప్టర్ ద్వారా ములుగు జిల్లా రామప్ప ఆలయాన్ని సందర్శిస్తారు. ఆలయంలో పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధికి, రామేశ్వర ఆలయ పునఃరుద్ధరణకు శంకుస్థాపన చేసి కార్యక్రమాన్ని ముగించుకుని తిరిగి 04.05 నిమిషాలకు హైద్రాబాద్‌కు తిరుగు ప్రయాణ మవుతారు. భద్రాచలంనకు 1965వ సంవత్సరంలో మొట్టమొదటిసారిగా రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ గోదావరి వారధికి ప్రారంభించగా, నీలం సంజీవరెడ్డి శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకోవడం జరిగింది.

రాష్ట్రపతి భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం పర్యటన సందర్భంగా యావత్ జిల్లా యంత్రాంగంతో పాటు రాష్ట్ర దేవాదాయ, రక్షణ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు గత వారం రోజులుగా విధుల్లో నిమగ్నమై ఉన్నారు. సుమారు 2వేల మంది పోలీసు సిబ్బంది, 350 మంది అధికారులు రాష్ట్రపతి పర్యటనలో నిమగ్నమయ్యారు. రాష్ట్రపతి భద్రాచలం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. రాష్ట్రపతికి గవర్నర్‌తో పాటు శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్, రోడ్డు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పొదెం వీరయ్య, రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు తదితరులు స్వాగతం పలకనున్నారు.

## తెలంగాణ బ్రాండ్ విస్తరణకు అందరూ కృషి చేయాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ:కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** తెలంగాణ బ్రాండ్‌ను ముందుకు తీసుకు వెళ్లాలనే ముఖ్యమంత్రి విజన్‌ను ఆదర్శంగా తీసుకుపోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ అన్నారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ కార్మిక ఉపాధి శిక్షణ కింద రిజిస్టర్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ జపాన్ ప్రభుత్వ పథకం స్పెసిఫైడ్ స్కిల్ వర్కర్స్ కింద జపాన్‌లో పనిచేసేందుకు అర్హత ఉన్న నర్సింగ్ ఉద్యోగ అవకాశాలు పొందేందుకు మంగళవారం రాజేంద్రనగర్‌లోని తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థలో ఎంపికైన 25 మంది నర్సింగ్ అభ్యర్థులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను సిఎస్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలలో నర్సింగ్‌కు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.

## ఇడి జెడిగా రోహిత్ బాధ్యతల స్వీకారం

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్ జోన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) జాయింట్ డైరెక్టర్‌గా రోహిత్ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లో మంగళవారం జోనల్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకూ ఈడీ జాయింట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించిన పరుచూరి దినేష్ అడిషనల్ డైరక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పదోన్నతిపై కొచ్చి జోనల్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

## బిజెపిపై అర్ధరహితమైన విమర్శలే కెసిఆర్ అజెండా



### కెసిఆర్ తీసిన ఫాంహౌజ్ ఫైల్స్ సినిమాను సిబిఐకి అప్పగించాలన్న హైకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నాం

### అసమర్థ పాలన కప్పిపుచ్చుకునేందుకు రోజుకో కొత్త నాటకం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణలో తమ అసమర్థ పాలనను కప్పిపుచ్చుకునేందుకు బిజెపిపై బురదజల్లేందుకు కెసిఆర్, కల్వకుంట్ల కుటుంబం కుటిల యత్నాలు చేస్తున్నారని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మునుగోడు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి కెసిఆర్, కథ, స్క్రీన్ ప్లే, డైరక్షన్ ప్రొడ్యుసర్ అంతా తానై తీసిన ఫాంహౌజ్ ఫైల్స్ సినిమా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. రాష్ట్రంలో పాలనను గాలికొదిలేసి, తమ అస్తిత్వాన్ని కాపాడేందుకు ఇతరులపై బురదజల్లేందుకు మొదటి నుంచి కల్వకుంట కుటుంబం పనిచేస్తుందన్నారు.

రాష్ట్రంలో తమకు ప్రత్యామ్యాయంగా ఏ పార్టీ ఎదుగుతున్నా వారి ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు అర్థం లేని, పసలేని విమర్శలు చేయడం బురదజల్లే ప్రయత్నం చేయడం టిఆర్ఎస్ పార్టీ ప్రధాన ఏజెండా మారిందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాల మీద న్యాయస్థానాలు సుమోటోగా కేసులు స్వీకరించి మొట్టికాయలు వేస్తున్న అధికార పార్టీకి, ఆ పార్టీ నాయకులకు చీమ కుట్టినట్లుగా లేదన్నారు. ఫాంహౌజ్ ఫైల్స్ అనే కొత్త సినిమాకు తెర లేపింది కల్వకుంట్ల కుటుంబం అన్నారు. పసలేని కేసు, ఫాల్స్ కేసు అది అన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తే న్యాయస్తానం మొట్టికాయలు వేసిందన్నారు. ఫాంహౌజ్ కేసును సిట్ నుంచి సిబిఐకి బదిలీ చేయాలని న్యాయస్థానం ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

కేసు ప్రాథమిక దర్యాప్తు దశలో ఉన్నప్పుడే వీడియోలు, వివరాలు ముఖ్యమంత్రికి ఎలా చేరాయని కోర్టు ప్రశ్నించారు. కల్పితమైన ఫాంహౌజ్ కేసును న్యాయబద్ధంగా, పారదర్శకంగా దర్యాప్తు జరగడం లేదని ప్రజలు అనుమానించినట్లే, హైకోర్టు కూడా సందేహం వ్యక్తం చేసిందన్నారు. బిజెపిపై తెలంగాణ ప్రజల మనసులో నెగటివ్ అభిప్రాయాన్ని నెలకొల్పేందుకు సొంత పోలీసులతో కెసిఆర్ సిట్ ఏర్పాటు చేశారని, ఆ నలుగురు ఎమ్మెల్యేల ఫోన్‌ను రికవరీ చేయలేదన్నారు. ముఖ్యమంత్రే స్వయంగా మీడియా సమావేశం పెట్టి వీడియోలతో ఏదో పెద్ద ప్రళయం జరిగిందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. కేసులో డబ్బుల సమస్యే లేనప్పుడు ఈడి ఎందుకు విచారిస్తుందని కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్‌లో చేరిన ఒక ఎమ్మెల్యే అన్నారని ప్రస్తావించిన కిషన్‌రెడ్డి, మునుగోడు ఎన్నికల సమయంలో రూ.400 కోట్లుఒక్కో ఎమ్మెల్యేలకు రూ.100కోట్లు అని దుష్ప్రచారం చేయడం నిజం కాదా? అంటూ ప్రశ్నించారు. మీ ఎమ్మెల్యేలు తప్పు చేయకుంటే వారాల తరబడి సిఎం అధికార నిరవాసంలో ఎందుకు బందించారని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి ప్రశ్నించారు.

ఒక రాజకీయ పార్టీ రాజకీయ అంశాల మీద పొరాట చేయాలి, ప్రజాక్షేత్రంలో పోరాటం చేయాలి తప్ప ఇతర పార్టీ మీద బురదజల్లేలా కుట్రలు చేయొద్దన్నారు. తెలంగాణ అమరవీరులు, ప్రజా సంఘాల, సొంత పార్టీ ఎమ్మెల్యేల మీద గౌరవం లేదన్నారు. ఎమ్మెల్యేలకు నటించడానికి మాత్రం అవశాం ఇచ్చిన కెసిఆర్, తీరా నటించిన తరువాత ప్రగతి భవన్ వారిని బంధించారన్నారు.

బిజెపిపై బురదపై చల్లితే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ఇవాళ నీతి, నిజాయితీ, పార్టీ ఫిరాయింపులు సిఎం కెసిఆర్‌కు గుర్తుకు వస్తున్నాయనా? అంటూ ప్రశ్నించారు. కమలంపువ్వు బురద నుంచే పైకి ఎదుగుతుందని, మాకు ఎవరూ అవసరం లేదన్నారు. ఎమ్మెల్యేలు మంచి వాళ్లయితే మేం ఖచ్చితంగా చేర్చుకుంటామన్నారు. పార్టీలను ఖాళీ చేసి ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నది మీరే అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండర్ ప్రకటన
వరంగల్ రీజియన్ యందు 2022-23 సంవత్సరానికి గాను నాన్ ప్లాన్ క్రింద 8 పనులకు ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B), రాష్ట్ర రహదారులు & CRN NIT No.3215/నాన్ ప్లాన్ 2022-23/DCE(R)/EE-R/DEE-4/AEE-1/2022-23, తేది 24.12.2022 ద్వారా దిగువ విధంగా టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. వ.నెం.1), జిల్లా పేరు: జనగాం, పనుల సంఖ్య: 4 (3వ పిలుపు), 2) జనగాం, పనుల సంఖ్య: 2 (1వ పిలుపు), 3 మహబూబాబాద్, పనుల సంఖ్య: 2 (3వ పిలుపు), 2) టెండరుదారుల టెండర్లను https://tenders.telangana.gov.in నుండి 28.12.2022న రా.8.00 గం.ల వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. స్వీకరణకు చివరి తేది: 04.01.2023.
సం/- ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B), రాష్ట్ర రహదారులు & CRN
DIPR.No.2853-DP/CL/Advt/1/2022-23, తేది: 27.12.2022

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
CE(R&B)D&P,LWE,RSW,QC,Admn&RR NIT No.2050/51/2nd Call/CE(D&P,LWE/RSW/QC, Admn&RR)/LWE/EE/DEE/AEE2/2022-23 తేది: 22.12.2022 ప్రకారం 2022-23 సంవత్సరానికి RCPLWEA పథకం క్రింద ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం ద్వారా ఆన్‌లైన్ టెండర్లు ఈ దిగువ పనులకు కోరబడుతున్నవి. 2) జిల్లా ములుగులో (1నం) బ్రిడ్జిపని. తేది: 03.01.2023 సా.4.00 గం.ల వరకు, టెండరుదారులు టెండరు షెడ్యూల్స్‌ను https://tender.telangana.gov.in వద్ద డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సం/-.చీఫ్ ఇంజనీర్ (R&B), D&P,LWE,RSW,QC,Admn & RR
DIPR.No.2835-DP/CL/Advt/1/2022-23 తేదీ:27.12.2022

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘం, సిరిసిల్ల, జిల్లా: రాజన్న సిరిసిల్ల
ఫైల్ నెం.E1/MCS/SS22/2412/2022 గార్బేజ్ ఫ్రీ సిటీ (3) స్టార్ ప్రకటన తేది: 27.12.2022
ఇందుమూలముగా సమస్త పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, సిరిసిల్ల పట్టణములోని ప్రతీ వార్డు నుండి ఇంటింటి చెత్త సేకరణ ఆది కూడా తడి, పొడి మరియు హానికారక చెత్తలుగా వేరు చేయుచూ ప్రతీ వార్డులో పారిశుధ్య నిర్వహణ చేయుచున్నాము. పట్టణములోని ప్రతీ వార్డులోని కమర్షియల్ మరియు పబ్లిక్ స్థలాలలో రోజుకు రెండుమార్లు స్వీపింగ్ చేయుచున్నాము. అలాగే ప్రతీ వార్డులోని నాళాలను శుభ్రపరుచుచున్నాము. ప్రతీ ఇంటి నుండి మరియు వ్యాపార సముదాయాల నుండి సేకరించిన పొడి చెత్తను రీసైక్లింగ్‌కు తరలించడం మరియు తడి చెత్తను కంపోస్ట్‌గా మారుస్తూ సేకరించిన చెత్తను శాస్త్రీయ విధానం ద్వారా ప్రాసెసింగ్ మరియు ట్రీట్మెంట్ చేయడం ద్వారా పట్టణ పరిశుభ్రతలో ముందడుగు వేయుచున్నాము. "స్వచ్ఛ భారత్- స్వచ్ఛ్‌తెలంగాణ" కార్యక్రమము ద్వారా ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు మరియు ప్రజలకు అవసరమైన పబ్లిక్ టాయిలెట్లు అందుబాటులో ఉంచి పట్టణములోని ప్రతీ వార్డును బహిరంగ మల విసర్జన రహిత మరియు చెత్త రహిత వార్డుగా తీర్చిదిద్దుకున్నాము. ఇట్టి కార్యక్రమాల ద్వారా పట్టణం 3 స్టార్‌కి అర్హత సాధించినందున సిరిసిల్ల పట్టణమును (3) స్టార్ రేటింగ్ కలిగిన చెత్త రహిత పట్టణము (Grabage Free City-3 Star) గా ప్రకటించనైనది.
DIPR.No.10566-PP/CL/Advt/1/2022-23 తేది:27.12.2022 సం/-. కమిషనర్, పురపాలక సంఘం, సిరిసిల్ల.

# 'టాప్‌గేర్ ' టెక్నికల్‌గా అద్భుతం

**యంగ్, లవ్‌లీ హీరో ఆది సాయికుమార్ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇపుడు టాప్‌గేర్ వేసి మరో యాక్షన్ థ్రిల్లర్ మూవీతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు.. కె.శశికాంత్ దర్శకత్వంలో కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మాణసారథ్యంలోఈ టాప్‌గేర్ మూవీ తెరకెక్కింది. ఆదిత్య మూవీస్, ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో శ్రీ ధనలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సర్వహంగులతో ఈసినిమానురూపొందించారు.. ఈచిత్రం ఈనెల 30 విడుదల కానుంది.ఈ నేపథ్యంలో బుధవారం ఆది సాయికుమార్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం...**

**ఒకే ఏడాది మూడు సినిమాలు వచ్చాయి.. దీనిపై మీ స్పందన ?**
కరోనా వల్ల అన్ని సినిమాలు ఆలస్యమయ్యాయి.. అందుకే అన్నీ ఒకేసారి వస్తున్నాయి.. ఇక సమ్మర్‌లోపెద్దసినిమాలు రావటంతో డేట్స్ అడ్జస్ట్ అవ్వలేదు..చిన్న సినిమాలకు ప్రసుతతం డేట్స్ దొరకటం కష్టంగా



మారింది.. అందుకే ఈ ఏడాదిలో నా నుంచి మూడు చిత్రాలు వచ్చాయి...

**టాప్‌గేర్ సినిమా కథలో ఏ అంశం నచ్చింది? సినిమాను ఎందుకు ఎంచుకున్నారు?**
టాప్ గేర్‌కథ నాకు బాగా నచ్చింది.. క్యాబ్ డ్రైవర్. అతని జీవితంలో చిన్న సమస్యల . అది పెద్దగా మారటం.. ఒక్కరోజులో ఈ కథ జరుగుతుంది.. మా టీం అందిరకీ ఈ కథ నచ్చింది. అందుకే ఈసినిమాను చేశా..

**టాప్‌గేర్ టైటిల్ ఆసక్తికరంగా ఉంది. ఈ ఆలోచన ఎవరిది?**
టాప్‌గేర్ అనే టైటిల్‌నుముందుగా అనుకోలేదు.. కానీ హీరో క్యారెక్టర్ మాత్రం టాప్ గేర్‌లోనే ఉంటుంది.. హీరో టాప్‌గేర్ వేయాల్సి వస్తుంది.. ఒకసారి టాప్‌గేర్ అని అనుకున్నాం.. చాలా స్టైలిష్‌గా ఉందని ఆ టైటిల్‌ను ఫిక్స్ చేశాం..

**ఈచిత్రం పూర్తిగా సస్పెన్స్ థ్రిల్లర్‌గా సాగుతుందా?**
టాప్ గేర్ అనేది కంప్లీట్ సస్పెన్స్ థ్రిల్లర్ ఏమీ కాదు.. ఒకుర్రాడు తనకు సంబంధం లేని చిక్కుల్లో ఇరుక్కుంటే ఏం అవుతుంది? దాన్నుంచి ఎలా బయటపడతాడు.. అనేది చూపిస్తాం.. ఐడియా కొత్తగా ఉంటే నేను సినిమాలను ఎంచుకుంటాను.. ఐడియా బాగుంటే సగం సినిమా హిట్ అయినట్టే... మిగతాది అంతా స్క్రీన్‌ప్లేలో ఉంటుంది. అయినా జనాలకు ఇపుడు ఏది నచ్చుతుందనేది అంచనా వేయలేకపోతున్నాం.

**పూర్తి మాస్ సినిమాలు చేయాలని అభిమానులు కోరుతుంటారు. మరి ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారా?**
ఇపుడు మాస్ స్టోరీలంటే అర్థం మారింది.. కేజీఎఫ్ సినిమా వచ్చి అంతా మార్చేసింది..అలాంటి సినిమాలే ఇపుడు మాస్‌కు నచ్చుతున్నాయి.. ఇపుడు చేస్తే అలాంటి సినిమానే చేస్తాను. రెగ్యులర్‌కమర్షియల్ చిత్రాలను చేయను.

**కొత్త కథలు, ప్రయోగాలు చేసేందుకు ఆసక్తిగానే ఉన్నారా? ప్రస్తుతం చేస్తున్న సినిమా సంగతులు ఏంటి?**
కొత్త కథ చేయాలని, ప్రయోగాలు చేయాలని ఉంటుంది. ప్రస్తుతం నేను ఒక వెబ్‌సిరీస్ చేస్తున్నాను.. జీ5 కోసం నేనుచేయబోతున్న వెబ్‌సిరీస్‌లో ఎవ్వరూ ఊహించనటువంటి పాత్రను పోషిస్తున్నాను. కానీ నా వద్దకు వచ్చే కథలన్నీ కమర్షియల్ యాంగిల్‌లోనేఉంటాయి.. కానీ నాకు రియలిస్టిక్ సినిమాలు చేయాలని ఉంటుంది.

**భవిష్యత్ సినిమాల గురించి చెప్పండి?**
నేను ప్రస్తుతం లక్కీ మీడియాకు ఓ సినిమా చేస్తున్నాను. జీ5 కోసం చేసిన వెబ్‌సిరీస్ షూటింగ్ అయ్యింది. వచ్చేనెల్లో ప్రమోషన్స్ మొదలుపెడతారు.. సినిమాకు తక్కువ కాకుండా ఉంటుంది. మొదటి సీజన్‌లో ఎనిమిది ఎపిసోడ్స్ ఉంటాయి.

**మీ తండ్రి సినిమాలైనా, పాటల్లో ఏదైనా రీమేక్ చేయాలని అనుకుంటున్నారా?**
నాన్నగారి పాటను రీమేక్ చేయాలని ఉంది.. అసలేంద గుర్తుకురాలేదు. అనే పాటను రీమేక్ చేయాలని ఉంది. కానీ ఆ సిట్యూవేషన్ పడాలి.. అయితే ఆ సాంగ్‌ను రీమేక్ చేస్తే మళ్లీ కృష్ణవంశీగారే తీయాలి

# స్టార్ కపుల్ సంతోషం!



మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్. ఉపాసన జోడీ చూడముచ్చటగా ఉంటుందనే సంగతి తెలిసిందే. ఇపుడు తల్లిదండ్రులు అవ్వబోతున్న నేపథ్యంలో చాలా సంతో షం వారిలో కన్పి స్తోంది. కాగా క్రిస్మస్ సందర్భంగా తీసుకున్న ఈ ఫొటో సోషల్‌మీడియాలో రామ్‌చరణ్ ఉపాసన షేర్ చేసి అభిమానులతో ఆనందాన్ని పంచుకున్నారు.. బ్లాక్ డ్రెస్‌లో కన్పిం చారు.. గర్భిణీలు సాధారణంగా మరిం తగా అందంగా కన్పిస్తారని, ఉపాసన కూడ చాలా అందంగా ఉన్నారంటూ ఫ్యాన్స్ సోషల్‌మీడియాలో మాట్లాడుతూ ఉన్నారు.. కెరీర్ పరంగా చూస్తే రామ్‌చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శక త్వంలో ఓచిత్రం చేస్తున్నారు.

# 'ఖుషి' ఫాన్స్ మళ్లీ సెలబ్రేట్ చేసుకునే అవకాశం: ఎంఎం రత్నం

తెలుగు సినిమా చరిత్రలో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్లలో ఒకటిగా నిలిచిన చిత్రం ఖుషి.. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ , భూమిక చావ్లా జంటగా నటించారు. ఈచిత్రం 2001లో విడుదలైన సంచలన విజయం అందుకుంది.. ఇపుడు ఈచిత్రానిన డిసెంబర్ 31న ప్రపంచ వ్యాప్తంగా భారీగా రీరిలీజ్ చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు. శ్రీ సూర్య మూవీస్ పతాకంపై



ఎంఎం రత్నం నిర్మించారు. ఈచిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు. కాగా రెండు దశాబ్దాల తర్వాత కూడ అదే కొత్త ఆనుభూతినిస్తోంది.. రీ రిలీజ్ కోసం విడుదల చేసిన ఖుషి ప్రత్యే ట్రైలర్ అభిమాను లను రెండు దశాబ్దాల వెనక్కి తీసుకెళ్లింది.. ఈసందర్భంగా ఖుషి జ్ఞాపకాలను నిర్మాత ఎంఎం రత్నం మీడియాతోపంచు కున్నారు. ఇద్దరు వ్యక్తుల ఇగోల చుట్టూ తిరిగే సున్నితమైన కథ అయినప్పటికీ ఖుషి బయటకు మాత్రం ఒక రెగ్యులర్‌రొమాంటిక్ ఫిల్మ్‌గా కన్పిస్తుందన్నారు. ప్రతి ఒక్కరికీ అహం ఉంటుంది.. అది మన ఆలోచనలను నిజాయితీగా వ్యక్తపరచకుండా అవుతుంది.. ఖుషి విడుదలకు ముందే తమ్ముడు , తొలి ప్రేమ, బద్రి వంటి విజయా లతో పవన్‌కల్యాణ్ పెద్దస్టార్‌గా ఉన్నారు.. అయితే దర్శకుడు ఎస్‌జె సూర్య తన ప్రతిభనను ఈసినిమాలో చాలా చక్కగా ఉపయోగించుకున్నా రన్నారు. పవన్‌కల్యాణ్ స్వయంగా కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ సీక్వెన్సులు ఖుషికి ప్రధాన హైలెట్‌గా నిలిచాయన్నారు. వేవీ బలవంతంగా చొప్పించినట్టు ఉండవు అన్నారు. సహజంగా రూపొందించిన యాక్షన్ సన్నివేశాలు సినిమాలో కలిసిపోయాయన్నారు.



# ఫ్యాన్స్‌కు గ్లామర్ ట్రీట్

'పుష్ప' బ్యూటీ శ్రీవల్లిగా పేరొందిన కన్నడ భామ రష్మిక మందన్న బాలీవుడ్‌లో ఓ రేంజ్‌లోదూసుకు పోతోంది..తను నటించిన ప్రతి చిత్రంలో కూడ తన ప్రతిభను నిరూపించుకుంటూనే వస్తోంది.. తాజాగా తన మార్క్‌అందాలతో అభిమానులకు గ్లామర్ ట్రీట్ ఇస్తోందని అన్పిస్తోంది.. తాజాగా కొత్త ఫొటో షూట్ లో ఫ్యాన్స్‌కు పిచ్చెక్కించేస్తోంది.. సోషల్ మీడియాలో ఆమె హవా మామూ లుగా లేదనే టాక్ విన్పిస్తోంది.. నిత్యం సోషల్ మీడియాలో ఫాలోవర్స్‌ను డిజప్పాయింట్ చేయకుండా స్కిన్‌షోతో ఆమె ఫొటో షూట్‌లో అదరగొడు తున్నాయి.. రీసెంట్‌గా బట్టర్‌ఫ్లై డ్రెస్‌లో వవ్వా అన్పించిందనే కామెంట్లు విన్పిస్తున్నాయి.



# కిచ్చా సుదీప్ 'హెబ్బులి' రెడీ

సిఎంబి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎం.మోహన శివకుమార్ సమర్పణలో సి.సుబ్రహ్మణ్యం నిర్మించిన చిత్రం హెబ్బులి.. ఎన్.కృష్ణ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. కిచ్చా సుదీప్ , అమలా పాల్ నటించిన ఈచిత్రం కన్నడలో విడుదలైన ప్రశంసలందుకుంది.. ఈచిత్రం బాక్సాఫీసు వద్ద కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్‌గా విజయం సాధించింది.. ప్రస్తుతం ఈ చిత్రం తెలుగులో డబ్బింగ్ , సెన్సార్ కార్యక్రమాలన్నీ పూర్తిచేసుకుంది.. విడుదలకు సిద్ధమైందని మేకర్స్ తెలిపారు. వి.రవిచం




ద్రన్, పి.రవిశంకర్, కబీర్ దుహన్ సింగ్, గని కిషన్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈసినిమాలో శంకర్, రవికిషన్, సంపత్‌రాజ్ నెగిటివ్ రోల్స్‌లో కన్పిస్తున్నారు.. ఎ.కరుణాకర్ సినిమాటోగ్రఫీ అందించారు.. డబ్బింగ్ , సెన్సార్ పనులను పూర్తిచేసుకుని తెలుగులో ప్రేక్షకులను అలరించేందుకు రాబోతోంది.

# 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో'

విజయవంతమైన చిత్రాలను నిర్మించిన బిగ్ బెన్ సినిమాస్ సంస్థ తన 6వ చిత్రానికి అన్నపూర్ణ ఫొటో స్టూడియో అనే టైటిల్‌న ఖరారుచేశారు. యష్ రంగినేని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో చైతన్యరావ్, లావణ్య హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. చెందుముద్దు ఈచిత్రాన్ని రూపొందిస్తు న్నారు.. గ్రామీణ నేపథ్యంలో సాగే క్రైమ్ కామెడీ చిత్రమిది.. తాజాగా ఈచిత్రం కాన్సెప్ట్ పోస్టర్,




టైటిల్‌ను ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ చేతులమీదుగా విడుదలచేశారు.. అన్నపూర్ణ ఫొటో స్టూడియో అనే టైటిల్ ఆకట్టుకుంటోంది.. ఈసందర్భగా హరీశ్ శంకర్ మాట్లాడారు. ఈచిత్రం 80శాతం బ్యాక్‌డ్రాప్‌తోపాటు క్రైమ్ కామెడీ జానర్ ఆకట్టుకుంటుందని ఊహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు చెందు ముద్దు, హీరో చైతన్యరావ్, హీరోయిన్ లావణ్య మాట్లాడారు.

# 'వీరసింహారెడ్డి' మూవీతో నా కలనెరవేరింది..

**గాడ్ ఆఫ్ మాసన్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం వీరసింహారెడ్డి. వచ్చే ఏడాది జనవరి 12న ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్ని మైత్రీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే అల్బమ్ చార్ట్‌బస్టర్ హిట్ అయ్యింది. టాప్ ఫామ్‌లో ఉన్న థమన్ సంగీతం అందిస్తున్నారు.. తాజాగా థర్డ్‌సింగిల్ విడుదలైన మా బావ మనోభావాలు.. పాట సెన్సేషనల్ సాంగ్ ఆఫ్ ది ఇయర్‌గా అలరిస్తోంది. ఈపాటలో బాలయ్య సరసన చంద్రిక రవి సందడి చేసింది. ఆమె డ్యాన్సులు మాస్‌ను మెస్మరైజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమెతో ఇంటర్వ్యూ విశేషాలు**

**ఈచిత్రంలోని 'మా బాబ మనోభావాలు' పాట విడుదలైన గంటల్లోనే 10 మిలియన్ వ్యూస్‌ను క్రాస్ చేసి బ్లాక్‌బస్టర్ అయ్యింది.. ఈ ఘన విజయం ఎలా అన్పిస్తుంది?**
చాలా ఆనందంగా ఉంది. ఆస్ట్రేలియాలో ఓచిన్న టౌన్‌లోపుట్టాను.. అయతే మా కుటుంబ మూలాలు దక్షిణ భారత దేశంలో ఉన్నాయి. చిన్నప్పటి నుంచి సౌత్ సినిమాలు చూస్తూ పెరిగాను.. నా కెరీర్‌లో ఇంత త్వరగా ఇంత పెద్ద అవకాశం వస్తుందని అనుకోలేదు. బాలకృష్ణగారి సినిమాలో అవకాశం రావటం నా కల నెరవేరినట్టయ్యింది..

**మీరు ఆస్ట్రేలియాలో పెరిగారు కదా.. ఒకసౌత్ కల్చర్‌కి సంబంధించిన పాటకు ఇంత చక్కగా ఎలా పెర్ఫార్మ్‌చేయగలిగారు ?**
ఈవిషయంలో మా పేరెంట్స్‌కు కృతజ్ఞతలు చెప్పుకోవాలి.. ఆస్ట్రేలియాలో పుట్టినప్పటికీ ఇంట్లో సౌత్ ఇండియన్‌కల్చరే ఉండేది.. నాకు మూడేళ్లు ఉన్నప్పుడే భరతనాట్యం, కూచిపూడి, కథక్ లాంటి నృత్యరూపకాలు నేర్పిం చారు. అలాగే వెస్టర్న్ కల్చర్స్‌కు సంబంధించిన డాన్సులు కూడ నేర్చుకున్నాను. మా అమ్మగారు మంచి డ్యాన్సర్,, నాన్నగారు తబలా వాయిస్తారు. ఈ రకంగా సౌత్ ఇండియన్ కల్చర్, ఆర్ట్ అనేది నా జీవితంలో అంతర్భాగం అయ్యింది.



**బాలకృష్ణగారితో పనిచేయటం ఎలా అన్పించింధి?**
బాలకృష్ణగారితో పనిచేయటం ఒక కల నెరవేరినట్టయ్యింది.. బాలకృష్ణగారే సినిమాలు చూస్తూ పెరిగాను.. ఆయన అంటే ఎంతో అభిమానం, స్కీన్ షేర్‌చేసుకో వటమే కాదు బాలకృష్ణగారితో డాన్స్ చేయటం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి.. జీవితం సినిమాల పట్ల బాలకృష్ణగారికి ఉన్న పరిజ్ఞానం ఆమోఘం... ఎన్నో గొప్ప విషయాలను పంచుకున్నారు.. ఈ జ్ఞాపకాలను జీవితాంతం గుర్తుపెట్టుకుంటాను..

**బాలకృష్ణ వంటి బిగ్‌స్టార్‌తో పనిచేయటం మీకు మొదటిసారి కదా.. పాటకి, డ్యాన్స్‌లకు , సోషల్‌మీడియా నుంచి ఎలాంటి స్పందన వస్తోంది?**
చాలా అద్భుతమైన స్పందన వస్తోంది. పాటను ప్రేక్షకులు ఎంతగానోప్రేమిస్తున్నారు.. వారి ప్రేమ, నాకు గొప్ప కాన్ఫిడెన్స్‌ని ఇచ్చింది.. ఈ పాట నాజీవితాన్ని గొప్పగా మార్చింది.. ఇదంతా బాలకృష్ణగారి వలనే సాధ్యమైంది.

**మా బావ మనోభావాలు.. పాట చిత్రీకరణలో మీరు ఎదుర్కొన్న సవాల్ ఏమైనా ఉందా?**
పాట చిత్రీకరణ మరో రోజులో ముగుస్తుందనగా, నా వెన్ను కాస్త బెణికింది.. నొప్పిబాధ పెట్టింది.. ఈ సంగతి సెట్‌లోఎవరికీ చెప్పలేదు.. డ్యాన్సర్స్ అంతా అద్భుతంగా పెర్ఫార్మ్ చేస్తునానరు. వారి ఎనర్జీని మ్యాచ్ చేయటానికి నొప్పిలోనే నా శక్తిమేరకు కృషిచేశాను.. ఎందుకంటే ఇలాంటి అవకాశం జీవితంలో ఒకసారి వస్తుంది.. షూటింగ్ పూర్తయిన తర్వాత దర్శకుడు గోపీచంద్‌గారు, కొరియోగ్రాఫర్ కి నొప్పి గురించి చెప్పాను.. నొప్పితోబ ఆధపడుతున్నావ్.. అని మాకసలు తెలీదు.. చాలా అద్భుతంగా చేశావు అని అన్నారరు.. పాట విడుదలైన తర్వాత వచ్చిన రెసాప్న్స్ చూస్తే కష్టాఇనకి తగిన ఫలితం దక్కిందనిపించింది.

**ఒక కోస్టార్‌గా బాలకృష్ణకి డ్యాన్సర్‌గా ఎన్ని మార్కులు వేస్తారు?**
బాలకృష్ణగారు అద్భుతమైన డ్యాన్సర్. నూటికి నూరు మార్కులు వేస్తాను. ఆయనతోకలిసి డాన్స్ చేయటం నా అదృష్టం

**మీరు మలయాళీ కదా. తెలుగు ఇండస్ట్రీలో పనిచేయటం ఎలా అన్పించింది?**
నిజానికి నేను సగం మలయాళీ సగంత తమిళ్, ఇండియన్ సినిమాను చూస్తూ పెరిగాను.. తెలుగు చిత్ర పరిశ్రమ గొప్ప స్థితిలోఉంది.. తెలుగులో సినిమాలో భాగం కావటం గర్వంగా ఉంది.

**మీకొత్త సినిమాలు గురించి?**
కొన్ని తమిళ సినిమాలు చేస్తున్నా. అలాగే ఒక తెలుగు సినిమా చర్చల దశలో ఉంది.. అలాగే యుఎస్‌లో కొన్ని షో కూడ ప్లానింగ్‌లో ఉన్నాయి.

# అత్యంత ప్రభావశీల మహిళలు

తమదైన ప్రతిభతో ఎంచుకున్న రంగంలో రాణించడమే కాదు.. ఇతరులకూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు ఎందరో మహిళలు. ప్రముఖ వార్త సంస్థ బిబిసి ఇలా ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రభావం చూపిన 100 మంది మహిళల జాబితాను ఏటా విడుదల చేస్తుంటుంది. ఈసారి 10వ సీజన్ నేపథ్యంలో వివిధ రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్న 100 మంది అత్యంత ప్రభావశీల మహిళల జాబితాను విడుదల చేసింది. ఇందులో మన దేశానికి చెందిన నలుగురు మహిళలు చోటు దక్కించుకోవడం విశేషం.



**బాలీవుడ్ నుంచి హాలీవుడ్‌కి..** 200 సంవత్సరంలో ప్రపంచ సుందరిగా నిలిచిన బాలీవుడ్ నటి ప్రియాంకా చోప్రా 2002లో తన సినీ కెరీర్‌ను ప్రారంభించింది. అంచెలంచెలుగా ఎదిగిన ఆమె ఓ దశలో బాలీవుడ్‌లో అగ్రతారగా వెలుగొందింది. దాదాపు 60కి పైగా చిత్రాల్లో నటించిన ఈ మాజీ ప్రపంచ సుందరి. హాలీవుడ్‌లో అడుగుపెట్టిన మొదటి దక్షిణాసియా తారగా ఘనత సాధించింది. ప్రియాంక 2015లో క్వాంటికో అనే అమెరికన్ టివి సిరీస్‌లో ప్రధాన పాత్ర పోషించింది. ఈ క్రమంలో తన అందంతోనే కాకుండా అభినయంతోనూ అక్కడి అభిమానుల మనసు దోచుకుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ 'లవ్ ఎగైన్' అనే హాలీవుడ్ చిత్రంలో నటిస్తోంది. ప్రియాంక కేవలం నటి గానే కాకుండా.. 'పర్పుల్ పెబుల్ పిక్చర్స్' పేరుతో సొంతంగా నిర్మాణ సంస్థను స్థాపించి నిర్మాతగానూ తనదైన ముద్ర వేసింది. ఇలా చిత్ర పరిశ్రమలో తన సేవలకు గుర్తింపుగా పలు అవార్డులతో పాటు ప్రతిష్టాత్మకమైన పీపుల్స్ ఛాయిస్ అవార్డును సైతం అందుకుంది. ప్రస్తుతం ప్రియాంక యునిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్‌గానూ కొనసాగుతోంది. ఈ క్రమంలో బాలల హక్కులు, బాలికా విద్య కోసం పలు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇలా అటు వృత్తిలో, ఇటు సేవలో తిరుగులేదనిపిస్తోన్న పిసి.. తాజాగా 'బిబిసి వందమంది ప్రభావశీల మహిళల' జాబితాలో చోటుదక్కించుకుంది.



**అంతరిక్ష అంచులను తాకి..** రోదసీలోకి వెళ్లి భూమిని చూడాలనే కోరిక చాలామందికి ఉంటుంది. కానీ, ఇది కొందరికి మాత్రమే సాధ్యమవుతుంది. భారత సంతతికి చెందిన శిరీషా బండ్ల గతేడాది అంతరిక్ష సంస్థ 'వర్జిన్ గెలాక్టిక్' ద్వారా తన చిన్ననాటి కలను నిజం చేసుకుంది. తెలుగు మూలాలున్న శిరీష 'విఎస్ఎస్ యూనిటీ-22' మిషన్‌లో భాగంగా అంతరిక్ష అంచులను తాకింది. తద్వారా ఈ ఘనత సాధించిన రెండో భారతీయ మహిళగా రికార్డుల కెక్కింది. చిన్నప్పటి నుంచి అతరిక్షంపై ముక్కువ పెంచుకున్న శిరీష. ఏరోనాటికల్ ఇంజినీరింగ్ చదవడానికి యూఎస్ వెళ్లింది. ఆపై వివిధ అంతరిక్ష సంస్థల్లో పనిచేసిన ఆమె. 2017 నుంచి వర్జిన్ గెలాక్టిక్ సంస్థలో పనిచేస్తోంది. ప్రస్తుతం ఈ సంస్థ ఉపాధ్యక్షురాలి (ప్రభుత్వ వ్యవహారాలు, రీసెర్చ్ ఆపరేషన్స్)గా కొనసాగుతోందామె. ఇలా అంతరిక్ష రంగంలో ఆమె చేస్తోన్న కృషికి గుర్తింపుగా 'బిబిసి వంద మంది ప్రభావశీల మహిళల' జాబితాలో స్థానం సంపాదించుకుందామె.



**తన రచనకు 'బుకర్ ....** ప్రతి ఒక్కరూ తమ రంగంలో అత్యుత్తమంగా నిలవాలని ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోవాలని ఉవ్విళ్లూరుతుం టారు. కానీ అది కొందరికి మాత్రమే సాధ్యమవుతుంది. అలాంటి ఘనతను ప్రముఖ రచయిత్రి గీతాంజలి శ్రీ ఈ ఏడాది సొంతం చేసుకున్నారు. గీతాంజలి 2018లో 'రేత్ సమాధి' పేరుతో హిందీ నవలను రచించారు. ఈ నవలను అమెరికా అనువాదకు రాలు డైసీ రాక్‌వెల్ 'టూంబ్ ఆఫ్ శాండ్' పేరుతో ఆంగ్లంలోకి తర్జుమా చేశారు. 2022కిగాను ఈ నవల 'అంతర్జాతీయ బుకర్ ప్రైజ్'ను సొంతం చేసుకుంది. ఈ క్రమంలో ఈ ఘనత సాధించిన తొలి హిందీ నవలా రచయిత్రిగా గీతాంజలి గుర్తింపు పొందారు. అలాగే ఈ నవలకు సంబంధించిన ఫ్రెంచ్ అనువాదం ఫ్రెంచ్ సాహిత్య పురస్కారానికి కూడా షార్ట్‌లిస్ట్ అయ్యింది. ఇలా గీతాంజలి రచించిన ఇతర నవలలు సైతం పలు భారతీయ భాషల్లోనే కాకుండా విదేశీ భాషల్లోకీ తర్జుమా అయ్యాయి. గీతాంజలి తన రచనలతోనే కాకుండా.. 'వివాధి' అనే నాటక రంగ సంస్థతో కూడా కలిసి పనిచేశారు. ఈ క్రమంలో తాజాగా బిబిసి విడుదల చేసిన వందమంది ప్రభావశీల మహిళల జాబితాలోనూ స్థానం సంపాదించుకున్నారీ గ్రేట్ రైటర్.



**విధికి ఎదురీత...** పెళ్లి, పిల్లలు.. ప్రతి మహిళ జీవితంలో ఇవి కీలక దశలు.. అందమైన మలుపులు. కానీ స్నేహా జవాలే విషయంలో మాత్రం పెళ్లి ఓ పీడకలగానే పరిణమించిందని చెప్పాలి. పిల్లాడు పుట్టాక కూడా భర్త, ఆయన సోదరుడు అదనపు కట్నం కోసం ఆమెను వేధించేవారు. ఓ రోజు వీళ్లిద్దరూ ఆమెపై కిరోసిన పోసి నిప్పంటించారు. కాలిన గాయాలతో బయటపడిన ఆమెకు 20 సర్జరీలు అయ్యాయి. మొహం గుర్తుపట్టలేనంతగా మారిపోయింది. దీంతో ఇంట్లో, కుటుంబ సభ్యుల మధ్య ఉన్నా నాలుగ్గోడలకే పరిమితమవ్వాల్సిన దుస్థితి ఆమెది. ఆమె భర్త తన కొడుకుని తీసుకొని అతను బయటికి వెళ్లి పోయాడు. విధి తనకు విసిరిన సవాలును ధైర్యంగా ఎదుర్కోవాలని నిర్ణయించుకుంది. ఒంటరిగా కుమిలిపోకుండా తన కెరీర్‌ని పునర్మించుకోవాలనుకుంది. ఈ క్రమంలోనే టారట్ కార్డ్ రీడర్ (జోస్యం చెప్పడం), స్క్రిప్ట్ రైటర్ ఉద్యోగాలను ఎంచు కుంది. ఆపై సమాజ సేవకురాలి గానూ గుర్తింపు పొందిన ఆమె.. ఈ సమాజంలో వివిధ రకాలుగా హింసను ఎదుర్కొం టోన్న మహిలల జీవితాల్ని జాతీయ, అంతర్జాతీయ వేదికలపై నాటకాల రూపంలో ప్రదర్శిస్తోంది. ఈ క్రమంలోనే.. 2012 నిర్భయ ఘటనపైన తెరకెక్కిన నాటికలోనూ ప్రధాన పాత్ర పోషించింది. స్నేహ. ఇలా విధికి ఎదురీది తన జీవితాన్ని తాను పునర్నిర్మించుకున్న ఆమె.. తాజాగా బిబిసి విడుదల చేసిన అత్యంత ప్రభావశీల మహిళల జాబితాలో చోటుదక్కించుకుంది. ❑

# 13వ పాశురం



పుళ్ళిన్ వాయ్ కీణ్డానై ప్పొల్లావరక్కనై
క్కిళ్లిక్కళైన్దానై క్కీర్తిమై పాడిప్పోయ్
పిళ్ళైకళెల్లారుమ్ పావైక్కళమ్ పుక్కార్
వెళ్లియెళున్దు వియాళ పోదరిక్కణ్ణినాయ్
కుళ్లక్కుళిర క్కుడైన్దు నీరాడాదే
పళ్లిక్కిడత్తియో పావాయ్ నీనన్నాళాల్
కళ్ళమ్ తవిర్న్దు కలన్దేలో రెమ్బావాయ్॥

పదమూడవపాట

బకుని చంపినవాని భజనలేచేయుచు
గోపికల గుంపొకటి గోపాలు చేరే
మల్లెపుష్పాన నల్లటి మధుపమట్లు
కనులున్న కన్నెకా! కదలిరావేమి?

## తిరుప్పావై

శుక్రోదయంబయ్యె చూడవేమి?
తెల్లవారవచ్చె తెలియదేమి?
పక్షులే లేచినవి. పరుగులే తీసినవి
చల్లటి తీర్థాన తాపములు నశియించ
జలకమాడగరమ్మ పడకవీడిలెమ్మ!
ఇన్నినాళ్లకు మనకొచ్చె ఈ మంచిదినము

**భావం:** లోన తుమ్మెదలు గల తామరపూలను పోలిన కనులదానా, లేడివంటి చూపులు కలదానా, శుక్రుడు ఉదయిస్తున్నాడు. గురుడు అస్తమిస్తు న్నాడు. పక్షులు కూయుచున్నవి. బకాసురుని నోరును చీల్చిన కృష్ణుణ్ణి, రావణాసురుని పదితలలు నరికిన రాముడిని పూజిస్తూ గోపికలు వ్రత క్షేత్రమునకు చేరినారు. ఓ సుకుమారి, ఇంకా స్నానము చేయక పడుకొని యుంటివేమి? ఇది మంచిరోజు. కప టము వీడుము. మాతో కలిసి ఆనందము అనుభవింపుము. అనుచు వెలుపలి గోపికలు మరొక గోపికను ఈ రోజు లేపుతున్నారు. అని కీర్తించి, ఆ గోపికను లేపమని కోరుతున్నారు.

**ఫలం:** అజ్ఞానం తొలగుతుంది. ❑

# మాతృత్వాన్ని సంతోషంగా..

కాబోయే తల్లి ప్రసవం తర్వాత మాతృత్వాన్ని సంతోషంగా ఆస్వాదించాలంటే శారీరక, మానసికారోగ్యం తప్పనిసరి అంటున్నారు మానసిక నిపుణులు.అదెలాగో చెబుతున్నారు.




**ఒత్తిడి..** కాబోయే తల్లిలో ఒత్తిడి సహజం. మనసులో ఎన్నో భయాలుంటాయి. వీటితోపాటు ప్రస్తుత ఆహారపు అలవాట్లు, జీవనవిధానంతో మరింత ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంది. దీన్నుంచి బయటపడాలంటే మెడిటేషన్' చాలా మంచిదని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఒత్తిడిని దూరం చేయడంతోపాటు భావోద్వేగాలను అదుపులో ఉంచుతుంది. అలాగే ఆందోళన, మానసికంగా దిగులు ప్రతికూల ఆలోచనలను దరిచేరకుండా కాపాడుతుంది. సానుకూలంగా ఆలోచించేలా చేసి, మనసును ఉల్లాసంగా మారుస్తుంది.

**యోగా..** శరీరాన్ని, మనసునూ తేలికగా ఉంచే శక్తి యోగాకు ఉంది. అవయవాలన్నీ ఆరోగ్యంగా, రక్తప్రసరణ సవ్యంగా జరిగేలా చేయగలదు. శ్వాస సమస్యలను దూరంగా ఉంచుతుంది. అతి నీరసం, కండరాలు పట్టేయడం, పాదాల వాపు వంటి సమస్యలను దరి చేరనివ్వదు. మెదడును ప్రశాంతంగా ఉంచుతుంది. గర్భం దాల్చినప్పుడు సాధారణంగా కనిపించే రక్తంలో పెరిగే చక్కెర స్థాయులు, అధిక రక్తపోటు వంటి సమస్యలను అదుపులో ఉంచుతుంది. శరీరంలోని ప్రతి కణాన్నీ రిలాక్స్‌డ్‌గా మార్చేస్తుంది. శరీరంలోని వేడిని సమతుల్యం చేస్తూ, గర్భంలోని శిశువుకు ఆక్సిజన్ తగినంతగా అందేలా తోడ్పడుతుంది. అధిక బరువుని అదుపులో ఉంచుతుంది.

**సంగీతంతో..** మ్యూజిక్ థెరపీని అలవరుచుకోవాలి. నిద్రకు ముందు, ఖాళీ సమయంల్లో మనసుకు నచ్చిన సంగీతాన్ని వింటే శరీరం, మనసు రిలాక్స్‌డ్‌గా ఉంటాయి. ఒత్తిడి, ఆందోళనను దూరం చేస్తుంది. అలాగే కెరొటినాయిడ్స్, పొటాషియం, ఇ,సి విటమిన్లు, సెరటోనిన్ ఉండే ఆహార పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. పుట్టబోయే పాపాయి ఆరోగ్యంగా ఉంటుంది. ❑

## చెలి చిట్కా



గ్లాసు నీళ్లలో చెంచా మెంతులను నానబెట్టి మర్నాడు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. జీవక్రియ మెరుగ్గా ఉంటుంది. ❑

# బీరకాయ పచ్చడి



**కావల సిన వస్తువులు :** బీరకాయ ముక్కలు - 2 కప్పులు, పచ్చిమిర్చి - 4-5, జీలకర్ర - 1 టీ స్పూన్, మినప్పప్పు- 1 టీ స్పూన్, సెనగపప్పు- 2 టీస్పూన్ సెనగపప్పు-2 టీస్పూన్‌లు, నువ్వులు : 3 టీస్పూన్‌లు పుదీనా ఆకులు - 8-10 చింతపండు - నిమ్మకాయంత, ఉప్పు - తగినంత, నూనె - 4 టీస్పూన్‌లు పసుపు - చిటికెడు , ఆవాలు/జీలక ర్ర - 1/4 టీస్పూన్, కరివేపాకు - 2 రెబ్బలు

**తయారుచేసే విధానం :** బీరకాయ పొట్టు తీసి చిన్న ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. కడాయి వేడిచేసి జీలకర్ర, మినప్పప్పు, నువ్వులు దోరగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. రెండు చెంచాల నూనె వేసి కాగిన తర్వాత బీరకాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, పుదీనా ఆకులు, పసుపు, చింతపండు రెక్కలు వేసి కలిపిమూత పెట్టి చిన్నమంట మీద మగ్గనివ్వాలి. ముక్కలు పూర్తి మగ్గిన తర్వాత దింపేయాలి. చల్లారిన తర్వాత ముందుగా వేయిం చుకున్న దినుసులు బరకగా పొడి చేసుకుని బీరకాయ మిశ్రమం వేసి కొద్దిగా కచ్చాపచ్చాగా రుబ్బుకోవాలి. చిన్న గిన్నెలో మిగిలిన నూనె వేడి చేసి ఆవాలు, జీలకర్ర వేసి చిటపటలా డాక కరివేపాకు వేసి పచ్చడిలో కలపాలి. ❑

# చెవి రింగులూ ముఖ్యమే..





అందంగా కనిపించడానికి దుస్తుల ఎంపిక ఒక్కటే సరిపోదు. వాటి మీదకు నప్పే చెవిపోగులూ ముఖ్యమే అంటారు స్టైలిస్టు లు. అప్పుడే తళుకులీనొచ్చని చెబుతారు. మరి చెవులకు ఎలాంటి నగలు ఎంచు కోవాలో చెబుతున్నారిలా.



- చెవి పోగులు ఎన్నున్నా ఇయర్ కఫ్‌ల ప్రత్యేకతే వేరు. వీటిలో అటు సంప్రదాయ, ఇటు ఆధునిక ఆహార్యాల మీదకు అమరిపోయే డిజైన్లెన్నో ఉన్నాయి. కాస్త ఇన్న చెవులు ఉన్నవారు వీటిని పెట్టుకుంటే నిండుగా కనిపించేలా చేస్తాయి.
- ఒకప్పుడు అమ్మ, అమ్మమ్మలు మాత్రమే పెట్టుకునే దిద్దులను ఇప్పుడు అమ్మాయిలూ ఇష్టపడుతున్నారు. సింపుల్‌గా, స్టైలిష్ లుక్‌తో ఉండే రకాలని ఎంచుకుని హుందాగా కనిపిస్తున్నారు. ఆఫీసులకు ఇవి బాగా నప్పుతాయి. ముఖ్యంగా ముత్యం, స్టోన్ వంటివి పొదిగిన దిద్దులు.. కఫ్తాన్‌లూ, కాలర్‌లేని లాప్‌లూ, ట్యాంక్‌టీలకు జతగా మెప్పిస్తాయి. అదే సంప్రదాయ రకాల మీదకైతే స్టేట్‌మెంట్ స్టోన్ స్టడ్స్ అదిరిపోతాయి.
- మోనో‌క్రొమాటిక్ (ఏకరంగు) దుస్తుల మీదకు స్టోన్ హూప్స్, షోల్డర్‌డస్టర్ ఇయర్ రింగ్స్ బాగుంటాయి.



అచ్చంగా స్టడ్స్‌ని ఎంచుకోవాల్సి వస్తే కాస్త పెద్ద పరిమాణంలో ఉండేవి తీసుకోండి. ఇవి కాక్‌టెయిల్ పార్టీల వేళ చూపు తిప్పుకోనివ్వకుండా చేస్తాయి. సంప్రదాయ దుస్తుల మీదకు చిన్న రింగులు, దిద్దులు,



జుంకాలు బాగుంటాయి. రాత్రిపూట జరిగే వేడుకలకు క్రిస్టల్స్, రాళ్లతో చేసినవి పెట్టుకుంటే ఆ అందమే వేరు.



# పనిలో ఆసక్తి లేదా..

పని మొదలుపెట్టాలి అనిపించడం లేదు.. విసుగ్గా ఉంది.. ఉద్యోగ విషయంలో ఇలాంటి భావనలొస్తున్నాయా? ఎంతసేపూ కంప్యూటర్, ఆ నాలుగు గోడలనీ చూసూ కూర్చొంటే అనాసక్తి కాక ఏం కలుగుతుంది? అదుకే కాస్త సృజనాత్మకతకు పనిచెప్పేయండి. పని ప్రదేశమూ ఉతాస్సహం కలిగించడం ఖాయం.



- డెస్క్ దగ్గర మొక్కను చేర్చేయండి. పూలతో ఉంటే ఇంకా మంచిది. కుండీ కూడా ఫెయింటింగ్ ఉండేలా చూసుకోండి. కొత్త అందమే కాదు.. మనసుకీ ప్రశాంతత. ఎండ లేకపోయినా బతకగలిగే, తక్కువ నిర్వహణ అవసరమైన మొక్కలను ఎంచుకోవాలి లేదంటే అదనపు శ్రమ అవుతుంది .
- నచ్చిన రాళ్ల తోడుంటే నరకమైనా సౌకర్యంగానే ఉంటుంది కదూ! అందుకే మీరు ప్రేమింపే వాళ్ల ఫొటోకు సిస్టమ్ పక్కన చోటివ్వండి. చూడగానే మూడ్ మారిపోయే వాటికే చోటివ్వాచు . అలా అని ఫ్రేములతో నింపేయకండి గడిబిజిగాకనిపిస్తే తర్వాత మీకే చిరాకు. చిన్న చిన్న ఫొటోలను, అంటించుకునే వీలున్నవైతే మంచిది. 3. ఒక్కోసారి గడువు ముంచుకొస్తున్నా పని మ్త్రామం కదలదు. దీంతో ఒకత్తి. మీకు నచ్చే, ముందుకు నడిపించే చిన్న చిన్న కోట్‌లను కళ్ల ముందు ఉంచుకోండి. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.
- సీరియస్‌గా అనిపిస్తుంది కాబట్టే.. పని ప్రదేశమంటే కృష్ణమన్న బావన కలగుతుంది. వాటర్ బాటిల్, కాఫీకప్.. పూలతో, కార్టూన్లతో ఉన్నవి ఎంచుకోండి. ఇన్నతనంలోకి వెళ్లొచ్చు. క్యూట్ బొమ్మల క్యాలెండర్‌ని తెచ్చుకున్నా ఆహ్లాదంగా ఉంటుంది.
- పెన్నులు, పేపర్లు, క్లిప్‌లు.. ఎన్ని అవసరం? ప్రతిదానికీ వెతుక్కోవడం చిరాకు. ఆర్గనైజర్లను తెచ్చిపెట్టుకోండి. వాటిలో సక్రమంగా సర్దుకుంటే చూడటానికీ బాగుంటుంది. మనసుకీ ప్రశాంతత.
- మరిచిపోవడం ఒత్తిడికి ప్రధాన కారణం. గుర్తుంచుకోవడానికి స్టిక్ నోట్‌లను తెచ్చుకోండి. ఆ మర్చిపోం అనుకోక ప్రతిదీ రాసి సిస్టమ్‌కి పెట్టుకోండి. వాటినీ కాస్త భిన్నరంగులు, పూలతో ఉన్నవి ఎంచుకుంటే చేసే పని మీదా ప్రేమ పుడుతుంది. అన్నీ చిన్న మార్పులే. పాటించి చూడండి ఉత్సాయం ఖాయం. ❑

# రక్తాన్ని శుద్ధిచేసే..

ఉదయాన్నే బద్ధకంగా నిద్రలేవడం, వ్యాయామం చేసిన తరువాత కూడా అలసటగా ఉండడం అప్పుడప్పుడు కనిపించేదే. యాంటి ఆక్సిడెంట్లతో కూడిన బీట్‌రూట్ జ్యూస్‌తో శక్తి, ఉత్సాహం వస్తుదని అంటున్నారు డాక్టర్స్‌లు.

**కావలసినవి:** బీట్‌రూట్- ఒకటి, క్యారెట్-ఒకటి, పిడికెడు కొత్తిమీర, దానిమ్మ గింజలు-సగం కప్పు, కరివేపాకు రెమ్మలు - ఏడు లేదా ఎనిమిది, పుదీనా ఆకులు కొన్ని, అల్లం- చిన్నముక్క, నిమ్మకాయ-సగం

**తయారీ :** వీటన్నిటిని మిక్సీలో వేసి గ్రైండ్ చేయాలి. తరువాత గ్లాసులో వడబోసి, నిమ్మరసం పిండాలి.

**లాభాలివి :** - ఈ ఎనర్జీ డ్రింక్ జీవక్రియలను మెరుగు పరుస్తుంది. దీనిలోని ఫైటోన్యూట్రియెంట్స్ జీర్ణాశయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ డ్రింక్ రక్తాన్ని శుద్ధి చేస్తుంది. రాడికల్స్‌ను తొలగించి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతుంది. ఎర్రరక్తణాల సంఖ్యను పెంచుతుంది. దాంతో హీమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. ఈ డ్రింక్ ఈసుకం ఉంటే తొందరగా ఆకలి వేయదు. ❑

# ముగ్గులకు ఆహ్వానం


మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్: cheli@vaartha.com

21 చుక్కలు
1 వచ్చే వరకు
( చుక్క వదిలి చుక్క)






ఎ.రమ





శ్వేత సంబరాజు
బోడుప్పల్
హైద్రాబాద్

17 చుక్కలు
5 వరుసలు
ఇటు అటు వదిలి
5 వరకు



# వచ్చే యేడాది సంపాదనలో కోహ్లీని మించిపోనున్న ఆటగాళ్లు

**ముంబయి:** భారత క్రికెట్‌లో బాగా సంపాదించే ఆటగాళ్లలో విరాట్ కోహ్లి ఒకడు. అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడైన అతనికి ఐపిఎల్‌లో భారీగానే డబ్బు దొరుకుతోంది. ఆరంభం నుంచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతోనే ఉన్న కోహ్లీకి 2018, 2021 వరకు ఏటా రూ.17 కోట్ల ఫీజు దక్కేది. అయితే గతేడాది తన ఫీజును రూ.15 కోట్లకు కోహ్లి తగ్గించుకున్నాడు. అదే సమయంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో రూ.17 కోట్ల ఒప్పందం చేసుకున్న కెఎల్ రాహుల్ ఐపిఎల్‌లో టాప్ సంపాదనపరుడిగా రికార్డు నెలకొల్పాడు.
అయితే ఈ సారి మినీ వేలంలో మరికొందరు ఆటగాళ్లు కోహ్లి కన్నా పెద్ద డీల్స్ దక్కించుకున్నారు. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ శామ్‌కర్రాన్ కోసం మినీ వేలంలో గట్టి పోటీ నెలకొంది. అతన్ని కొనుగోలు చేయడానికి బడా ఫ్రాంచైజీలన్ని ప్రయత్నించాయి. చివరకు రూ.18.5 కోట్లకు పంజాబ్ కింగ్స్ అతన్ని దక్కించుకుంది. ఈ క్రమంలోనే ఐపిఎల్ చరిత్రలోనే అత్యంత భారీ ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా కూడా కర్రాన్ రికార్డు సృష్టించాడు. ఈ యేడాది గాయం కారణంగా ఐపిఎల్‌కు దూరమైన కర్రాన్ అంతకుముందు అంటే 2021లో అతని శాలరీ 5.5 కోట్లు కావడం గమనార్హం. ఆస్ట్రేలియా యువ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ కూడా ఈ సారి భారీ ధర పలికాడు. తొలిసారి ఐపిఎల్ వేలంలో పాల్గొంటున్న అతన్ని ముంబై ఇండియన్స్ జట్టు రూ. 17.5 కోట్లకు కొనుగోలు చేసింది. ఇటీవల రిటైర్ అయిన కీరన్ పొలార్డ్ స్థానాన్ని అతనితో భర్తీ చేయాలని ముంబై యాజమాన్యం భావిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇంతకుముందు చెప్పినట్లు లక్నో సూపర్ జెయింట్స్ జట్టు గతేడాది రాహుల్‌తో రూ.17 కోట్లకు ఒప్పందం చేసుకుంది. దీంతో అతను కోహ్లినీ దాటేశాడు. గత సీజన్‌లో లక్నో సారథిగా ఆకట్టుకున్న రాహుల్ ఆ జట్టును ఎలిమినేటర్ వరకూ తీసుకెళ్లాడు. కానీ బెంగళూరు చేతిలో ఓడిపోవడంతో ఇంటి దారి పట్టాల్సి వచ్చింది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ కోసం కూడా మినీ వేలంలో గట్టి పోటీ నెలకొంది. అయితే చివరకు చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అతన్ని రూ.16.25 కోట్లకు కొనుగోలు చేసింది. ఎంఎస్‌ధోని నాయకత్వంలో ఉన్న చెన్నై జట్టు స్టోక్స్ చేరికతో మరింత బలంగా మారిందని అభిమానులు భావిస్తున్నారు. గతేడాది సన్‌రైజర్స్ తరపున పేలవ ప్రదర్శన చేసిన పూరన్‌ను ఆ ఫ్రాంచైజీ విడుదల చేసింది. అయితే బ్యాటుతో రెచ్చిపోయే సత్తా ఉన్న పూరన్ కోసం మినీ వేలంలో ఫ్రాంచైజీలు గట్టిగానే పోటీ పడ్డాయి. లక్నో సూపర్ జెయింట్స్ జట్టు అతన్ని రూ.16 కోట్లకు కొనుగులో చేసింది. ముంబై ఇండియన్స్ సారథి రోహిత్ శర్మ శాలరీ కూడా కోహ్లి కన్నా ఎక్కువే. అతన్ని ముంబయి జట్టు రూ.16 కోట్లకు రిటైన్ చేసుకుంది. గతేడాది చాలా చెత్త ప్రదర్శన చేసిన ముంబై జట్టు ఈ సారి ఎలాగైనా మంచి ప్రదర్శనతో ట్రోఫీ నెగ్గాలని ప్రయత్నిస్తోంది. రోహిత్ కూడా గతేడాది పెద్దగా రాణించలేదు. ఈ సారి ఎలాగైనా తను కూడా రాణించాలని ఆశ పడుతున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్ సారిధిగా గతేడాది విఫలమైన రవీంద్ర జడేజా కూడా భారీ జీతం తీసుకుంటున్నాడు.
చెన్నై ఫ్రాంచైజీ అతన్ని రూ.16 కోట్లకు రిటైన్ చేసుకుంది. అయితే మినీ వేలానికి ముందు జడ్డూను చెన్నై రిలీజ్ చేసేస్తుందని వార్తలు వచ్చాయి. కానీ వాటిలో నిజం లేదని ఆ ఫ్రాంచైజీ యాజమాన్యం కొట్టిపారేసింది. గతేడాది మెగా వేలంలో అందరికీ షాకిస్తూ ఇషాన్ కిషన్‌కోసం ముంబై యాజమాన్యం రూ.15.25 కోట్లు ఖర్చు పెట్టింది. యువ ప్లేయర్ అంత భారీ ధర పలకడం చూసి అంతా ఆశ్చర్యపోయారు. అయితే తన ధరకు కిషన్ గతేడాది న్యాయం చేయలేకపోయాడు. ఈ యేడాది మంచి ఫామ్‌లో ఉన్న అతను ముంబైకి మంచి ఆరంభాలు ఇవ్వడంపై కాన్సన్‌ట్రేట్ చేయాలని డిసైడ్ అయినట్లు కనిపిస్తోంది.

## పాకిస్థాన్ మాజీ క్రికెటర్‌కు
# ఘోర అవమానం
### పిసిబి కొత్త చైర్మన్‌పై రమీజ్ రజా తీవ్ర ఆరోపణలు



**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాజీ చైర్మన్ రమీజ్ రజాకు తీవ్ర అవమానం జరిగింది. ఇప్పటి వరకు చైర్మన్ గిరీ వెలగబెట్టిన రమీజ్ రజాకు తన కార్యాలయంలోని వస్తువులను తీసుకునేందుకు అవకాశం లేకుండా పోయింది. దీనంతటికీ కారణం కొత్త పిసిబి చైర్మన్ నజామ్ సేథి అని రజా తీవ్ర ఆరోపణలు చేశాడు. తన యూట్యూబ్ ఛానల్‌లో రమీజ్ రజా మాట్లాడారు. కేవలం ఒక్క వ్యక్తి కోసం పిసిబి రాజ్యాంగం మార్చడం దారుణమని వ్యాఖ్యానించాడు. అలాగే తనకు సంబంధించిన వస్తువులను తీసుకోవడానికి కూడా అనుమతించడం లేదని మండిపడ్డాడు. కేవలం ఒకే ఒక్క వ్యక్తిని తీసుకురావడానికి రాజ్యాంగాన్ని మార్చిన వైనం పాకిస్తాన్ క్రికెట్ బోర్డులో ఉంది. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటిది చూడలేదు. అదీనూ పాకిస్తాన్‌లో పర్యటించడానికి విదేశాలు వచ్చినప్పుడు సీజన్ మధ్యలో మార్పు చేయడం హేయమైన చర్య. పాక్ తరఫున అత్యధిక టెస్టులు ఆడిన వారిలో ఒకరైన దిగ్గజ క్రికెటర్‌ను చీఫ్ సెలెక్టర్ పదవి నుంచి తప్పించిన సేథి అర్ధరాత్రి 2 గంటల సమయంలో నన్ను తీసేస్తున్నట్లు ట్వీట్ చేశాడు. ఇదే నన్ను తీవ్రంగా బాధించింది. ఒక్కసారి కూడా బ్యాట్ పట్టని వ్యక్తి నన్ను అర్థాంతరంగా తప్పించి పదవిలోకి వచ్చాడు. పాక్ క్రికెట్‌ను ఉన్నత స్థానాలకు తీసుకెళ్తామని చెబుతున్న ఆ వ్యక్తి కేవలం తన ప్రతిష్ఠను పెంచుకోవడానికే మొగ్గు చూపుతాడు. మూడేళ్ల కాలపరిమితితో పిసిబి చైర్మన్‌గా వచ్చిన తనను కేవలం 12 నెలలకే పంపించడంపై కారణాలు కూడా వెల్లడించకపోవడం సరైంది కాదని రమీజ్ రజా అభిప్రాయపడ్డాడు. మూడేళ్లపాటు ఉండాల్సిన పదవి నుంచి 12 నెలలకే ఎలాంటి కారణం చెప్పకుండా తప్పించడం తీవ్ర నిరుత్సాహానికి గురి చేసింది. రాజకీయ వ్యక్తిని పదవిలోకి తెచ్చారు. ఇది పాక్ క్రికెట్‌కు ఎలాంటి ప్రయోజనం చేకూర్చదు. కెప్టెన్, జాతీయ జట్టు, సెలెక్షన్ టీమ్, క్రికెట్ బోర్డు ఇలా వ్యవస్థ మీద తీవ్ర ఒత్తిడి ఉంటుంది. నేను ఈ విషయాన్ని అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించేందుకు ప్రయత్నిస్తూనే ఉంటా. అసలు కొత్తగా వచ్చిన వారికి క్రికెట్‌పై ఎలాంటి ఆసక్తి లేదు. పిసిబి రాజ్యాంగాన్ని నాశనం చేసేస్తారు. ఇది రాజకీయ ప్రతీకారంగా మారింది. దీనికి పిసిబి బలిపశువు కానుంది అని రమీజ్ రజా తీవ్ర వ్యాఖ్యలు చేశాడు.



# భారత్‌కు కలిసొచ్చిన 50 ఓవర్ల ఫార్మాట్

**న్యూఢిల్లీ:** ఈ యేడాదిలో భారత జట్టు తమ చివరి క్రికెట్ మ్యాచ్ ఆడేసింది. ఢాకాలోని షేర్ ఎ బంగ్లా స్టేడియం వేదికగా జరిగిన టెస్టు మ్యాచ్‌లో పోరాడి గెలిచింది. దీంతో 2022లో తమ క్యాంపెయిన్‌ను విజయంతో ముగించినట్లయింది. అయితే ఈ యేడాది మొత్తం చూసుకుంటే ఒక్కో ఫార్మాట్లో భారత జట్టు ఒక్కోలా ప్రదర్శన చేసింది. ఒకసారి 2022లో టీమిండియా అన్ని ఫార్మాట్లలో ఎలా రాణించిందంటే టీమిండియా ఈ యేడాది కొద్దోగొప్పో ఫర్వాలేదనిపించిన ఫార్మాట్ టెస్టులే. ఏడాది ఆరంభంలో ఇంగ్లండ్ చేతిలో ఒక టెస్టు మ్యాచ్ ఓడిన భారత్ ఆ తర్వాత సౌతాఫ్రికా చేతిలో రెండు టెస్టు మ్యాచ్‌ల్లో ఓటమి పాలైంది. ఆ తర్వాత స్వదేశంలో శ్రీలంకపై సిరీస్ వైట్ వాష్ చేసింది. తాజాగా బంగ్లాదేశ్‌పై కూడా సిరీస్ క్లీన్ స్వీప్ చేసింది. ఈ ఏడాది మొత్తం ఏడు టెస్టు మ్యాచ్‌లు ఆడిన భారత జట్టు అందులో నాలుగు గెలిచింది. అయితే సౌతాఫ్రికా, ఇంగ్లండ్ వంటి బలమైన జట్ల చేతిలో ఓడిపోవడం గమనార్హం. గెలిచిన టెస్టుల్లో భారత ప్రత్యర్థులు పసికూన జట్లు అయిన శ్రీలంక, బంగ్లాదేశ్. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో భారత్‌కు బాగా అచ్చొచ్చిన ఫార్మాట్ 50 ఓవర్ల ఫార్మాటే. కానీ ఈ ఏడాది ఈ ఫార్మాట్లో కూడా భారత్ ఆశించినంతగా రాణించలేదు. ఈ క్యాలెండర్ ఇయర్‌లో భారత జట్టు మొత్తం 24 వన్డేలు మ్యాచ్‌లు ఆడింది. వీటిలో 14 మ్యాచుల్లో టీమిండియా విజయాలు నమోదు చేసింది. రెండు మ్యాచులు ఫలితం తేలలేదు. మిగిలిన ఎనిమిది మ్యాచుల్లో ఓటములు చవిచూసింది. ఏడాది చివర్లో న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌లతో జరిగిన వన్డే సిరీసుల్లో భారత్ ఓడిపోవడం కూడా ఈ ఏడాది భారత అభిమానులకు మింగుడు పడని విషయమే. ఇక ఎగ్జయిటింగ్‌గా ఉండే టీ 20 ఫార్మాట్‌లో భారత జట్టు రికార్డు అంతంతమాత్రంగానే ఉండటం గమనార్హం. ఈ ఏడాదిలోనే ఆసియా కప్, టీ20 వరల్డ్ కప్ కూడా జరిగిన సంగతి తెలిసిందే. దీంతో భారత జట్టు మొత్తం 40 అంతర్జాతీయ టి20 మ్యాచులు ఆడింది. వీటిలో వెస్టిండీస్‌తో ఆడిన 8 మ్యాచుల్లో ఏడింట భారత్ పై చేయి సాధించింది. అదే సమయంలో ఇంగ్లండ్, సౌతాఫ్రికా వంటి బలమైన జట్లపై మాత్రం అంత గొప్ప రికార్డు సాధించలేదు. ఈ జట్లపై భారత్ విజయాల శాతం 50 శాతంగా ఉంది. అయితే ఓవరాల్‌గా చూసుకుంటే 40 మ్యాచుల్లో భారత జట్టు 28 విజయాలు నమోదు చేసింది. సౌతాఫ్రికాతో జరగాల్సిన ఒక మ్యాచ్ ఫలితం తేలకపోగా న్యూజిలాండ్‌తో జరిగిన ఒక మ్యాచ్ డిఎల్‌ఎస్ విధానంలో డ్రా అయింది.

# మ్యాచ్‌లో అన్రిచ్ నోర్జేను ఢీకొట్టిన స్పైకామ్!
### మైదానంలోనే కుప్పకూలిన ఆటగాడు

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న రెండో టెస్ట్‌లో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ఈ మ్యాచ్ అధికారిక బ్రాడ్‌కాస్టర్ ఫాక్స్ స్పోర్ట్స్‌కు చెందిన స్పైడర్ క్యామ్ సౌతాఫ్రికా స్టార్ పేసర్ అన్రిచ్ నోర్జేను బలంగా ఢీకొట్టింది. దాంతో అతను మైదానంలో కుప్పకూలాడు. అదృష్టవశాత్తు అతనికి గాయాలు కాకపోయినా ఈ అనూహ్య ఘటనకు సంబంధించిన వీడియో




నెట్టింట వైరల్‌గా మారింది. ఈ విచిత్రకర ఘటనపై బిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆట రెండో రోజు ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. బ్యాక్‌వార్డ్ స్క్వేర్ లెగ్‌లో ఫీల్డింగ్ పొజిషన్‌కు అన్రిచ్ వెళుతుండగా వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన ఒక స్పైడర్ కెమెరా అతడిని బలంగా ఢీకొట్టింది. దాంతో అతను ఒక్కసారిగా కిందపడిపోయాడు. ఊహించని పరిణామంతో షాక్ తిన్న అన్రిచ్ నేల మీద అలానే ఉండిపోయాడు. అతను పడిపోవడం చూసి దక్షిణాఫ్రికా ఆటగాళ్లు పరుగున వచ్చారు. ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ కూడా వచ్చి అన్రిచ్ పరిస్థితి తెలుసుకున్నాడు. మైదానంలో 360 డిగ్రీ వ్యూ కోసం స్పైడర్ కెమెరాలను ఉపయోగిస్తారు. ఇవి ఫీల్డర్ల మీద నుంచి వెళుతూ సమాచారాన్ని చేరవేస్తాయి. అయితే ఫాక్స్ స్పోర్ట్స్‌లో పరోక్షంగా ఆసీస్‌కు అండగా నిలుస్తుందని, ఉద్దేశ పూర్వకంగానే అన్రిచ్ నోర్జ్‌ను గాయపరచాలని చూసిందని ఓ నెటిజన్ ఆరోపించాడు. ఫస్ట్ స్పెల్‌లో అన్రిచ్ ఆస్ట్రేలియా ఆటగాళ్లను వణికించాడని, దాంతో ఇలా చేశారని కామెంట్ చేశాడు. ఇంకొందరు స్పైడర్ క్యామ్ వాడవద్దని పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌లో డేవిడ్ వార్న్ డబుల్ సెంచరీతో చెలరేగడంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 91 ఓవర్లలో 3 వికెట్లకు 386 పరుగులు చేసింది. 45,1 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియా, భారీ స్కోర్ దిశగా దూసుకెళుతోంది. వార్నర్‌కు తోడుగా స్టీవ్ స్మిత్ 85తో రాణించాడు. ప్రస్తుతం క్రీజులో ట్రావిస్ హెడ్, అలెక్స్ క్యారీ ఉన్నారు. ప్రస్తుతం ఆసీస్ ఆధిక్యం 197 పరుగులకు చేరింది. సౌతాఫ్రికా బౌలర్లలో అన్రిచ్ నోర్జ్, రబడా తలో వికెట్ తీసారు. డేవిడ్ వార్నర్‌తో పాటు కామెరూన్ గ్రీన్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగారు.


# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ సానుకూల సంకేతాలు మంగళవారం సూచీలకు దన్నుగా నిలిచాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే ఒడుదుడుకుల్లోకి జారుకున్నాయి. మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్ల అండతో పుంజుకొని ఇంట్రాడే గరిష్టాలకు చేరాయి. విదేశీయులపై ఉన్న క్వారంటైన్ ఆంక్షల్ని సడలించడం ద్వారా చైనా జీరో కొవిడ్ విధానికి పూర్తిగా స్వస్తి పలికినట్లైంది. దీంతో వ్యాపార కార్యకలాపాలకు అడ్డంకులు తొలగిపోయే అవకాశం ఉందన్న అంచనాలు మార్కెట్ల సెంటిమెంటును పెంచాయి. ఈ కారణంతోనే ఆసియా-పసిఫిక్ సూచీలు కూడా మంగళవారం పుంజుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ 60,861.41 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 361.01 పాయింట్లు పెరిగి 60,927.43 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 18,089.80 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 117.70 పాయింట్ల లాభంతో 18,132.30 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.81 వద్ద స్థిరపడింది. టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, ఏసియన్ పెయింట్స్, విప్రో, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టెక్నోక్రాట్ ఇండస్ట్రీస్ బైబ్యాక్‌ను ప్రకటించింది. ఒక్కో షేరును రూ.1000 వద్ద 15 లక్షల ఈక్విటీ షేర్లను కొనుగోలు చేస్తామని తెలిపింది. షేరు విలువ మంగళవారం 1.85 శాతం పెరిగి రూ.905.15 వద్ద నిలిచింది. అదీని టోటల్ గ్యాస్ నుంచి రూ.75 కోట్లు విలువ చేసే ఆర్డర్ లభించిన నేపథ్యంలో టైమ్ టెక్నోప్లాస్ట్ షేరు ధర ఇంట్రాడేలో 19శాతానికిపైగా పెరిగింది. చివరికి 5.78 శాతం పెరిగి రూ.88.70వద్ద నిలిచింది.



# జొమాటో ఐపిఒ భేష్

**ముంబై, డిసెంబరు 27:** దేశంలోని ఫుడ్ డెలివరీ వ్యాపారంలో అగ్రగామిగా కొనసాగుతున్న జొమాటో స్టార్టప్ గత యేడాది మార్కెట్లోకి ఐపిఒగా వచ్చింది. అయితే ఆ సమయంలో చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు ఈ కంపెనీ ఐపిఒలో డబ్బు పెట్టుబడిగా పెట్టేందుకు ముందుకొచ్చారు. అయితే లిస్టింగ్ సమయంలో షేర్లు పొందిన వారు మంచి లాభాలను ఆర్జించారు కూడా. అలా ఒక వ్యక్తి ఏకంగా కోట్లు సంపాదించారు. భారత్ పే సహ వ్యవస్థాపకుడు అష్నీర్ గ్రోవర్ వ్యాపార ప్రపంచంలో పరిచయం అవసరం లేని వ్యక్తి. గ్రోవర్ కూడా జొమాటో ఐపిఒలో పెట్టుబడి పెట్టారు. అయితే జొమాటో షేర్ల లిస్టింగ్ రోజున కేవలం 8 నిమిషాల్లోనే రూ.2,25 కోట్లను ఆయన ఆర్జించారు. ఈ విషయాలను ఆయన తాజాగా వెల్లడించారు. ఇందుకోసం జొమాటో షేర్లలో దాదాపు రూ.100 కోట్లను ఇన్వెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఆ తర్వాత కోటక్ గ్రూప్‌తో వివాదం కారణంగా నైకా ఐపిఒలో బెట్టింగ్‌లో కోల్పోయినట్లు తన పుస్తకంలో వెల్లడించారు. జొమాటో ఒక్కో షేరు ఇష్యూ ధర




రూ.76కు కంపెనీ విడుదల చేయగా, లిస్టింగ్ సమయంలో షేర్లు రూ.115 వద్ద మార్కెట్లోకి వచ్చాయి. అష్నీర్ గ్రోవర్ తాను కొన్ని షేర్లను రూ.136 ధర వద్ద విక్రయించారు. ఆ సమయంలో వడ్డీ ఖర్చులతో కలుపుకుని ఒక్కో షేర్ ధర రూ.82-85 వద్ద ఉంది. అలా ఆయన మొత్తంగా రూ.2.25 కోట్లను ఆర్జించారు. అయితే జొమాటో షేర్లనుంచి బంపర్ లాభాలను ఆర్జించిన తర్వాత షేర్ ధర క్రాష్ కావడంతో గ్రోవర్ రూ.25 లక్షల నష్టాన్ని చవిచూశారు. టెక్ స్టార్టప్ షేర్లు ప్రస్తుతం ఇష్యూ సమయంలో ఉన్న ధర కంటే తక్కువకు ట్రేడవుతున్నాయి.

# భారత్‌ను వదిలి వెళ్లిపోతున్న సంస్థలివే!

**ముంబై, డిసెంబరు 27:** భారీ వ్యాపారాల ఆశలతో భారత మార్కెట్లో ప్రవేశించిన పలు బహుళజాతి దిగ్గజాలు (ఎంఎన్‌సి) తమ అంచనాలకు తగ్గట్టుగా ఇక్కడ పరిస్థితులు కనిపించకపోతుండడంతో ఆలోచనలో పడుతున్నాయి. నిష్క్రమించడమో లేక వ్యాపారాల పరిమాణాన్ని తగ్గించుకోవడమో చేస్తున్నాయి.
గత దశాబ్ద కాలంలో నిష్క్రమించిన హోల్సిమ్, ఫోర్డ్, కెయిర్న్, ధైచీ శాంకో వంటి సంస్థల బాటలోనే తాజాగా జర్మనీ హోల్‌సేల్ దిగ్గజం మెట్రో కూడా చేరింది. స్థానికంగా తీవ్ర పోటీ నెలకొనడం, అంతర్జాతీయంగా మార్కెట్ ప్రాధాన్యతలుచ వ్యాపార విధానాలు మారిపోతుండడం, పన్నుపరమైన వివాదాల్లో ఏకపక్ష నిర్ణయాలు, పెరిగిపోతున్న నష్టాలు మొదలైనవి ఎంఎన్‌సిల నిష్క్రమణకు కారణాలుగా ఉంటున్నాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఎనిమిదేళ్ల క్రితం ఫ్రాన్స్‌కి చెందిన క్యారీఫోర్ భారత్‌లో తమ హోల్‌సేల్ వ్యాపారాన్ని మూసేసింది. 19యేళ్ల కింద భారీ అంచనాలతో భారత మార్కెట్లోకి అడుగుపెట్టిన మెట్రో ప్రస్తుతం తమ వ్యాపారాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కి విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ వ్యాపారంలో మార్జిన్లు అత్యంత తక్కువగా ఉండడమే క్యారీఫోర్ వంటి ఎంఎన్‌సిలు నిష్క్రమిస్తుండటానికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. దేశీయంగా రిటైల్ రంగంలో రిలయన్స్ వంటి బడా కంపెనీలకు అనుకూలంగా కన్సాలిడేషన్ చోటు చేసుకుంటోందని వారు తెలిపారు. దేశీయ సంస్థల హవా పెరుగుతుండడంతో ఎంఎన్‌సిల వాటా తగ్గుతూ వివిధ రంగాల్లో పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. పర్యావరణ అనుకూల వ్యాపారాలపై దృష్టిపెట్టేందుకే భారత్‌లో వ్యాపారాన్ని విక్రయిస్తున్నట్లు హోల్సిమ్ పేర్కొంది. ఇలా ఆయా ఎంఎన్‌సిల వ్యాపార కారణాల వల్లే అవి నిష్క్రమిస్తున్నాయే తప్ప నియంత్రణ సంస్థలు, చట్టాలపరమైన అంశాల వల్ల కాదని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయి. అలాగే అంతర్జాతీయంగా మాతృ సంస్థ పాటించే విధానాలకు అనుగుణంగా ఇక్కడి వ్యాపార నిర్వహణ లేకపోవడం వల్ల కూడా కొన్ని ఎంఎన్‌సిలు తప్పుకోవాలని నిర్ణయం తీసుకుంటున్నట్లు పేర్కొన్నాయి. మార్జిన్లు అంతగా లేకపోవడానికి తోడు భౌతిక స్టోర్స్ ద్వారా నిర్వహించే వ్యాపారాలకు ఆన్‌లైన్ మాధ్యమాల నుంచి పోటీ పెరగడం కూడా ఇందుకు కారణమని అభిప్రాయపడ్డాయి.




# చందాకొచ్చర్ దంపతుల పిటిషన్ తిరస్కరణ!

**ముంబై, డిసెంబరు 27:** వీడియోకాన్ గ్రూప్ మోసపూరిత రుణాల వ్యవహారంలో ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఒ చందాకొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌లను ముంబై కోర్టులో తిరస్కరణ ఎదురైంది. గత వారాంతం సిబిఐ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ అత్యవసర విచారణ జరపాలని కొచ్చర్ దంపతులిద్దరూ వేసిన పిటిషన్‌ను కోర్టు నిరాకరించింది. వచ్చే నెల 2వ తేదీన సాధారణ విచారణ నిమిత్తం కోర్టుకు రావాలని సూచించింది. ఐసిఐసిఐ బ్యాంకు మోసపూరిత రుణాల మంజూరు చేసిన కేసులో ఈ నెల 23న సిబిఐ కొచ్చర్ దంపతులను అరెస్ట్ చేసింది. ప్రత్యేక కోర్టు ఇద్దరినీ మూడు రోజుల రిమాండ్ విధించగా, అదనపు గడువు కావాలని సిబిఐ అప్పీల్‌చేయగా, కోర్టు 28వ తేదీ వరకు రిమాండ్ పొడిగించింది. ఇదే సమయంలో కొచ్చర్ దంపతులు మనీలాండరింగ్ కేసులో సిబిఐ అరెస్ట్ అక్రమమని, దీనిపై అత్యవసర విచారణ నిర్వహించాలని ముంబై కోర్టును ఆశ్రయించారు. దీనికి కోర్టు నుంచి తిరస్కరణ ఎదురైంది.



## వాణిజ్యం

# బులియన్ మార్కెట్ కళకళ

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** సానుకూల ప్రపంచ పవనాల మధ్య మంగళవారం బంగారం ధర ఎక్కువగా ట్రేడవుతోంది. ఈ క్రమలో వెండి ధర కూడా 0.25శాతం పెరిగింది. మల్టీ కమొడిటీ ఎక్ఛేంజ్‌లో బంగారం ఫిబ్రవరి ఫ్యూచర్స్ రూ.76 లేదా 0.14శాతం పెరిగి 10 గ్రాములకు రూ.54,753 వద్ద ట్రేడవుతున్నాయి. అలాగే ఎంసిఎక్స్‌లో వెండి ఫ్యూచర్స్ కిలో రూ.175 పెరిగి రూ.69,250 వద్ద ట్రేడవుతోంది. డాలర్ దూకుడు తగ్గడం కూడా బంగారం ధరల పెరుగుదలకు కారణంగా నిలుస్తోంది. మిశ్రమ యుఎస్ ఆర్థిక డేటా, ముడి చమురు లాభాల తర్వాత బులియన్లు వారి కనిష్ట స్థాయిల నుంచి కోలుకున్నాయి. ఫెడ్ వడ్డీరేట్ల పెంపును నెమ్మదింప చేస్తుందని మార్కెట్లు ఆశతో ఉన్నాయి. అయితే ఈ క్రమంలో బంగారం ధర రూ.55వేల స్థాయిని తిరిగివ చేరకుంటుందని వారు అంచనా వేస్తున్నారు. సుదీర్ఘ క్రిస్మస్ వారాంతం తర్వాత ట్రేడింగ్ కొంత మందగించింది. అంతర్జాతీయంగా అనేక సమస్యలు ఉన్నప్పనటికీ, ఆందోళనల మధ్య సురక్షితమైన స్వర్గధామంగా ఉన్న బంగారం డిమాండ్ బలంగా ఉంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర హైదరాబాద్‌లో రూ.54,480 వద్ద, విజయవాడలో రూ.54,480, బెంగళూరులో రూ.54,510, చెన్నైలో రూ.55,480, ఢిల్లీలో రూ.54,630, ముంబైలో రూ.54,480, కోల్‌కతాలో రూ.54,480 వద్ద కొనసాగుతున్నాయి. కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.745వేలు,



విజయవాడలో రూ.74వేలు, ముంబై, చెన్నైలలో 71,100 రూపాయల, కోల్‌కతాలో 74,100 రూపాయల వద్ద ఉన్నాయి.

# సిఇఒ, ఐటి ఫ్రెషర్స్ వేతనాల్లో తేడాలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మిగిలిన రంగాలతో పోలిస్తే ఐటి పరిశ్రమ వృద్ధి అత్యంత వేగవంతంగా పెరుగుతోంది. ఐటి కంపెనీల్లోని ఉద్యోగుల వేతనాలు కూడా అదేస్థాయిలో ఉంటాయి. అయితే ఇటీవల ఓ నివేదిక ప్రకారం, గత పదేళ్ల కాలంలో ఐటి రంగంలోని కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌లు,ఫ్రెషర్ల మధ్యజీతాల పెరుగుదలలో భారీవ్యత్యాసం ఉందని తేలింది. ఐటి సంస్థల సిఇఒల వేతనం 10యేళ్లలో ఏకంగా 1,500 శాతం పెరగడం విశేషం. కంపెనీల సిఇఒలు, ఫ్రెషర్ల సగటు జీతాల విశ్లేషణ, ఆదాయ డేటా ఆధారంగా గత 10యేళ్లలో ఫ్రెషర్ల జీతాలు కేవలం 46.94 శాతం పెరిగితే సిఇఒల జీతం మాత్రం 1,492.27 శాతం పెరిగినట్లు నివేదిక పేర్కొంది. ఇన్ఫోసిస్ మాజి సిఎఫ్ఒ, బోర్డు సభ్యుడు టివి మోహన్ దాస్ పాయ్ దీనిపై స్పందిస్తూ, 10-12 యేళ్ల క్రితం కంపెనీలు ఫ్రెషర్లకు చెల్లించే రూ.3.5-4 లక్షల జీతమే ఇప్పుడూ ఇస్తున్నాయి. ఇదే సమయంలో మేనేజర్లు, సీనియర్ల జీతం మాత్రం 4-7రెట్లు పెరిగిందన్నారు. హెచ్‌సిఎల్ టెక్ మాజీ సిఇఒ వినీత్‌నాయర్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ స్థాయిలో సిఇఒలు, ఫ్రెషర్ల జీతాల మధ్య తేడా ఉండడం దురదృష్టకరం. సంస్థ అభివృద్ధిలో ఉద్యోగులు పోషించే కీలకపాత్రను గుర్తించాలి. కంపెనీల మార్కెటింగ్ ఖర్చులో కొంత ఉద్యోగులకు కేటాయిస్తేసంస్థల రాబడి అనేక రెట్లు పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.